జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 02, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

## మాది పేదల ప్రభుత్వం...

# ప్రజలకు అండగా ఉంటాం

- కష్టపడతాం రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతాం... పేదలకు పంచుతాం
- వైసీపీ హయాంలో అప్పులు ఫుల్...ఆదాయం నిల్
- నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమగా చేశారు
- సీమ రైతులకు డ్రిప్ సబ్సీడీలు ఇవ్వలేదు..కానీ సాక్షి పేపరుకు మాత్రం రూ.403 కోట్ల ప్రకటనలిచ్చారు.
- రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేయ లేదు... సర్వేరాళ్లపై బొమ్మలకు రూ.700 కోట్లు తగలేశారు
- రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్లు నిర్మించి సాగు, తాగు నీరు అందిస్తాం
- మడకశిరలో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మడకశిర నియోజకవర్గం, గుండుమలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం

మడకశిర,

అసమర్థత, అవినీతితో వైసీపీ ప్రభుత్వం రాయలసీమకు అన్ని విధాలా అన్యాయం చేసిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సీమ రైతులకు కనీసం డ్రిప్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని, సాక్షి మీడియాకు మాత్రం ప్రకటనల రూపంలో రూ.403 కోట్లు దోచిపెట్టారని, ఇది ఎవరి సొమ్మని ఇచ్చు కున్నారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై నిధులు ఖర్చు చేయకుండా సర్వేరాళ్లపై తన బొమ్మలకు జగన్ రూ.700 కోట్లు తగలేశారని ధ్వజమెత్తారు.

వైసీపీ హయాంలో ఆదాయం నిల్...అప్పులు ఫుల్ అని అన్నారు. ఐదేళ్లలో రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పులకు వడ్డీ రూపంలో ప్రతి యేటా రూ.72 వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో కష్టపడి రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, గుండుమల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

రామన్న, ఓబుళమ్మ అనే వృద్ధులకు వారి ఇంటికెళ్లి పింఛను అందించారు. అనంతరం రంగనాథ్ అనే రైతుకు చెందిన మల్బరీ పంటను పరిశీలించి షెడ్డులో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు. గ్రామాన్ని కలియ తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మొదటగా ఎన్నరూ చెన్నాగిదురా అని కన్నడలో పలకరించారు.

### ఈ పేదల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

"ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు జవాబు దారీ తనంతో ఉంటుంది. ఈ ప్రభుత్వం ఏం చేసినా మీ అందరికీ తెలియజేసే చేస్తుంది. చరిత్రలో మొదటి సారి ఒకేరోజున 97 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. అర్హులందరికీ ఇంటి వద్దే పింఛను అందించాం. నేను కూడా నేరుగా వచ్చి పింఛన్లు అందించాను. మీ పట్ల బాధ్యతగా, జవాబుదారీతనం, అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధానానికి శ్రీకారం చుట్టాం. దేశంలోనే పింఛన్ల పంపిణీని మొదట ప్రారంభించింది ఎన్టీఆర్.

ఎన్టీఆర్ రూ.35 ఇస్తే దాన్ని నేను రూ.75 చేశారు. 2014లో అధికారంలోకి వచ్చాక రూ.200 నుండి వెయ్యికి పెంచి తర్వాత రూ.2,000 చేశాను. ఇప్పుడు రూ.3 వేల నుండి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. ఏప్రిల్, మే, జూన్ నెలలవి కూడా కలిపి జూలై నెలలో రూ.7 వేలు అందించాం. దివ్యాంగులకు రూ.3 వేల నుండి 6 వేలకు ఒకేసారి పెంచాం. శాశ్వత వికలాంగులుగా ఉన్నవారికి మిగతా.. 12లో




## రాయలసీమను రతనాల సీమగా చేస్తా!

- మంచి రోజులు వచ్చాయి
- రాయలసీమలో కరువు లేకుండా చేద్దాం!
- రూ.69 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు
- అందరినీ గెలిపించిన ఘనత తెలుగుజాతిది
- మన పంటలు ప్రపంచం మొత్తం విక్రయించాలి
- కృష్ణమ్మకు సీఎం జలహారతి
- శ్రీశైలం ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రీశైలం, మహానాడు :

సముద్రంలోకి పోయే నీళ్లన్నీ రాయలసీమకు పంపిస్తే, అన్ని రిజర్వాయర్లు పూర్తైతే రాబోయే 5 సంవత్సరాలు కూడా కరువు అనే మాట లేకుండా ప్రణాళికలు తయారు చేసే బాధ్యత మాది. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తానని నంద్యాల జిల్లా శ్రీశైలం పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ద్వాదశ జ్యోతిర్లిం గాలలో రెండవది... ఆరవ అష్టాదశ శక్తిపీఠం... ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మిగతా.. 12లో

# గురి తప్పుతున్న జ'గన్'

- సర్కారుపై అప్పుడే జ'గన్' పేలిస్తే ఎలా?
- ఆరునెలల గడువు ఇవ్వాలని సీనియర్ల సూచన
- ఇప్పుడే విమర్శిస్తే ప్రజలు హర్షించరన్న వాదన
- ఇది తమ గత పాలనను తిట్టించుకోవడమేనంటున్న సీనియర్లు
- తమ హయాంలో పథకాలు ఎప్పుడించామని ప్రశ్న
- కూటమి సర్కారుపై విమర్శలకు వైకాపా నేతల విముఖత
- పార్టీ ఆఫీసు ఫోన్లకు పలకని సీనియర్ నేతలు
- దొరికిన నాయకులతోనే ప్రెస్‌మీట్లు
- రెండునెలల్లోనే విమర్శలెందుకంటున్న సీనియర్లు
- రివర్సయిన విజయసాయి కమ్మ కులాస్త్రం
- దానితో బయటకొచ్చిన రెడ్లజాబితా
- బూమెరాంగయిన రజని ఆరోగ్యశ్రీ అస్త్రం
- వైసీపీ హయాంలోనే బిల్లుల బకాయిలంటూ సొంత పార్టీ మీడియాలో కథనం
- సొంత మీడియా జర్నలిస్టులపైనా ఒత్తిడి
- ఇసుక, మైనింగ్‌పై వ్యతిరేక కథనాలు రాయాలంటూ ఒత్తిళ్లు- దానిపై మళ్లీ మీడియాకెక్కాలంటూ వైసీపీ నేతలకు ఆదేశాలు
- పని మొదలవుతేనే కదా ఫలితాలంటున్న వైసీపీ నేతలు
- తల పట్టుకుంటున్న వైసీపీ- మీడియా బృందాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎవరైనా అన్నప్రాసనరోజే ఆవకాయ తినిపిస్తారా?.. మామూలుగా అయితే బుద్ధి–బుర్ర ఉన్న వారెవరూ ఆపని చేయరు. ఆవిధంగా ఎవరైనా పిచ్చిప్రయత్నం చేసిన వారిని తింగరోళ్లని అంటారు. అలాంటి తింగరితనం



రాజకీయాల్లో కూడా ఈమధ్య కాలంలో కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండునెలలు కూడా కాని ప్రభుత్వంపై అప్పుడే జ'గన్' పేలిస్తే ఏమవుతుంది? అది గురి తప్పి, మళ్లీ వారికే మిగతా.. 2లో


# ఉపవర్గీకరణ ద్వారానే అందరికీ సమానావకాశాలు

- ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ, మహానాడు:

ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం రిజర్వేషన్ కోటాను ఉపవర్గీకరించేందుకు రాష్ట్రాలకు అధికారం ఉందని తేల్చి చెప్పింది.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం రిజర్వేషన్ కోటాను రాష్ట్రాలు విభజించవచ్చని గురువారం కీలక తీర్పునిచ్చింది. ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనంలో జస్టిస్ బేలా త్రివేది మాత్రమే విభేదించగా మిగిలిన ఆరుగురు ఉపవర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు.



ఉపవర్గీకరణకు సంబంధించి 2004లో సుప్రీంకోర్టు 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో మిగతా.. 2లో

## అభివృద్ధి లేనిదే సంక్షేమం లేదు



- ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు
- ఇచ్చిన మాట తప్పకుండా త్వరలోనే ప్రతి ఒక్క ఎన్నికల హామీ అమలుకు కృషి
- ఓటాన్ అకౌంటు బడ్జెట్ లో వ్యవసాయ, జల వనరుల రంగానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం హర్షణీయం
- ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన 99 శాతం మందికి పెన్షన్ల పంపిణీ
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

8లో

## న్యూయార్క్ కంటే అధునాతన నగర నిర్మాణం

- రీజనల్ రింగ్ రోడ్డు పనులను మూడు నెలల్లో ప్రారంభిస్తాం
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలన్న గొప్ప ఆశయంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. అభివృద్ధిలో భాగంగా ఇక్కడ మరో మిగతా.. 2లో

# అక్కా.. మీరు వాళ్ల ఉచ్చులో పడొద్దు

- చెల్లెల్ని జైల్లో పెట్టినా ఢిల్లీ వెళ్లి రాజకీయ ఒప్పందం చేసుకున్న నీచులు
- దొర పన్నిన కుట్రలో మా అక్కలు బందీ
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకొచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో



ప్రాధాన్యతనిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారు. ఇందిరా గాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్స హించారు. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారు. ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి మిగతా.. 2లో

## మమ్మల్ని మన్నించండి కామ్రేడ్స్

విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



మంగళగిరి,మహానాడు:

సీఎం చంద్రబాబు మడకశిర నియోజకవర్గం పర్యటన సందర్భంగా ఆ ప్రాంత సిపిఎం నేతలను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన పట్ల మన్నించాల్సిందిగా కోరుతున్నాం. గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులకు మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 02, ఆగస్టు 2024

# గురి తప్పుతున్న జ'గన్'

(మొదటిపేజీ తరువాయి..)

తగులుతుంది. ఇప్పుడు వైసీపీ శిబిరంలో పేలుతున్న జ'గన్' కూడా గురితప్పి.. బూమెరాంగయి, మాట్లాడేందుకు నేతలు కూడా దొరక్క పారిపోతున్న వైచిత్రి దర్శనమిస్తోంది.

వైసీపీ గద్దె కూలి, దానిపై కూటమి కూర్చుని ఇంకా రెండు నెలలు కూడా పూర్తికాలేదు. ఇంకా ఆ ప్రభుత్వం కుదురుకోలేదు. చీఫ్ విప్, విప్, సీపీఆర్వో లాంటి కీలక పదవులు కూడా భర్తీ చేసుకోలేదు. ఇప్పుడే డీఎస్పీ బదిలీలు తొలి దశ అయింది. ఇంకా సీఐ, ఎస్ఐ, అడిషనల్ ఎస్పీల బదిలీలు కాలేదు. ఈలోగా కూటమి ఇచ్చిన హామీలు ఏమయ్యాయంటూ వైసీపీ శిబిరం నుంచి వస్తున్న విమర్శలు, సొంత పార్టీ సీనియర్లకే రుచించడం లేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి కనీసం ఆరునెలల సమయం ఇచ్చిన తర్వాత, దాడిచేయడం సమంజసంగా ఉంటుందన్నది మెజారిటీ వైసీపీ సీనియర్ల వాదన. అందుకు భిన్నంగా అధికారంలోకి వచ్చిన వారం రోజుల నుంచే విమర్శలు ఎక్కుపెడితే, అభాసుపాలవుతామన్నది వారి ఆందోళన.

"వాళ్లకు కనీసం ఆర్నెలు సమయం ఇవ్వాలి. ఆ తర్వాత తీసుకున్న నిర్ణయాలపై మనం దాడి చేస్తే ప్రజలు కూడా హర్షిస్తారు. అలా కాకుండా ఇప్పటినుంచే విమర్శించాలని మాకు ఫోన్లు చేస్తే మేం ఎలా మాట్లాడతాం? ఏమని మాట్లాడతాం? వాళ్లను తప్పులు చేసే వరకూ మనం ఓపికపట్టాలి కదా? ఏదైనా పని మొదలైతే కదా అందులో లోపం ఏమిటి? అవినీతి ఎక్కడ జరుగుతుందని తెలిసేది?" అని ఒక మాజీ మంత్రి విశ్లేషించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తామిచ్చిన హామీలన్నీ ఒకేసారి అమలు చేశామా? ఇప్పుడు మేం వారిని హామీల గురించి ప్రశ్నిస్తే, వారి ఎదురుదాడికి మేం ముఖం ఎక్కడ పెట్టుకోవాలని వాదిస్తున్నారు.

ఇసుక, మైనింగ్, ఆరోగ్యశ్రీ అంశాలపై మాట్లాడాలంటూ పార్టీ ఆఫీసు నుంచి వస్తున్న ఫోన్లను సీనియర్లు పట్టించుకోవడం మానేశారట. స్థానికంగా ప్రజల నుంచి ఇంకా వ్యతిరేకత రానంతవరకూ, తాము ఏం చేసినా ఉపయోగం లేదన్నది వారి వాదన. కూటమి సర్కారు కచ్చితంగా తప్పులు చేస్తుందని, అప్పటిదాకా విమర్శించకుండా పాలనను పరిశీలించాలంటున్నారు. ' మా నాయకుడికి ఉన్నంత బాధ , తొందర ప్రజలకు ఎందుకుంటుంది? వాళ్లకు కడుపులో మండినప్పుడు వాళ్లే బయటకొస్తారు. మేం రమ్మంటే వాళ్లెందుకు వస్తార'ని ఓ మాజీ మహిళా ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

'కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎట్టిపరిస్థితిలోనూ నెరవేర్చదు. కొద్దిరోజుల్లో రేషన్‌కార్డులు, పెన్షన్లు అన్నీ తొలగించి మళ్లీ కొత్తవి ఇచ్చే క్రమంలో ప్రజావ్యతిరేకత మొదలవుతుంది. వైన్స్, బార్లు మొదలయిన త ర్వాత మహిళల్లో వ్యతిరేకత ప్రారంభమవుతుంది. పేదలకు రెండు సెంట్ల భూమి ఎలా ఇస్తారో చూడాలి. ఉద్యోగుల రిటైర్మెంట్ డబ్బులివ్వాలి. కాంట్రాక్టర్లను పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే రోడ్లు వేయరు. జనం ముందు చూసేది రోడ్లనే. ఇవ్వాళకాకపోయినా అన్ని పన్నులు పెంచాల్సిందే. అప్పుడు ఎలాగూ వ్యతిరేకత మొదలవుతుంది. ఇలా ఇంకా చాలా అంశాలున్నాయి. వాటిపై కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ఆరునెలల వరకూ ఎదురుచూడకుండా, ఏదో ఒకటి మాట్లాడమంటే మేమెందుకు మాట్లాడతాం? మాకు పబ్లిక్‌పల్స్ తెలియకుండానే ఇన్నిసార్లు ఎమ్మెల్యే, మంత్రులమయ్యామా?" అని కోస్తాకు చెందిన ఓ మాజీ మంత్రి ప్రశ్నించారు.

ఇటీవల తమ పార్టీ ఎంపి విజయసాయిరెడ్డి, కమ్మ కులంపై చేసిన ట్వీట్ బూమెరాంగయి..చివరకు జగన్‌ను తిట్టించేలా చేసిందని సీనియర్లు గుర్తు చేస్తున్నారు. తమ హయాంలో మొత్తం రెడ్లతో నింపేసి.. ఇప్పుడు టీటీడీ అడిషనల్ ఈఓ ఒకరిని కమ్మ అధికారిని నియమిస్తే, ట్వీట్ చేసి అభాసుపాలయ్యామంటున్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ బిల్లులపై మాజీ మంత్రి రజనితో మాట్లాడించి, చిక్కుల్లో పడటం ఎందుకంటున్నారు. తమ ప్రభుత్వమే నెట్‌వర్క్ ఆసుపత్రులకు, వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టిన విషయం ప్రజలకు తెలియదా? మన హయాంలోనే కదా ఆసుపత్రుల అసోసియేషన్ ఆందోళనకు నోటీసిచ్చింది? అసలు ఆ వార్త సాక్షిలో రాయకపోతే నిజాలు తెలిసేవి కావు. సాక్షిలో రాయడంతో మన ప్రభుత్వమే బిల్లులు ఎగ్గొట్టిందని చెప్పడమే కదా? ఇంతగా వ్యూహం లేకుండా పార్టీ ఎలా నడుపుతున్నారో అర్థం కావడం లేదని రాయలసీమకు చె ందిన ఓ మాజీ ఎంపి విస్మయం వ్యక్తం చేశారు.

తమ పార్టీ వ్యూహలేమికి ఇటీవలి ఢిల్లీ ధర్నానే నిదర్శనమంటున్నారు. రాష్ట్రంలో 32 హత్యలు జరిగాయి కాబట్టి రాష్ట్రపతిపాలన విధించాలన్న డిమాండ్, పార్టీ పరువుతీసిందని గుర్తు చేస్తున్నారు. అసలు 90 శాతం మెజారిటీతో గెలిచిన ఒక ప్రభుత్వాన్ని రద్దుచేసి, రాష్ట్రపతి పాలన విధించాలని ఎవరైనా డిమాండ్ చేస్తారా? అసలు కనీసం ఢిల్లీ ధర్నా అజెడా ఏమిటన్నది మా లాంటి సీనియర్లతో చర్చించారా? అని ఓ సీనియర్ ఎమ్మెల్సీ అసంతృప్తి వ్యక్తం చేశారు.

గతంలో ఇదే టీడీపీ ప్రతిపక్షంగా ఉండగా ఢిల్లీలో ధర్నా చేసినప్పుడు, మృతుల ఫొటోలతో ఎగ్జిబిషన్ పెట్టిన వైనాన్ని గుర్తు చేసింది. 'మేం ఆ 32 మంది మృతుల ఫొటోలు కూడా పెట్టుకోలేదంటే, జనం అనుమానించడం సహజమే కదా?



అందుకే కదా వారి పేర్లు చెప్పాలని జాతీయ మీడియా మా అధ్యక్షుడిని ప్రశ్నించింది' అని గుర్తు చేశారు.

ఇక వైసీపీ అధికార మీడియాలో పనిచేసే ఉద్యోగులది మరో గోస. ఆయా జిల్లాల్లో ఇసుక, మైనింగ్ అక్రమాలపై రోజుకొక కథనంతోపాటు, ప్రజల అభిప్రాయాలతో కథనాలు వండివార్చాలంటూ వస్తున్న ఒత్తిళ్లకు, జర్నలిస్టులు హడలిపోతున్నారు.

ఇటీవలి ఇసుక పాలసీకి ముందు.. అంటే ప్రభుత్వం మారిన తర్వాత, చాలా జిల్లాల్లో స్టాకులో ఉన్న ఇసుకను మంత్రులు-ఎమ్మెల్యేలు-నియోజకవర్గ ఇన్చార్జిలు ఊడ్చేశారన్న ఆరోపణలొచ్చాయి. నెల్లూరులో కీలక పదవిలో ఉన్న ఓ ప్రముఖుడు 3 కోట్లకు, కాకినాడ జిల్లాలో 13 కోట్లకు ఇసుక అమ్ముకున్నారన్న విమర్శలు వచ్చాయి.

ఆ తర్వాత పాలసీ రావడంతో, రవాణా ఖర్చులు భరించి ఇసుకు తీసుకువెళ్లే విధానం అమలవుతోంది. అయితే దానిపై కూడా అక్రమాలు జరుగుతున్నాయన్న కథనాలివ్వాలంటూ, జిల్లా-గ్రామీణ విలేకరులపై వస్తున్న ఒత్తిళ్లకు వారు హడలిపోతున్న పరిస్థితి. నిజానికి ఈ పద్ధతిలో ఎలాంటి అవినీతి జరగడం లేదని, కాకపోతే రవాణా చార్జీలు ఎక్కువగా ఉన్నాయే తప్ప, అవినీతి లేదని వైసీపీ మీడియా ప్రతినిధులే చెబుతున్నారు.వినియోగదారులు సొంతగా వాహనాలు తెచ్చుకుంటే ఆ చార్జీలు కూడా ఉండవు కదా? అంటున్నారు.

వాటిపై కూడా వ్యతిరేకంగా రాస్తే మేం స్థానికంగా ఎలా ఉండగలుగుతాం? ఎలా మనుగడ సాగిస్తాం? అసలే వైసీపీ మీడియా అంటే ఎవరూ దగ్గరకు రానీయడం లేదు. ఇప్పుడు లేనిది ఉన్నట్లు రాస్తే మేం ఇక స్థానికంగా తిరగగలమా? అన్నది వారి ఆందోళన.

అదేవిధంగా జిల్లా స్థాయిలో మైనింగ్, క్వారీలు ఏ పార్టీ నాయకులు స్వాధీనం చేసుకున్నారన్న కథనాలు.. వారిపై స్థానికుల స్పందన ఇవ్వాలంటూ వస్తున్న ఒత్తిళ్లకు విలేకరులు తలపట్టుకుంటున్నారు.

నిజానికి ప్రకాశం జిల్లాలో కడప ఎంపి అవినాష్‌రెడ్డి మామ, మరికొందరు వైసీపీ నేతలే ఇంకా నిర్భయంగా, కేసులు లేకుండా మైనింగ్ చేసుకుంటున్నారన్న అసంతృప్తి టీడీపీ నేతల్లో లేకపోలేదు.

## అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు

◆ విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

మంగళగిరి,మహానాడు:

ఒకటో తేదీ తెల్లవారి ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు. పింఛన్లు అందుకున్న వితంతువులు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే మాకు ఆశీస్సులు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానం.



## హాస్టల్ బాత్‌రూమ్‌లో ప్రసవించిన ఇంటర్ విద్యార్థిని

◆ ఎవరు దీనికి కారణం అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రకాశం, మహానాడు:

మోటుమాల, ప్రకాశం జిల్లా మోటుమాల కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో దారుణం జరిగింది. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని బాత్రూమ్‌లో ప్రసవించింది. అయితే పసికందు ప్రాణాలు కోల్పోయింది. వైద్య పరీక్షల కోసం బాలికను ఆసుపత్రికి తరలించారు. విద్యార్థినిని లైంగికంగా లొంగదీసుకున్న వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

విద్యార్థిని రెండు నెలల నుంచి మోటుమాల వద్ద ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతుందని అధికారులు తెలిపారు. విద్యాలయంలో చేరినప్పటికే బాలిక గర్భం దాల్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.



## న్యూయార్క్ కంటే అధునాతన నగర నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి..)

నగరాన్ని నిర్మించాలని నిర్ణయించాం. నగరం నిర్మాణం జరగాలంటే, విద్య, వైద్యం, ఉపాధి లాంటి మౌళిక వసతులు కల్పించాలి. అందుకే శాసనసభలో బిల్లును ఆమోదించి ఇక్కడ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, మోడ్రన్ స్కూల్, ప్రైమరీ హెల్త్




సెంటర్, కమ్యూనిటీ సెంటర్‌లకు శంకుస్థాపన చేసుకున్నాం. ఆనాడు దేశంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు జవహర్ లాల్ నెహ్రూ ప్రాధాన్యతనిచ్చారు. గోదావరి, కృష్ణా జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చింది కాంగ్రెస్. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ అందించనున్నాం.

శిక్షణతో పాటు ఉద్యోగాన్ని ఇచ్చేందుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయి. స్కిల్ యూనివర్సిటీలో అడ్మిషన్ వచ్చిందంటే.. ఉద్యోగం గ్యారంటీ. మీ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఈ ప్రాంతం ఫ్యూచర్ సిటీగా మారబోతుంది. న్యూయార్క్ నగరం కంటే అధునాతన నగరాన్ని ఇక్కడ నిర్మించబోతున్నాం.ఇక్కడ హెల్త్ టూరిజం హబ్, స్పోర్ట్స్ హబ్ ను అభివృద్ధి చేస్తాం.

భూమి కోల్పోయిన పేదలకు నేను మాట ఇస్తున్నా, ఎవరూ అధైర్యపడొద్దు.మీ భవిష్యత్‌కు భరోసా కల్పిస్తాం.మీ పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఇక్కడి నుంచి ఎయిర్ పోర్టు వరకు 200 ఫీట్స్ రోడ్డు నిర్మాణం చేస్తాం.మెట్రోను అందుబాటులోకి తీసుకోస్తాం. ఆనాడు ఔటర్ రింగ్ రోడ్డు రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చారు.ఇప్పుడు కోమటిరెడ్డి ఆధ్వర్యంలో రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయబోతున్నాం. రీజనల్ రింగ్ రోడ్డు పనులను మూడు నెలల్లో ప్రారంభిస్తాం.

## మమ్మల్ని మన్నించండి కామ్రేడ్స్

(మొదటిపేజీ తరువాయి..)

మా కూటమి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం. గత ఐదేళ్ల పరదాల ప్రభుత్వం పోయినా ఇంకా కొంత మంది పోలీసుల తీరు మారలేదు. ఇటువంటి అప్రజాస్వామిక అరెస్టులను పునరావృతం కానివ్వం. ప్రభుత్వాన్ని ప్రజాపక్షమై ప్రశ్నించే హక్కు, ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కులను కాపాడతాం. ఇకపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ ముఖ్య అధికారులను కోరుతున్నాను.

## ఉపవర్గీకరణ ద్వారానే అందరికీ సమానావకాశాలు

(మొదటిపేజీ తరువాయి..)

ఇచ్చిన తీర్పు చెల్లదని ఏడుగురు సభ్యుల ధర్మాసనం గురువారం తేల్చిచెప్పింది. అయితే, ఉపవర్గీకరణ చేపట్టే రాష్ట్రాలు- అందుకు సహేతుక కారణాలు చూపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మరోవైపు, ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ బీఆర్ గవై భిన్నమైన తీర్పు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు- ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీలేయర్ను గుర్తించి, వారిని రిజర్వేషన్ పరిధి నుంచి తప్పించాలని సూచించారు.

### కేంద్రం వాదన ఇదీ!

ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. అప్పుడే ప్రభుత్వాలు సరైన పథకాలు రూపొందించగలవని తెలిపింది. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నకల ఉపవర్గీకరణ ద్వారా సాకారం అవుతుందని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు తీసుకురావడం వెనుకున్న లక్ష్యం చేరుకోవాలంటే కోటా హేతుబద్ధీకరణ చాలా ముఖ్యమని వివరించారు.

### ఇదీ కేసు

వాల్మీకీలు, మఝూ సిక్కులకు 50% రిజర్వేషన్లు కల్పిస్తూ పంజాబ్ ప్రభుత్వం తెచ్చిన నిబంధనను 2010లో పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేసింది. అయితే ఈ తీర్పును సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఎస్సీ కోటాలో ఉపవర్గీకరణలు రాజ్యాంగంలోని 14వ అధికరణకు విరుద్ధమని 2004లో 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

ఆ తీర్పును ఆధారంగా చేసుకుని పంజాబ్ సర్కారు నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అయితే, హైకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 2011లో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2020లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టింది. దీనిపై పునఃసమీక్ష కోసం ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి కేసును బదిలీ చేసింది. ఇప్పుడు ఉపవర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

## అక్కా.. మీరు వాళ్ల ఉచ్చులో పడొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

కొరత ఉంది. వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నా. యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నాం..

లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశం స్కిల్స్ యూనివర్సిటీపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు సూచనలు ఇస్తే సంతోషించేవాళ్ళం. కానీ వారు సభకు రాలేదు.. వచ్చిన వారు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. స్కిల్స్ 17 కోర్సులను యూనివర్శిటీలో ప్రవేశపెట్టనున్నాం. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్స్ అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఏడాదికి రూ.50వేలు నామ మాత్రపు ఫీజుతో కోర్సుల శిక్షణ అందించనున్నాం.

అవసరమైతే ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఉచితంగా అందిస్తాం. ఇవాళ సాయంత్రం స్కిల్స్ యూనివర్సిటీకి భూమిపూజ చేసుకోబోతున్నాం. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్‌కు అవకాశం ఇస్తున్నాం. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. భవిష్యత్ లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నాం.

బీఆరెస్ నేతలకు రాజకీయ ప్రయోజనం తప్ప.. ప్రజల ప్రయోజనం పట్టదు. రైతు రుణమాఫీపై చర్చ జరగకూడదని బీఆరెస్ నేతలు ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు.స్కిల్స్ యూనివర్సిటీపై చర్చ జరగకూడదని అడ్డుకోవాలని చూస్తున్నారు.

ఆ అక్కలను నేను నా సొంత అక్కలుగానే భావించా.సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించేలా మీమ్స్ పెడుతున్నారు. ఆదివాసీ ఆడబిడ్డను అవమానించినట్లు కాదా? సొంత చెల్లెల్ని జైల్లో పెట్టినా ఢిల్లీ వెళ్లి రాజకీయ ఒప్పందం చేసుకున్న నీచులు వాళ్లు. అక్కా మీరు వాళ్ల ఉచ్చులో పడొద్దు. మీ ముందు కింద కూర్చో కూడదనే కేసీఆర్ సభకు రావడంలేదు కేసీఆర్ కు రాజకీయ జీవితం ఇచిందే కాంగ్రెస్. హరీష్ ను మంత్రి చేసింది కాంగ్రెస్ కాదా?

మైక్ ఇస్తే శాపనార్థాలు.. ఇవ్వకపోతే పోడియం దగ్గర నిరసనలు చేస్తున్నారు. నేను చెల్లెలు జైల్లో ఉంటే రాజకీయాల కోసం బజార్లో తిరిగేవాన్ని కాదు..దొర పన్నిన కుట్రలో మా



అక్కలు బందీ అయ్యారు. అక్కల క్షేమం కోరే చెబుతున్నా... వాళ్ల ఉచ్చులో పడొద్దు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదులతో వాదించేలా కృషి చేశాం. దళిత బిడ్డలు సంతోషపడే రోజు వస్తే నిలబడాల్సిన అవసరం ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్షం వాకౌట్ చేసి వెళ్లిపోయారు.

అందుకే వాళ్ల నుంచి ఏమైనా ఆశిస్తే.. కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్టే. వాళ్లకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్న.

సాయంత్రం స్కిల్స్ యూనివర్సిటీ భూమి పూజకు రావాల్సిందిగా అందరినీ కోరుతున్నా.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024

# పేదల కళ్లల్లో సంతోషం చూస్తున్నా...

- ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఫించన్లు పంపిణీ
- లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**కోవూరు,మహానాడు:**

1వ తేదీనే ఇంటికి పింఛను వస్తుండటంతో పేదల కళ్లలో సంతోషం చూస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలంలోని గుమళ్లదిబ్బ గ్రామంలో ఆమె పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛను అందించారు. ఉదయం 6 గంటల నుంచే పింఛను పంపిణీ జరుగుతుండగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి , టీడీపీ నాయకులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అవ్వాతాతల్ని ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లను అందించారు.

వృద్ధులకు, వితంతువులకు రూ.4వేల ఫించను, దివ్యాంగులకు 6 వేల నగదును అందజేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు. తాను పెత్తనం చేసే నాయకురాలిని కాదని, సేవకురాలినని అన్నారు. ప్రజ లతో మమేకమైతేనే వారి సమస్యలు తెలుస్తాయన్నారు. క్షేత్ర స్థాయిలో తిరిగి తెలుసుకుంటేనే ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయగలుగుతామన్నారు.

అనంతరం గుమళ్లదిబ్బలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలుకు వెళ్లి బడిలో వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగా లేదని విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తెచ్చారు. భోజనం నాణ్యత విషయంలో



తగిన ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, గోపిరెడ్డి, కోవూరు ఎంపీపీ పార్వతి, సర్పంచ్ యాకసిరి విజయ, వేగురు సర్పంచ్ అమరావతి, ఎంపిటిసి నాగరాజు, విమలమ్మ, పాల రవి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో తెరుచుకున్న 10 గేట్లు

- నాగార్జునసాగర్ దిశగా 2.79 లక్షల క్యూసెక్కులు
- ఆగస్టు 2న ఖరీఫ్ కోసం ఎడమ కాల్వకు నీరు
- విడుదల చేయనున్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,మహానాడు:**

కృష్ణమ్మ జలసిరులకు ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టును నిండు కుండలా చేసిన నదీమతల్లి నాగార్జునసాగర్ వైపు బిరబిరా పరుగులిడుతోంది. కృష్ణవేణి ప్రవాహ ధాటికి శ్రీశైలం గేట్లు మరిన్ని తెరుచుకున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో సోమవారం మూడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేయగా.. మంగళవారం పది గేట్ల ద్వారా 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఎగువ నుంచి ప్రాజెక్టులోకి 4.13 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో 144.22 టీఎంసీల నీరు ఉంది. కృష్ణమ్మ ప్రవాహం ధాటికి సాగర్‌లో నీటి మట్టం ఒక్కరోజులోనే ఆరు అడుగులు పెరిగింది. ఈ ప్రవాహ ఉధృతి మరో 10 రోజులు ఇలాగే కొనసాగితే నాగార్జునసాగర్ నిండుకుండలా మారనుంది. కృష్ణా పరిధిలో ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల నుంచీ ప్రవాహం ఉధృతంగానే కొనసాగుతోంది. ఎగువన మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటం, కాళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం భారీగా ఉంది.

అక్కడ 11.44 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తోంది. మేడిగడ్డ, సమ్మక్క, సీతమ్మ బ్యారేజీల్లోకి వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు వదలుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి మళ్లీ పెరిగింది. సోమవారం రాత్రి 8 గంటలకు 42.8 అడుగులుగా ఉన్న నీటి మట్టం మంగళవారం సాయంత్రానికి 43.6 అడుగులకు చేరింది.

మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ కొత్తగూడ, గంగారం, మండలాల్లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంగారంలో 12 సెం.మీ, కొత్తగూడలో 10.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలో అక్కడక్కడా వర్షం పడింది.

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చిచేరుతుండటంతో ఖరీఫలో సాగుకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 2వ తేదీన



సాగర్ ఎడమ కాల్వ నుంచి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిని విడుదల చేయనున్నారు. శాసనసభ సమావేశాలు ముగియగానే మంత్రి ఉత్తమ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నీటి విడుదల కార్యక్రమానికి హాజరుకానున్నారు.

కడెం ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేసి నెల రోజులు కూడా గడవకముందే మూడు గేట్ల నుంచి నీరు లీకవుతోంది. రూ.9 కోట్లతో గేట్ల మరమ్మతులతో పాటు సీసీ, ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగంలో పనులు పూర్తిచేశారు. ఇటీవల ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చినప్పుడు 4 గేట్లను ఎత్తి నీటిని వదిలిన అధికారులు.. రెండు రోజులుగా ఇన్‌ఫ్లో తగ్గడంతో గేట్లను మూసివేశారు.

కానీ, 13, 14, 15వ నంబర్ గేట్ల ద్వారా నీరు లీకవుతోంది. కాగా, గేట్లకు ఎలాంటి ఇబ్బందీ లేదని ప్రాజెక్టు ఈఈ రాథోడ్ విఠల్ చెప్పారు. గేట్లు దింపే సమయంలో ఏదైనా చెత్త అడ్డుగా వస్తే నీళ్లు లీకవుతాయని తెలిపారు.

## హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ను

# తలదన్నే విధంగా నాలుగో నగరం

- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్‌లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీకి భూమిపూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మహానాడు:**


అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే నిరుద్యోగుల ఆశలు నెరవేర్చడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యం యంగ్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నది.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో యువతీ యువకుల జీవితాలు అద్భుతంగా ఉండాలని గత పాలనలో ఆశించాం. నిరుద్యోగ యువత భవిష్యత్తు పునాదుల గురించి గత బిఆర్ఎస్ సర్కార్ ఇలాంటి ఆలోచన చేయలేదు

యువతీ యువకుల ఆశలు నెరవేర్చాలని, నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తు పునాదులు వేయడానికి ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నది.

ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రపంచంలో ఎక్కడ కెళ్ళిన ఉద్యోగ అవకాశాలు దొరికే విధంగా నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యంలో శిక్షణను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఇస్తుంది.

అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలను ఒక దగ్గరకు పోగేసి పరిశ్రమలకు అవసరమయ్యే కోర్సులు ఏమి కావాలో తెలుసుకొని వాటిని తయారు చేయడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేసుకోవడం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నే ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది

గత ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఫార్మసిటి పేరిట రైతుల నుంచి గుంజుకున్న భూములను అమ్ముకోవాలని చూసింది. ఫార్మాసిటీతో విపరీతమైన కాలుష్యాన్ని తీసుకొచ్చి, ఇక్కడ జనజీవన పరిస్థితులు కాలుష్యమైన, ప్రజల జీవితాలు ఏమైనా పర్వాలేదని కాలుష్య పరిశ్రమలకు భూములు అమ్ముకోవాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం భావించింది.



ఈ ప్రాంతంలో భూములు కోల్పోయినది మన బిడ్డలే.. వారికి విసిరేసిన విధంగా అక్కడక్కడ ప్లాట్లు ఉండకూడదని, వాళ్ళ జీవితాల్లో వెలుగులో నింపి, అభివృద్ధి చేయాలని భావించిన ప్రజా ప్రభుత్వం 600 ఎకరాల్లో అద్భుతమైన కమ్యూనిటీ నగరాన్ని కట్టాలని ఈ రోజు భూమి పూజ చేశాం. హైదరాబాద్ సికింద్రాబాద్, సైబరాబాద్‌ను తలదన్నే విధంగా నాలుగో నగరంగా అద్భుతంగా ఈ ప్రాంతాన్ని హైదరాబాదుకు తలమానికంగా అభివృద్ధి చేస్తాం

దేశంలో నుండి ఇక్కడికి వచ్చి నివాసం ఉంటే చాలు అదే అదృష్టంగా భావించే విధంగా అద్భుతమైన నగరంగా ఆవిష్కరించబోతున్నాం. రాష్ట్రంలో ఇల్లు కట్టుకోలేని పేదలు, నిరుపేదలు బడుగు బలహీన వర్గాల కోసం కూడా ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నాం.

**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మండూరి సాంబశివరావు**



## బీజేపీ పాలిత రాష్ట్రాలలో

# రుణమాఫీ చేసి చూపించగలరా?

- 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్ధానాలు ఏమయ్యాయి?
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,మహానాడు:**

బిజెపి నాయకులు మాట్లాడుతూ చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదు అంటే ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆరోపణ చేయడం నిజంగా విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్ధానాలు ఏమయ్యాయి? రైతుల ఆదాయం రెట్టింపు కాదు కదా, కనీసం నికరాదాయంలో, గత పది సంవత్సరాలలో పెరిగిన ఖర్చులతో పోల్చుకుంటే, పెరగని వాళ్ళందరినీ బిజెపి టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి అడిగితే మీ దగ్గర సమాధానం ఉందా?

స్వామినాధన్ కమిటీ సిఫారసులను అమలు చేసి, రైతులను ఆదుకోమని, రాజధాని వీధులకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న వారి విజప్తులు ఎప్పుడన్న పట్టించుకొన్నారా? బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేసి చూపించగలరా? కొన్ని లక్షల కోట్లు ఎగ్గొట్టిన పారిశ్రామిక వేత్తలనుండి నిధులు రికవరీ చేసి దేశవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ చేయగల నిబద్ధత మీకుందా?

కేంద్ర ప్రభుత్వం ఎరువుల మీద రాయితీ ఇస్తుందని అని చెప్పడం తప్ప రైతాంగానికి ప్రత్యేకంగా చేసేందేమిటి అన్న దానికి సమాధానం చెప్పగలరా?

పామాయిల్ మీద దిగుమతి పన్ను తొలగించి, పామాయిల్ రైతుల నోట్లో మట్టి కొట్టింది కేంద్రప్రభుత్వ పెద్దలు కాదా? గత పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం అమలు చేయని వందల హామీలలో 'భారత రైతులకు కనీసం మద్ధతు ధర విషయం ఇచ్చిన హామీ' ఈ హామీ అమలు చేయక పోవడం వలన తెలంగాణ రాష్ట్ర రైతులే గత తొమ్మిదేళ్లలో 2 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారు.

2023-24సంవత్సరానికి CACP అంచనా వేసిన క్వింటాలు ధాన్యం సమగ్ర ఉత్పత్తి ఖర్చు 1911 రూపాయలు కాగా, స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం క్వింటాలు మద్ధతు ధర 2876 రూపాయలుగా ప్రకటించాల్సిన కేంద్ర ప్రభుత్వం, గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించి తప్పుడు పద్ధతుల్లో లెక్కించి క్వింటాలు ధాన్యానికి ప్రకటించిన ధర కేవలం 2203 రూపాయలు మాత్రమే. ఫలితంగా రాష్ట్ర రైతులు ప్రతి క్వింటాలుకు 664 రూపాయలు నష్టపోయారు. దీనిపై కేంద్ర మంత్రివర్యులు మాట్లాడగలరా? కేంద్రంలో రాష్ట్ర ప్రయోజనాల గురించి, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాల గురించి మాట్లాడని వారు, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికస్థితి అంతంత మాత్రంగా ఉన్నా కూడా, మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంటే, వారి అక్కసు ఈ విధంగా వ్యక్తం చేస్తూ మాట్లాడటం సరికాదని యావత్తు తెలంగాణ అభిప్రాయం.

రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వము పంటలభీమా పథకంలో రైతువాటా కూడా కట్టడానికి సిద్ధపడుతుండగా, దేశవ్యాప్తంగా



ఉన్న రైతులకు కేంద్ర ప్రభుత్వము అటువంటి ప్రయత్నం చేయకపోవడం శోచనీయం.

కాంగ్రెస్ ప్రభుత్వం తమ మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా కల్పించే బాధ్యత మాది

ఇప్పటికే సన్న వడ్లను రూ.500 బోనస్ ప్రకటించాం. పంటలకు అన్నిటికీ మద్ధతు ధరతో కొనే విధంగా ఈ ప్రభుత్వము కృషి చేస్తున్నది. ఆర్థికవనరులు మితంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వమే రైతుకూలీలకు భరోసా, కౌలు రైతు కుటుంబాలకు ఆర్థికసాయం ప్రకటించి, అమలు ప్రయత్నాలు చేసే సందర్భములో కేంద్ర పెద్దలు పెద్దమనస్సులో సహకరించాల్సింది పోయి విమర్శలు చేయడం వారిని వారు దిగజార్చుకోవడమే.

రుణమాఫీ 2024 అమలుకు మా నాయకుడు రాహుల్ గాంధీగారు ప్రకటించిన తేదీ నుండి తీసుకొంటే రుణమాఫీ వర్తించే కుటుంబాలు తక్కువగా ఉండటం చేత, 12 డిసెంబర్ 2018 నుండి తీసుకొని, గత ప్రభుత్వము రుణమాఫీ చేయని కుటుంబాలకు కూడా వర్తింపచేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై గల ప్రేమను అర్ధం చేసుకోవచ్చని తెలిపారు.

ఇప్పటికే రెండు విడుతలు కలిపి,లక్షన్నర లోపు రుణాలు ఉన్న 11,34,412 ఖాతాలకు 12,225 కోట్లు జమ చేయడం జరిగిందని ఇంకా లక్షన్నర పైన రుణాలను మాఫీ చేయవలసి ఉన్నదని రుణమాఫీ 2024 పథకం అమలులో అక్కడక్కడా ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరించుకుంటు అర్హులైన ప్రతి ఒక్క రైతు కుటుంబానికి వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకొంటున్నామని, దానిమీద ఏమైన సందేహాలు ఉంటె బీజేపీ పెద్దలు స్వయంగా వచ్చి నివృత్తి చేసుకోవచ్చని, రైతాంగాన్ని గందరగోళంలో నెట్టొద్దని విజప్తి చేశారు.

వ్యవసాయంలో కీలకమైన డీజిల్, పెట్రోల్ ధరలకు రైతులకు సబ్సిడీపై అందించాల్సిన విషయమై బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిందిగా కోరుతున్నానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా పిఎంకిసాన్ కింద రైతులకు అందించే సహాయాన్ని పెంచాలని, అదేవిధంగా కట్ ఆఫ్ డేట్ ఫిబ్రవరి 2019 నుండి కొత్త డేటా తీసుకొని మరింతమందికి అందేవిధంగా చూడాలని కోరారు.

# సామాజిక భద్రత పింఛన్లు ప్రవేశపెట్టింది తెలుగుదేశమే

- పింఛన్ల పెంపుతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం
- రికార్డు స్థాయిలో గత నెలలో మొదటి రోజు 95 శాతం, రెండో రోజుకు 99 శాతం ఫించన్ల పంపిణీ
- ప్రజాకాంక్షలకు అనుగుణంగా పనిచేసే కూటమి ప్రభుత్వంపై విమర్శలు సరికాదు
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**సింగరాయకొండ,మహానాడు:**

ఎన్నికల్లో ఇచ్చిన హామీప్రకారం పింఛన్ రూ.4 వేలు పెంచామని, ఫించన్ల పెంపుతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు స్వయంగా మంత్రి పింఛన్ అందజేశారు.

అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మొదటి నెలలో రూ.7,000 పింఛన్ ఇచ్చాం. ఈ నెల రూ.4 వేలిచ్చాం. పింఛన్ల పెంపుతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక భద్రతా పింఛన్లను ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35 చొప్పున అందించగా తరువాత చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే దానిని రూ.75కు పెంచారు.

2004 ఎన్నికల ప్రచారంలో పెన్షన్లను రూ.200 చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ అధికారంలోకి రాగానే..రూ.25మాత్రమే పెంచారు. ఒకేదఫా చేస్తామని చెప్పలేదని దబాయిస్తూ.. ఏడాదికి రూ.25చొప్పున అంటూ నాడు వైఎస్ మోసం చేశారు. 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1,000కి పెంచారు. తరువాత రూ.1,000 నుంచి రూ.2వేలు చేశారు.

నాడు పెన్షన్లను రూ.3000లకు పెంచుతానని ఎన్నికల ప్రచార సమయంలో, వైసీపీ మేనిఫెస్టోలో, పాదయాత్రలో ప్రకటించి అధికారంలోకి వచ్చాక ఏడాదికి కేవలం రూ.250 చొప్పున పెంచి మోసం చేశారు.

పని చేసే ప్రభుత్వంపై విమర్శలు సరికాదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, సింగరాయకొండ సుందర్ నగర్ లో అంగన్వాడి పాఠశాలను సందర్శించి చిన్నారులతో మంత్రి ముచ్చటించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ విధ్వంసం చేస్తే మేము అభివృద్ధి చేస్తున్నాం. పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవు, తరగతి గదులు కూడా సరిగా లేవు, వంటగది మరుగుదొడ్లు లేవు. గత ప్రభుత్వం చెప్పిన నాడు నేడు అంటే ఇదేనా ? వైసిపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు సింగరాయకొండల మండల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

**పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, దాచేపల్లి మండలంలోని పొందుగుల గ్రామం నందు "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ" కార్యక్రమంలో పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి**



4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 02, ఆగస్టు 2024

## రేపు అమరావతికి రానున్న ఐఐటీ నిపుణులు

- రాజధానిలో కట్టడాల పరిశీలన
- గతంలో నిలిచిపోయిన భవనాల సామర్థ్యతను అధ్యయనం చేయనున్న ఇంజినీర్లు
- రెండు రోజులపాటు రాజధానిలో కట్టడాల పరిశీలన

అమరావతి, మహానాడు:

రాజధానిలో అసంపూర్తిగా నిలిచిన కట్టడాల సామర్థ్యాన్ని అధ్యయనం చేసేందుకు ఐఐటి నిపుణులు రాష్ట్రానికి రానున్నారు. 2019కు ముందు నిర్మాణాలు ప్రారంభమై మధ్యలోనే నిలిచిపోయిన భవనాలు కొన్ని ఉండగా, మరికొన్ని ఫౌండేషన్ పనులు పూర్తి చేసుకుని అసంపూర్తిగా మిగిలిపోయాయి. అలాంటి నిర్మాణాల విషయంలో ఎలా ముందుకెళ్లాలని దానిపై ఐఐటి ఇంజినీర్లతో రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేయిస్తుంది.

2019కు ముందు నిర్మాణాలు ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన వాటి స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ఐఐటి నిపుణులు రాష్ట్రానికి రానున్నారు.ఆయా నిర్మాణాల పటిష్టత,ఇతర టెక్నికల్ అంశాలను ఐఐటి ఇంజినీర్లు పరిశీలించనున్నారు..

సెక్రటేరియట్,హెచ్ వోడి కార్యాలయాల టవర్లతో పాటు హైకోర్టు భవనాన్ని ఐకానిక్ కట్టడాలుగా నిర్మించేలా నాటి టీడీపీ ప్రభుత్వం పనులు మొదలు పెట్టింది...దీనికోసం భారీ ఫౌండేషన్లతో పునాదులు కూడా వేసింది..అయితే పునాదుల దశలోనే ఆయా నిర్మాణాలు నిలిచిపోయాయి.ఈ భవనల ఫౌండేషన్ సామద్యాన్ని పరిశీలించే బాధ్యతను ఐఐటీ మద్రాస్‌కు అప్పగించింది. ఇక ఐఏఎస్ అధికారుల నివాసాలు,మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నాణ్యతను అంచనా వేసే బాధ్యతను హైదరా



బాద్ ఐఐటీకి అప్పగించింది ప్రభుత్వం.

ఐఐటీ మద్రాస్,ఐఐటీ హైదరాబాద్‌ల నుంచి ఇద్దరేసి ఇంజినీర్ల బృందాలు రేపు(శుక్రవారం)అమరావతికి రానున్నాయి. రెండు బృందాలు రెండు రోజులపాటు అమరావతిలో పర్యటించి ఆయా కట్టడాలను పరిశీలించి వాటి నాణ్యత,సామర్థ్యాన్ని అంచనా వేయనున్నాయి. అమరావతి పర్యటనలో భాగంగా సీఆర్డీయే అధికారులతో రెండు బృందాల్లోని ఇంజినీర్లు విడివిడిగా సమావేశం కానున్నారు.

## తెలంగాణలో ఐదు రోజులపాటు భారీ వర్షాలు

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగైదు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో



కూడిన వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రాగల మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లు వీచే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది.

ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో గాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొంది.

ఆగస్టు 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

## ఆమె రాగి రొట్టె 'సింధూర'ం

- రోటీ మేకర్‌గా ఎమ్మెల్యే పల్లె సింధూర బిజీబిజీ
- టాక్ ఆఫ్ ది పుట్టపర్తిగా హాల్ చల్

(బహదూర్)

ఈ కాలంలో రాగి రొట్టె అంటే సీమ బిడ్డలకు ఇష్ట. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరీ ఇష్టం. అందుకే గురువారం నియోజకవర్గంలోని ఓడి చెరువు మండల కేంద్రంలోనీ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మల్లా పల్లి ఓబుల్ రెడ్డి ఇంటిలో తానే స్వయంగా రాగిరొట్టె తయారుచేసి, పెనం మీద కాల్చి అక్కడి అభిమానులకు రుచి చూపించారు.

రాగిరొట్టె తయారీలో ఎంతోకాలం నుంచి వీటిని తయారు చేసే అనుభవం ఉన్న మహిళలు మాత్రమే చేయగలరు .కానీ ఏ అనుభవం లేదు. పల్లె టూరూ కాదు. చిన్నప్పటి నుంచి వంట మనుషులు ఉండే ఎంతో ఉన్నత కుటుంబం.

కేరళ మాజీ టీజీపీ శంకర్ రెడ్డి కుమార్తెగా పుట్టిన ఈమె ఏనాడు ఏ వంట చేయని ఈ ఎంటెక్ పట్టభద్రురాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె టూరు వంటకాలు



నేర్చుకొంటూ అప్పుడప్పుడు అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు.

రాగి రొట్టె అంటే ఎంతో ఇష్టమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

ఇలా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాగి రొట్టెతో తన ప్రత్యేకతను చాటుకోవడంతో టాక్ ఆఫ్ ది పుట్టపర్తిగా నిలిచారు.

### 100 అడుగుల జాతీయ జెండాతో

## కావలికి ప్రత్యేక గుర్తింపు

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి, మహానాడు:

100 అడుగుల జాతీయ జెండాతో, మహనీయుల చిత్రపటాలతో కావలికి ప్రత్యేక గుర్తింపు రానుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందేలా కావలి పట్టణంలోని ఎంఎం బేకరీ సెంటర్ లో అన్న క్యాంటిన్ ఎదురుగా నిర్మాణం చేపడుతున్న 100 అడుగుల జాతీయ పతాకంకు సంబందించిన పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పరిశీలించారు.

కావలి పట్టణానికి ఒక ఐకానిక్ ఉండేలా ఎమ్మెల్యే సొంత నిధులతో, స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌కు తగు సూచనలు చేశారు.. డిజైన్ ప్రకారం త్వరితగతిన పనులు చేపట్టి ఆగష్టు 15న ప్రారంభం అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు..



### టీడీపీ కేంద్ర కార్యాలయంలో

## వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

అమరావతి,మహానాడు:

ప్రజా నాయకుడు బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలబడే నేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య జన్మదిన వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ విగ్రహం ముందు భారీ కేక్ ను కట్ చేసి పంచారు. టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురి పేదలకు ఆర్థిక సహాయార్థం చెక్కులను అందించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్, మంద మురళి, చిలక బసవయ్య, రామారావు, బేతపూడి సుధాకర్, ప్రకాష్,



కట్టిపోగు వెంకయ్య, మల్లవరపు వెంకట్, ఆలూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం గ్రీవెన్స్‌కు ప్రత్యేక అర్జీ

- కార్పొరేషన్ ద్వారా తీసుకున్న కార్ల రుణ మాఫీ కోసం అభ్యర్థన
- భూ కబ్జాలపై వాపోయిన బాధితులు
- సాయం కోసం గ్రీవెన్స్‌లో నేతలకు అనేకమంది వినతులు

మంగళగిరి,మహానాడు:

గ్రామాల్లో పంటలు పండించుకున్నా సరైన గిట్టుబాటు ధరలేక... ధరలు వచ్చేవరకు పండిన పంటలను దాచుకోవడానికి గోడౌన్లు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారంటూ.. అగ్రికల్చర్ విశ్రాంత డీడీ మైలవరపు సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలాల్లో ప్రత్యేక ఎకనామిక్ గ్రోత్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటును ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. రూరల్ ఎకనామిక్ గ్రోత్‌పై తాను రూపొందించిన ప్లాన్ కాపీని గ్రీవెన్స్ లో టీడీపీ నేతలకు అందించారు.

మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేడు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మల్యాద్రి అర్జీదారుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు.

- చిత్తూరు జిల్లా పుంగనూరు సుగాలిమెట్ట గ్రామంలో బి రాజశేఖర్ నాయక్ కు సంబంధించిన భూమిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు స్థానిక జడ్పిటిసి రాజు నాయక్, అతని సోదరుడు మునిస్వామి నాయక్ లు అక్రమంగా వారి పేరు పైకి మార్చుకున్నారని. దీనిపై అప్పటి తహశీల్దార్ మాధవరాజును అడిగితే తమను బెదిరించి రికార్డులు తారుమారు చేశారని వారిపై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కోరారు.
- సత్యసాయి జిల్లా తనకల్లు మండలం సింగిరివాండ్లపల్లిలో తమ భూమితోపాటు చినీ చెట్లు ను అడపాల సురేంద్ర, శ్రీనివాస్ తదితరులు ఆక్రమించుకుని ప్రశ్నిస్తే దాడి చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి తమకు ఇప్పించి న్యాయం చేయాలని పసుపులేటి మంగమ్మ ఫిర్యాదు చేశారు.
- 2015–19 లో ఎన్ఎస్ఎఫ్ డిసి, ఎన్ఎస్ కేఎఫ్టిసి పథకం ద్వారా టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ నుండి జీవనోపాధి కొరకు కార్లు లోనుగా తీసుకుని జీవనం గడుపుతుండగా కరోనా సమయంలో బాడుగలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని... అయినా వైసీపీ



ప్రభుత్వంలో డబ్బులు కట్టాలని ఇబ్బంది పెట్టారని... తాము రుణం చెల్లించలేక... నేటికి కూడా కుటుంబాలను పూర్తి స్థాయిలో పోషించుకోలేని దుర్భర పరిస్థితులలో జీవిస్తున్నామని ఎన్ఎస్ఎఫ్ డిసి, ఎన్ఎస్ కేఎఫ్టిసి రుణ గ్రహితలు వాపోయారు..

తమయందు దయ ఉంచి రుణమాఫీ లేదా సబ్సీడీ మరింత పెంచుటకు తగు చర్యలు తీసుకొని సహకరించాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

- నరసరావుపేటకు చెందిన శ్రీ కొల్లిపర లక్ష్మి కావ్య తెనాలిలోని కేఎస్ఎన్ ఫార్మా కాలేజ్ లో చదువుతుందని... ఫీజు రియంబర్స్మెంట్ వర్తిస్తున్నా... ప్రభుత్వం నుండి ఫీజు రాకముందే పూర్తి ఫీజు చెల్లించాలని కాలేజీ యాజమాన్యం తనను ఇబ్బంది పెడుతుందని... అంత ఫీజు ఒకే సారి కట్టలేమని... తమకు సాయం చేయాలని వారు గ్రీవెన్స్ లో టీడీపీ నేతలకు విజ్ఞప్తి చేశారు.
- రాష్ట్రంలో భూ అక్రమాలు పెరిగిపోయాయాని ... ఒకరి పేరుమీద ఉన్న భూమిని అతనికి తెలియకుండానే మరోకరి పేరుమీదకు మార్చేస్తున్నారని.. ఇలాంటి అక్రమాలను అరికట్టాలని శాఖమూరి నారాయణరావు గ్రీవెన్స్‌లో ఫర్యాదు చేశారు.
- ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన సర్వేసు విజ్ఞప్తి చేస్తూ... తన భూమి ఆక్రమణకు గురైందని... తన భూమిని ఆక్రమణ దారుల నుండి విడిపించాలని టీడీపీ నేతలకు అర్జీని అందించారు.
- పల్నాడు జిల్లా రెంట చింతల మండలం దేగల సైదరాజు వాపోతూ.. మాచర్లలో ఎమ్మార్వో ఆఫీసు ఎదురుగా ఎస్సీ కార్పొరేషన్ షాపు గత టీడీపీ ప్రభుత్వం తనకు కేటాయించిందని... టీడీపీ ఏజెంటుగా 2019 ఎన్నికల్లో కూర్చోవడంతో ఎస్సీ కార్పొరేషన్ షాపు ఇవ్వలేదని... దయ ఉంచి తనకు షాపు కేటాయించాలని అతను వేడుకున్నాడు.
- తాను టీడీపీ పార్టీకి చెందిన వాడు కావడంతో తనకు రావాల్సిన బిల్లలును గత ప్రభుత్వంలో ఆపేశారని శాఖమూరి ప్రసాద్ బాబు వాపోయాడు... దేవాలయాల్లో తాను చేసిన కాంట్రాక్టు పనులకు బిల్లులు ఇప్పించవలసిందిగా గ్రీవెన్స్ లో ఆయన అభ్యర్థించాడు.
- చిలకలూరి పేట గవర్నమెంట్ ఆసుపత్రిలో ANMగా పనిచేస్తున్న తనకు గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని లక్కా ఉషారాణ వినతుల స్వీకరణ కార్యక్రమంలో వాపోయారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో ఇల్లుగడవడానికి ఇబ్బందిగా ఉందని వెంటనే తమ జితాలు ఇప్పించాలని ఆమెతో పాటు మరికొంత మంది ఏఎన్ఎమ్ లు వాపోయారు.
- వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మీసేవా కేంద్రాలను నిర్వహించే 50 వేల కుంటుంబాలు రోడ్డున పడ్డాయని.. కూటమి ప్రభుత్వమే మీ సేవా నిర్వాహకులను ఆదుకోవాలని రాష్ట్ర మీ సేవా నిర్వహకులు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. ఎన్నో ప్రయత్నాలు చేసినా వైసీపీ ప్రభుత్వం వివక్షతో మీసేవా నిర్వాహకుల్ని పూర్తిగా నిరాదరించిందని ఇప్పటి కూటమి ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరుకున్నారు.
- ఇలా అనేక భూ ఆక్రమణ ఫిర్యాదులతో పాటు విజయవాడకు చెందిన మహిళ దివ్యాంగుడైన తన బిడ్డకు వినికిడి పరికరాలను అందించాలని కోరగా.. విజయవాడకే చెంది మరో వృద్దురాలు పింఛన్ కల్పించాలని వేడుకుంది. అలగే నూజివీడుకు చెందిన మహిళ ఇళ్లు నిర్మాణంకు ప్రభుత్వ సాయం కావాలని వేడుకుంది.
- తమ బిడ్డల చదువులకు సాయం చేయాలని మరికొందరు రాగా నామినేటెడ్ పదవులకోసం నేతలు అర్జీలు అందించారు. అలాగే పలువురు ప్రభుత్వ ఉద్యోగులు వయసు రిత్యా ఉన్న సమస్యలను వివరిస్తూ బదిలీలకు అర్జీలు ఇచ్చారు. ఇవే కాకుండా వివిధ సమస్యలపై రాష్ట్ర నలు మూలల నుండి పెద్ద ఎత్తున టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చివారి అర్జీలను ఇచ్చి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతి అర్జీదారుని సమస్యను వింటూ.. ఆ సమస్యలపై ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గ నేతలతో ఫోన్లు మాట్లాడుతూ... వచ్చిన అర్జీలను వెను వెంటనేపరిష్కరించే విధంగా వినతుల కార్యక్రమంలో నేతలు కృషి చేస్తున్నారు. శాఖా పరమైన అర్జీలను ఆయా డిపార్ట్మెంట్‌లకు పంపిస్తూ చర్యలకు ఆదేశిస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 02, ఆగస్టు 2024

## అమరావతికి ప్రపంచ బ్యాంక్ అప్పు ఇవ్వదు.. రాదు

- ఎస్సీ అధికారులకు పోస్టింగులో అన్యాయం
- ఏపీ సియంఓలో ఎస్సీ అధికారి లేడు
- జిల్లా కలెక్టరేట్ ముందు ఎస్సీ కార్పొరేషన్ ప్రారంభించాలని చింతామోహన్ ఆధ్వర్యంలో ధర్నా
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



నెల్లూరు, మహానాడు:

జిల్లా కలెక్టర్ పోస్టింగులలో కూడా ప్రాధాన్యం ఇవ్వలేదు. ఒక్కరంటే ఒక్కరూ కలెక్టర్‌గా లేకుండా చేశారు. టిటిడిలో కూడా ఎస్సీ అధికాలులు లేకపోవడం చాలా బాధాకరం. పక్క రాష్ట్రం తమిళ నాడులో సియంఓలో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్లే ఉన్నారు. త్వరలో తమిళనాడు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా ఎస్సీ కాబోతున్నారు.

కేంద్ర బడ్జెట్లో ఎన్డీఏ ప్రభుత్వం చంద్రబాబు చెవిలో మల్లెపూలు పెట్టింది. కేంద్ర బడ్జెట్ లో గ్రాంటుగా అమరావతికి పోలవరానికి ఒక్క పైసా నిధులు రాలేదు. అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు అప్పు ఇప్పిస్తామని చెప్పడం ఆంధ్రప్రదేశ్ ను దగా చేయడమే.

అమరావతికి ప్రపంచ బ్యాంక్ అప్పు ఇవ్వదు. రాదు. అగ్రికల్చర్ ల్యాండ్ ఉన్నచోట అప్పు ఇవ్వరాదని వరల్డ్ బ్యాంక్ నిబంధన లో ఉన్నది. మూడేళ్లలో పోలవరం నిర్మాణం చేస్తామని చంద్రబాబు చెప్తున్నారు. కానీ మరో 20 ఏళ్ల అయినా పోలవరం పూర్తి కాదు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పాలనలో పోలవరానికి ఎవరెవరు ఎంత ఖర్చు చేశారు? ఎవరికి కాంటాక్ట్ లు ఇచ్చారు? పోలవరం పై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి. రెండు కుటుంబాల వల్ల రాష్ట్రం రెండుగా విడిపోయింది. ఆ రెండు కుటుంబాలకు అధికార దాహం ధన దాహం ఎక్కువ.

ఆంధ్రాలో ఐదు కోట్లు మంది తెలుగు ప్రజలు, తెలంగాణలో నాలుగు కోట్ల తెలుగు ప్రజలు ఈరోజు అప్పుల్లో కష్టాల్లో ఉన్నారంటే ఆ రెండు కుటుంబాలే కారణం. తెలంగాణలో ఒక కుటుంబం పదేళ్ల అధికారంలో ఉండి, వేల కోట్లు సంపాదించారు. ఆంధ్రాలో మరో కుటుంబం పదేళ్లకు పైగా, కొన్ని రోజులు ఎక్కువగా అధికారాన్ని అనుభవించింది. ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో కోరుకుపోయింది.

రాష్ట్ర అప్పులపై వైసీపీ టీడీపీ ఎవరికీ వారు సొంత లెక్కలు చెబుతున్నారు. జగన్ 7లక్షల కోట్లు అప్పు అని అంటాడు. కానీ పయ్యావుల కేశవ్ 13.5 లక్షల కోట్లు అప్పుల్లో ఉన్నదని అంటాడు. ఎవరు మాటల్లో! ఏది నిజమో, ఏది అబద్ధమో అర్థం కావడం లేదు. రాష్ట్ర అప్పులపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలి. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కార్పొరేషన్లను వెంటనే ప్రారంభించాలి.

జగన్ హయాంలో తాళాలు వేసి, మూతపడ్డ కార్యాలయాలు తిరిగి తెరిపించి, రాజ్యాంగబద్ధంగా ఎస్సీలకు రావాల్సిన బడ్జెట్ ఇవ్వాలి. తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలు నేను ఎస్సీ అని సర్టిఫికెట్ ఇచ్చిన ప్రతి ఎస్సీ కి లక్ష రూపాయలు ఉచితంగా ఇస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా ఎస్సీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తెచ్చి, దండిగా నిధులు ఇవ్వాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నా..

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో 7 లీడర్ల డీజిల్ పోసి వేల ఫైల్లను దగ్ధం చేశారు. పేదల భూములను లాక్కునే దాని కొరకు ఫైళ్లను దగ్ధం చేశారు. ఈ ఘటనలో ఎవరున్నా... ఎంత పెద్ద వారైనా సరే శిక్షకు అర్హులే. ఈ కార్యక్రమంలో విజయ కుమార్, చందనమూడి శివ, రామచంద్రయ్య, విజయ బాబు, యానాదయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కొరకు రైతులు ఇబ్బంది పడకూడదు

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ, మహానాడు:

రైతాంగం సాగునీటి విషయంలో ఎక్కడా ఇబ్బందులు పడకూడదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ప్రధాన కాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జనసేన నేతలు పరిశీలించారు.

అవనిగడ్డ – కోడూరు ప్రధాన పంట కాలువలో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చొరవతో కోడూరు మండల వ్యాప్తంగా ఉన్న కాలవల్లో, డ్రైనేజీలో గుర్రపు డెక్క, పూడికతీత పనులను సంబంధిత శాఖ అధికారులు వేగంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కు కోడూరు మండల రైతాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, పూతబోయిన కరుణ కుమార్, పూతబోయన సాయిబాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, చందు రామాంజనేయులు కోట సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలు జి.ఓలతో సాక్షి మీడియాకి రూ.403 కోట్ల లబ్ధి

- గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంపునకు 5 సంవత్సరాలు పడితే, తాము 10 రోజుల్లో పెంచాం- మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు/నూజివీడు, ఆగష్టు, 1,

అడ్డగోలు జిఓ లతో సాక్షి మీడియా కి గత ప్రభుత్వం 403 కోట్ల రూపాయలు ప్రకటనల పేరుతో లబ్ధి చేకూర్చారని, ఇటువంటి ఆర్థిక అవకతవకల కారణంగా రాష్ట్రం ఎంతో నష్టపోయిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు మండలం అన్నవరం గ్రామంలో గురువారం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు జి.ఓ ని తీసుకువచ్చి సాక్షి మీడియా కి 403 కోట్ల రూపాయలు, మిగిలిన అన్ని పత్రికలకు కలిపి 488 కోట్ల రూపాయలు ప్రకటనల రూపంలో ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం చేసిన బాధ్యతారాహిత్య పాలన కారణంగా రాష్ట్రం అభివృద్ధిలో మరో 15 సంవత్సరాలు వెనుకపడిపోయిందన్నారు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రాభివృద్ధి గాడిలో పెట్టేందుకు సమర్థుడైన నాయకుడిగా చంద్రబాబు నాయుడుని ప్రజలు గుర్తించి తమ పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారన్నారు. ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతగా భావించి ప్రజా క్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలు తమ భుజ స్కందాలపై ఉంచిన బాధ్యతతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నిజం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, 2. 70 లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేశామని చెప్పినప్పటికీ, మిగిలిన 8 లక్షల కోట్ల రూపాయలు ఏమయ్యాయో తెలియదన్నారు.

రాష్ట్రంలో గత 5 సంవత్సరాలలో జరిగిన ఆర్థిక అరాచకానికి సంబంధించి సాక్ష్యాలతో సహా ముఖ్యమంత్రి శ్వేతపత్రాలు విడుదల చేశారన్నారు. వాటిల్లో ఏమైనా అబద్ధాలు ఉంటె రుజువులతో వచ్చి నిరూపించుకోకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ అర్థం లేని విమర్శలు చేస్తున్నారని, ఐనప్పటికి రాష్ట్రాభివృద్ధికి సహకరించమని ప్రతిపక్షాన్ని కోరామని, ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా ప్రతిపక్షం పెట్టుకుందన్నారు.

### 65 లక్షల మందికి ప్రతీ నెలా 2712 కోట్ల రూపాయల పెన్షన్ పంపిణీ:

రాష్ట్రంలోని 65 లక్షల మందికి ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా పంపిణీ చేస్తున్నారమన్నారు. గత ప్రభుత్వానికి పేదలకు పెన్షన్ ను 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి 5 సంవత్సరాల సమయం పడితే తమ ప్రభుత్వం 10 రోజుల్లోనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచమని, 3 నెలల బకాయిలను కూడా అందించామన్నారు.

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో వాలంటీర్లు మొత్తం ప్రపంచంగా చిత్రీకరించి పెన్షనర్లకు పెన్షన్ అందించకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తే ఏదైనా చేయగలమని రాష్ట్రంలోని ఉద్యోగులు నిరూపించారని, పెన్షనర్లకు ఒక్క రోజులోనే 98 శాతం వరకు పెన్షన్లు అందించారని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 4 వేల రూపాయలకు పెంచమని, 16, 700 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామని, యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణా కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని, అన్నా కేంటీన్లను ఆగష్టు, 15వ తేదీన ప్రారంబిస్తున్నామన్నారు.

మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఆర్డీఓ వై. భవానీశంకరి, డివిజినల్ పంచాయతీ అధికారి సుందరి, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- మొదటి నుంచి ఈ అంశంపై బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసింది.
- ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేశాం
- మా పార్టీ అధినేత కేసీఆర్ గారు సీఎం హెూదా వర్గీకరణకు మద్దతుగా ప్రధాని లేఖ స్వయంగా ఇచ్చారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మహానాడు:

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదన్నారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని చెప్పారు.

ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలన్ని ఓట్ల రాజకీయం చేశాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఒకే పార్టీలో వర్గీకరణకు మద్దతుగా ఒక వర్గం...వ్యతిరేకంగా ఓ వర్గం వాదనలు వినిపిస్తూ ఎస్సీలను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ మాత్రమే ఎస్సీ వర్గీకరణలో మిగతా పార్టీల మాదిరిగా ఒకే పార్టీలో మేము రెండు వాదనలు వినిపించ లేదన్నారు. ఒక్క కేసీఆర్ మాత్రమే ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక న్యాయ కోణంలో ఆలోచించారన్నారు. తెలంగాణ డిమాండ్ ఎంత న్యాయమైనదో...ఎస్సీ వర్గీకరణ కూడా అంతే న్యాయమైన డిమాండ్ అని కేసీఆర్ భావించారని చెప్పారు.

అందుకే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసిన సంగతిని గుర్తు చేశారు. స్వయంగా సీఎం హెూదా లో కేసీఆర్ ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీకి ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ లేఖ ఇచ్చారన్నారు. ఎస్సీ వర్గీకరణ నా బాధ్యత అని కూడా కేసీఆర్ గారు చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్రాలకే అధికారం ఇవ్వాలని కూడా కేసీఆర్ గతంలో కోరారన్నారు. ఇప్పుడు గౌరవ సుప్రీంకోర్టు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసిందని చెప్పారు.

ఎస్సీ లకు సంబంధించిన ఉప కులాల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున ప్రభుత్వానికి మా సహకారం ఉంటుందన్నారు.

## రేవంత్ రెడ్డిది ఉన్మాద భాష

- ఆయన వ్యాఖ్యలు సీఎం పదవికి కళంకం
- రేవంత్ పుట్టినిల్లు బి.ఆర్.ఎస్ పార్టీ అని మరవద్దు
- సీనియర్ శాసన సభ్యులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి,మహానాడు:

ముఖ్యమంత్రి పదవిలో ఉన్నవారు హుందాతనాన్ని కాపా డాలి. ప్రతిపక్షాలను గౌరవించాలి. అహంకారంతో మాట్లా డితే అంతంకాక తప్పదు. అసెంబ్లీ సాక్షిగా అక్కలను నమ్ము కుంటే మునుగుతారు, బతుకు బస్టాండ్ అవుతుందని అవ మానించిడం తప్పు.

మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాక రైతులు, నిరుద్యోగులు, అగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆటో యూనియన్ కార్మికులు ఒకవైపు ఆందోళనలు చేస్తుంటే వారి దృష్టి మారాల్చడానికి సంబంధం లేకుండా రాజకీయ ప్రేరిపిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.

క్షుద్రరాజకీయాలే శరణ్యంగా ఉన్న రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి మునిగిపోవడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి బేరసారాలు ఆడుతున్న రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు. గతంలో చట్టబద్ధంగా బీఆర్ఎస్ పార్టీ విపక్ష ఎమ్మెల్యేలను విలీనం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. హెూల్ సేల్‌గా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.

రాజకీయాలలో ఓటమి గెలుపులు సహజం.. అహంకారం పనికిరాదు. 2018 ఎన్నికలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న మాటకు రేవంత్ కట్టుబడి ఉన్నడా? పాలన శూన్యం చేసి హామీలు అటకెక్కించి కాల యాపన చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేశారు. వెంటనే సబితా ఇంద్రారెడ్డితో పాటు రాష్ట్ర మహిళలందరికీ రేవంత్ క్షమాపణలు చెప్పాలి.

## సీఎం క్షమాపణలు చెప్పాలి

- అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్, మహానాడు:

మహిళా శాసన సభ్యుల పట్ల అనుచితంగా అగౌరవంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ వెంటనే క్షమాపణ చెప్పాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు ఈ రోజంతా అసెంబ్లీలో తమ నిరసన తెలియజేశారు.


సబితా ఇంద్రారెడ్డికి ఈ అంశంలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని పదేపదే స్పీకర్‌కి విజ్ఞప్తి చేసినా, స్పందించకపోవడం, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలంటూ సభలో నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకు వెళ్లారు.

ముఖ్యమంత్రి అహంకారం నశించాలి... మహిళలను తప్పుగా మాట్లాడిన రేవంత్ క్షమాపణ చెప్పాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

పలువురు ప్రతిపక్ష సభ్యులు ప్రధాన ప్రతిపక్షానికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని సభ్యురాలి పేరు తీసుకున్న తర్వాత ఆ అంశంపైన మాట్లాడే హక్కు వారికి ఉంటుందని పదేపదే స్పీకర్‌కి విజ్ఞప్తి చేసినా స్పీకర్ స్పందించలేదు.

రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే ప్రధాన ప్రతిపక్షానికి మాట్లాడేందుకు అవకాశం అయినా ఇవ్వాలి లేదా సస్పెండైనా చేయాలని ఒక సూచనను అక్బరుద్దీన్ ఓవైసీ చేశారు.

అయినా ప్రధాన ప్రతిపక్షానికి స్పీకర్ ఈ అంశంలో అవకాశం ఇవ్వకపోవడంతో ముఖ్యమంత్రి అహంకారానికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోని ముఖ్యమంత్రి



కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.

దీంతో మార్షల్ భారీ ఎత్తున పోగై ఎమ్మెల్యేలను అరెస్టు చేశారు. ఆ తర్వాత వారిని తెలంగాణ భవన్‌కి తరలించారు. సీఎం ఛాంబర్ ముందు నిలబడి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిలు నిరసన కొనసాగించారు.



## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..

- విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

మంగళగిరి, మహానాడు:

ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. 30 ఏళ్ల క్రితం సామాజిక న్యాయాన్ని అమలు చేసింది చంద్రబాబు. రాష్ట్రపతి ఆర్డినెన్సు ద్వారా వర్గీకరణ అమలు చేయడం వలన అనేక మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. ఎన్నికల్లో ఇచ్చిన వర్గీకరణ హామీకి కట్టుబడి ఉన్నాం. అన్ని సామాజిక వర్గాల ఆర్థిక, రాజకీయ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ఎజెండా.




## బతికుండగానే డెత్ సర్టిఫికెట్

- నిమ్స్‌లో దారుణం

హైదరాబాద్, మహానాడు:

ఓ వ్యక్తి చనిపోయాడని నిమ్స్ వైద్యులు డెత్ సర్టిఫికేట్ ఇచ్చారు. కానీ సొంత ఊరికి తీసుకెళ్తుండగా లేచి కూర్చున్నాడు. శ్రీను (50) గుండెకు సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం నిమ్స్‌లో చేరారు. శస్త్రచికిత్స చేస్తుండగా మరణించారని వైద్యులు ప్రకటించి డెత్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. అంబులెన్స్‌లో స్వగ్రామం తీసుకు వెళ్తుండగా లేచి కూర్చున్నాడు. దీంతో వైద్యులపై అతని కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 02, ఆగస్టు 2024

## సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి

- **బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ యంపి మాలోత్ కవిత**

**మహబూబాబాద్,మహానాడు:**

నిండు శాసనసభలో నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతావా? ఆడబిడ్డలంటే అంత అలుసా.., అధికారం ఉన్నదనే మితిమీరిన గర్వమా? రేవంత్ రెడ్డి అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకో. ఆడబిడ్డలను ఏడిపిస్తే ఆ ఉసురు ఊరికే పోదని మరిచిపోకు. ఎమ్మెల్యేలు సబితఇంద్రారెడ్డి, సునీత



లక్ష్మారెడ్డికి క్షమాపణ చెప్ప కుంటే తెలంగాణ మహిళాలోకం సియం రేవంత్ రెడ్డిని క్షమించదు.

ఆడబిడ్డల ఆత్మగౌరవం గురించి ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టులు చేయిస్తారా? మీ.. పాపాలను ప్రజలు లెక్కకడుతున్నారు. తగిన సమయంలో.. ఇంతకింత గుణపాఠం నేర్పుతారు.


## కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారు

- **ఎక్స్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్,మహానాడు:**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నాం. గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా.

ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ ఉద్యమం నుంచే బిఆర్ఎస్ పోరాటం చేస్తున్నది. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమో దించి కేంద్రానికి పంపిన విషయం అందరికి విదితమే.

ఎస్సీ వర్గీకరణ చేయాలని 16మే, 2016 నాడు ప్రధాని మోదీని స్వయంగా కలిసి లేఖ ఇచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చింది కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని, తద్వారా విద్య, ఉద్యోగ అవకాశాల్లో యువతకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

## పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడం హర్షణీయం

- **ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**అమరావతి, మహానాడు :**

అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనస్ఫూర్తిగా అభినం దనలు తెలియజేస్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారం భమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో



నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశారు. 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ. 2737.4 కోట్ల మొత్తాన్ని ఈ రోజు ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైందన్నారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

## సామాజిక న్యాయమే టీడీపీ ధ్యేయం

- **ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షదాయకం : మంత్రి అనగాని**

**అమరావతి,మహానాడు:**

ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం సమపాళ్లలో అందాలన్నదే టీడీపీ ధ్యేయమని అన్నారు. 30 ఏళ్ల క్రితమే చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని గుర్తు చేశారు.

అప్పట్లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ అమలు కారణంగా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎన్నికల హామీగా పెట్టామని, అందుకు తాము కట్టుబడి ఉన్నా మని



తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల్లో ఉన్న అన్ని కులాలకు న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంతీర్పు చరిత్రాత్మకం

- **బీజేపీ అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్**

**అమరావతి, మహానాడు:**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ అన్నారు. దశాబ్దాల తరబడి మాదిగలు చేసిన పోరాటానికి ఒక ఫలితమే ఈ తీర్పు అని విల్సన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



1970 దశకం నాటికే అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ ఉపకులాల్లో విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్న తీరులో వైరుధ్యాలు ఉండడం వల్లే మాదిగలు పోరాటం మొదలు పెట్టారని అన్నారు. 1997లో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించింది. జనాభా దామాషా ప్రకారం ఎస్సీలను ఎబిసిడిలుగా చెయ్యాలన్నది ప్రధాన డిమాండ్. 2000 సంవత్సరంలో రిజర్వేషన్ హేతుబద్దీకరణ చట్టం తెచ్చింది.

2004 నవంబర్లో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కొట్టి వేసింది. వై.ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసేలా తాను కృషి చేసానని అప్పట్లో కొందరు నేతలు సహకరించలేదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి శల్య సారధ్యం చేశారని అన్నారు. 2004లో ఉషా మెహెరా కమిషన్ వేసి చేతులు దులుపుకొన్నారని కమిషన్ అనుకూల నిర్ణయం ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చెయ్యలేదని విల్సన్ విమర్శించారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు సవరణ చేయాలని.. ఆ ఆర్టికల్‌లో మూడవ క్లాజ్‌ను చేర్చడం ద్వారా రాష్ట్రాల శాసన సభలు ఏకగ్రీవ తీర్మానం చెయ్యడం ద్వారా ఉపకులాల వర్గీకరణ పార్లమెంట్ ఆమోదించ వచ్చని కమిషన్ రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అప్పటి మన్మోహన్ ప్రభుత్వం చేయలేదన్నారు.

**మోడీ సంకల్పం**

ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్ల హేతుబద్దీకరణ విషయంలో పాజిటివ్‌గా ఉండడం వల్ల వర్గీకరణ అమలు ఇక సాధ్యమే అన్నారు. బీజేపీ అది నుండి ఎస్సీ వర్గీకరణ విషయంలో సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటి సుప్రీంతీర్పు దరిమిలా వర్గీకరణ నల్లేరు మీద నడకే అన్నారు. రాజకీయంగా కూడా దక్షిణాది రాష్ట్రాల్లో 179 నియోజకవర్గాల్లో ప్రభావం పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఒరిస్సా, చతీస్ గడ్ రాష్టాల్లోని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని తాను ప్రధానికి లేఖ రాసినట్టు విల్సన్ చెప్పారు.

## ప్రజల జేబులు నింపేలా కూటమి పాలన

- **జగన్ పాలనలో రాష్ట్రం తిరోగమనం**
- **ప్రజలపై మోయలేని భారాలు**
- **దేశంలోనే అత్యధిక నిరుద్యోగిత**
- **ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై వైసీపాది అవగాహనారాహిత్యం**
- **తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల**

**అమరావతి, మహానాడు:**

జగన్‌రెడ్డి ఖాళీ చేసిన ప్రజల జేబులను నింపేలా కూటమి పాలన ఉంటుందని తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. రాజ్యాంగం ప్రకారం శాసనసభ నియమాలకు లోబడి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చట్టవిరుద్ధమంటూ వైసీపీ నేతలు అవగాహనారాహిత్యంతో విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**ప్రజలపై మోయలేని భారాలు**

అయిదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకత్వం వల్లనే ఆర్డినెన్స్ తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొంది. 2019 నుంచి 2024 మధ్య వైసీపీ ప్రభుత్వం పన్నులు, ఛార్జీల రూపంలో ఒక్కో కుటుంబంపై రూ.7 లక్షల మేర భారం విధించి ప్రజల రక్తాన్ని పీల్చారు. జగన్ ముఠా లక్షల కోట్లు స్వంత ఆదాయం పెంచుకున్నారు. రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలను కబ్జా చేశారు. ఇసుక.. ఖనిజ సంపద లూటీ ద్వారా రూ.19 వేల కోట్లు స్వాహా చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై ఎటువంటి భారాలు లేకుండా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విషం చిమ్మేందుకు కుట్రలు చేస్తున్నారు.

**జగన్ పాలనలో రాష్ట్రం తిరోగమనం**

2014-19 మధ్య జీయస్‌డిపి 13.5% కాగా, 2019-24 మధ్య అది 10.5%నికి పడిపోయింది. 2014-19తో పోలిస్తే మూలధన వ్యయం జగన్ పాలనలో 60% తగ్గించారు. చంద్రబాబు పాలనలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం తెలంగాణతో పోలిస్తే ఏపీకి 3.66% అధికంగా వచ్చేది. జగన్ పాలనలో ఏపీ కంటే తెలంగాణాకు 31.65% పెరిగింది. ఇలా అన్నివిధాలా ఆంధ్రప్రదేశ్ జగన్ పాలనలో వెనక్కు పోయింది.

నాడు శాసనసభకు కూడా వాస్తవాలు చెప్పకుండా వైసీపీ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిన విషయం వాస్తవం కాదా? బడ్జెట్‌లో లేని అప్పులు, పెండింగ్ బిల్లులు, కార్పొరేషన్ ద్వారా అప్పులు వంటి విషయాలను ప్రజలకు తెలియకుండా చేసింది వైసీపీ నేతలు కాదా? ఆర్థిక అరాచకత్వంతో వ్యవస్థలను విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అన్నివిధాలా వెనక్కు నెట్టారు.



ఈ సమయంలో దూరదృష్టితో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేయడం అభివృద్ధిని అడ్డుకోవడమే.

ఇప్పటికే తేలిన లెక్కల ప్రకారం రూ.10 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. ఇంకా తేలాల్సిన అప్పులు ఉన్నాయి. ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేసి కూడా అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2018-19లో రూ.35,465 కోట్లు ద్రవ్యలోటు ఉండగా, 2022-23 నాటికి రూ.52,508 కోట్లకు చేర్చారు.

**దేశంలోనే అత్యధిక నిరుద్యోగిత**

ప్రభుత్వ కార్యాలయాలు, భూములే కాకుండా రాష్ట్ర సచివాలయాలు సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన చరిత్ర వైసీపీ నేతలది. అడ్డగోలుగా అప్పులు తీసుకువచ్చి అయిదేళ్లలో ఒక్క రోజైనా ఒకటో తేదీ ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు అందజేసిన పాపాన పోలేదు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే పారిశ్రామిక రంగానికి ఎటువంటి చేయూత ఇవ్వకపోవడంతో దేశంలోనే అత్యధికంగా 24% నిరుద్యోగిత రాష్ట్రంలో నమోదు కావడానికి కారణం జగన్‌రెడ్డి కాదా? ఎఫ్ఆర్‌బియం నిబంధనలను సైతం ఉల్లంఘించి యధేచ్చగా అప్పులు తెచ్చారు.

జగన్ పాలనలో నాలుగుసార్లు భూముల రిజిస్ట్రేషన్ విలువను పెంచి, ఉచిత ఇసుకను రద్దు చేసి పేద, మధ్య తరగతి ప్రజలకు సొంత ఇంటి కలను దూరం చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజల సొంత ఇంటి కలను తీర్చేందుకు రూ.4 లక్షలతో గృహ నిర్మాణానికి సాయం చేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం 16,347 డీయస్సీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు అండగా నిలిచాం. పింఛన్‌ను రూ.4 వేలకు పెంచడంతోపాటు అన్న క్యాంటీన్లను, రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

## ప్రజా శ్రేయస్సే కూటమి ధ్యేయం

- **ఒక్కరోజులో రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ**
- **వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించుకున్న ప్రభుత్వం**
- **ఆనాడు వాలంటీర్లు లేకుంటే జగన్ చేతులెత్తేశారు**
- **ఎండల్లో తిప్పి పింఛన్ దారుల ప్రాణాలు తీశారు**
- **కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది**
- **అరాచక నాయకులను ప్రజలే తిప్పి కొట్టాలి**

**మంగళగిరి, మహానాడు:**

కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తోందని.. సమర్థుడైన చంద్రబాబు నాయకత్వంలో నేడు రికార్డు స్థాయిలో ఒక్కరోజే ఉదయం 10 గంటలకు 95% పింఛన్‌లను పంపిణీ చేశామని ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులు అన్నారు. నాడు రాజకీయ లబ్దికోసం వృద్ధులను ఎండల్లో తిప్పి 35 మంది పింఛన్ దారుల ప్రాణాలను జగన్ తీశాడని... ప్రగల్భాలు పలికే నాయకులు ఎవరో... ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకులు ఎవరో దీంతో ప్రజలే గుర్తించాలని వారు కోరారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...

నేడు ఉదయం 10 గంటలకే 95% పింఛన్లు పంపిణీ చేశాం. నాడు వాలంటీర్ల వంకతో జగన్ వృద్ధుల ప్రాణాలు తీశాడు. వాలంటీర్లు లేకుండానే నేడు సక్రమంగా పింఛన్లు పంపిణీ చేశాం. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే వాలంటీర్లతో రాజీనామా చేయించి వృద్ధులతో జగన్ ఆడుకున్నాడు. వాలంటీర్లు లేకుంటే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని మాట్లాడిన వైసీపీ నేతలు వాళ్ల వల్లే ఓడిపోయామని చెబుతున్నారు. నేడు వాలంటీర్లు లేకపోయినా అధికారుల చొరవతో 100% పింఛన్లు ఒక్కరోజే పంపిణీ చేశాం. పింఛన్లను ప్రారంభించి పేదలను ఆదుకున్న మహనీయుడు నందమూరి తారక రామారావు. పింఛన్ల పెంపు పేరుతో నాడు జగన్ మోసం చేశాడు. ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు.

నేడు ముందుగానే డ్యాంలన్నీ నీటితో కళకళలాడుతున్నాయి. రైతుల ముఖాల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. రైతులకు వరినాట్లు వేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుబడుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి. జగన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచలను



ప్రజలు గమనించాలి. సుపరిపాలన అందించాలనే కృత నిశ్చయంతో చంద్రబాబు ఉన్నారు. టీడీపీ నేతలపై దాడులు చేసి దాన్ని మళ్లీ మాపైనే రుద్దేందుకు వైసీపీ నేతలు యత్నిస్తున్నారు. అరాచక ఆలోచనలను జగన్ మోహన్ రెడ్డి ఆపకుంటే భవిష్యత్‌లో భంగపాటు తప్పదన్నారు.

దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ..





నాడు 35 మంది పింఛన్ దారులను మండుటెండల్లో తిప్పి జగన్ ప్రాణాలు తీశాడు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెలలో రూ.7000 తెచ్చి ఇంటికి ఇచ్చాం. దివ్యాంగులకు 100% వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలు ఇవ్వడం దేశ చరిత్రలోనే రికార్డు. పింఛన్ల పంపిణీపై నాడు జగన్ రెడ్డి ప్రభుత్వం శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా ఎలా నడుచుకుందో చూశాం. రికార్డు స్థాయిలో ఒక్క రోజులోనే రూ. 2,737 కోట్లలో రూ.2,400 కోట్లు ప్రజల చేతుల్లోకి ఇప్పటికే వెళ్లింది. రౌతు సమర్థవంతుడైతే గుర్రం పరిగెట్టినట్టు సమర్థుడైన చంద్రబాబు నాయకత్వంలో నేడు పరిపాలన సక్రమంగా వెళుతుంది. పనిచేసే ప్రభుత్వానికి, కబుర్లు చెప్పే ప్రభుత్వానికి నేడు తేడా కనిపిస్తోంది.

పుంగనూరు పెద్దిరెడ్డి బాధితులతో పాటు గ్రీవెన్స్‌కు వస్తున్న అర్జీదారులందరూ వైసీపీ బాధితులే. వారి నుంచి అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు, శాఖలకు వినతులు పంపిస్తున్నాం. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. ఇకనైనా జగన్ రెడ్డి కుట్రపూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలి. పోలీసులపై దురుసుగా ప్రవర్తించడం జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయానికి నిదర్శనం. ఢిల్లీ వెళ్లి నానా యాగి చేసి... ప్రతిపక్షం ఇస్తేనే సభకు వస్తాము లేదంటే రామని చెప్పడం సిగ్గుచేటు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా మారకుండా.. అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై నోరు మెదపకుండా బెంగుళూరు ప్యాలెస్, పులివెందుల ప్యాలెస్‌లలో పబ్బం గడపుతున్నారు.

నాడు పేదల కోసం మహా నేత ఎన్టీఆర్ 30 రూపాయాలతో పింఛన్‌ను స్టార్ట్ చేశారు. దాన్ని చంద్రబాబు పెంచి పేదలను ఆదుకున్నారు. పింఛన్ పెంచుతున్నామంటూ... 60 నెలలు పింఛన్ దారులకు డబ్బులు ఎగ్గొటి జగన్ అన్యాయం చేశాడు. సూర్యుడు రాకముందే పింఛన్ ఇస్తున్నామని జగన్ డబ్బా కొట్టుకున్నాడు నేడు వాలంటీర్లు లేకపోయినా ఉన్న అధికారులతోనే ఒక్క రోజులోనే 60 లక్షల పింఛన్ దారులకు పింఛన్ అందించాం. ఉన్న వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించుకుని నేడు నా భూతో నా భవిషత్ అనేలా పింఛన్లు పంపిణీ చేశాం.

తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ రెడ్డిని కలవడానికి గడిచిన ఐదేళ్లలో మంత్రులు, ఆనాటి ఎమ్మెల్యేలకే దిక్కులేదు. అందుకే వైనాట్ 175 అంటూ... 11 సీట్లకు పరిమితం అయ్యాడు. మీడియా ప్రశ్నిస్తుందని... బ్లూ మీడియాకే తాడేపల్లి ప్యాలెస్‌లోకి అనుమతి ఇచ్చారు. ఆ మీడియా ముందు సొల్లు కబుర్లు చెప్పాడు. నేడు ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రజలు నేరుగా పార్టీ కార్యాలయంలోకి వచ్చి తమ వినతులను స్వేచ్ఛగా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో నాయకులు అధికారులు ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 02, ఆగస్టు 2024

# హాట్సాఫ్ కన్నా

**సత్తెనపల్లి,మహానాడు:**
ప్రజా నాయకుడు అంటే ఇలా ఉండాలి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సేవకునిగా నేను సైతం అంటూ తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్రభుత్వం ఇచ్చిన పిలుపుని అందుకొని ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్న మహోన్నత నేత, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ. సీనియర నాయకులు మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీ నారాయణకు ఇటీవల భుజం ఆపరేషన్ చేయించుకుని ఉన్నారు అయినా నెలతీరగకుకుండానే ప్రభుత్వం ఇచ్చిన పిలుపునందు కొని గురువారం నియోజకవర్గంలో పెంక్షన్ పంపిణీ కార్య క్రమంలో పాల్గొని ప్రజా నాయకుడిగా మరోసారి నిరూపించు కున్నారు ప్రజలకు జవాబుదారీగా ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఉదయం నుండే ఇంటింటికి వెళ్లి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.





## శ్రీశైల మల్లన్న సేవలో సీఎం చంద్రబాబు

**శ్రీశైలం,మహానాడు:**
ఏపీ సీఎం చంద్రబాబు శ్రీశైలంలోని మల్లన్న ఆలయానికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు. నేడు చంద్రబాబు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించ నున్నారు. మడకశిర మండలంలో పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఉదయం సున్నిపెంటకు హెలికాప్టర్‌లో చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, గొట్టిపాటి రవికుమార్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.




## నది నవ్వుతూ పరిగెత్తుతుంది

నది నవ్వుతుంది నిండిన తానును చూసి
చెట్టును పలకరిస్తుంది ప్రేమతో మురిసి
కోయిలను ఆహ్వానిస్తుంది ఆనందముతో తడిసి
మనసు ఉయ్యాలలో ఊపిరి బిగించి నడుస్తూ..

గిరులను వసంత చిగుర్లుగా మలుస్తూ
కొండల సందుల మధ్య వయ్యారంగా తిరుగుతూ
వలపులు ఎన్నింటినో మలుపులు తిప్పుతూ
శిఖరము నుండి నేలకు జాలువారుతుంది..

చిరుజల్లులతో పులకించిపోతూ
చినుకు చినుకును ఒడిసి పట్టి నిలుపుతూ
డొంకను వంకను వాగును ఏకం చేస్తూ
సంపూర్ణ రూపాన్ని సంతరించి సాగుతుంది....



ఎండిన నేలకు అమృతాన్ని అందిస్తూ
మండిన వనానికి పచ్చదనాన్ని తొడుగుతూ
రాలిన విత్తుకు పునర్జీవం కల్పిస్తూ
మొక్కల రాశిని మురిపెంగా తీర్చిదిద్దే...

ఆకాశానికి ఆహ్వానం పలుకుతూ
బరువైన జల కుండలను నింపుకుంటూ
నేలమ్మకు పురుడు పోస్తూ
రైతన్నకు అండగా నేల నిండా పంటలు పండించే..

సముద్రములో కలవాలని తపిస్తుంది
ప్రియుడు చెంత నిలవాలని కోరుకుంటూ
ఉరుకుల పరుగుల గలగలతో సాగుతూ
నాగరికతకు ప్రాణం పోసుకుంటూ కదులుతుంది...

ధాన్య లక్ష్మికి స్వాగత సత్కారాలు చేస్తూ
మట్టిని పరమాన్నంగా మలుస్తూ
సకల జీవులకు ఆహారాన్ని సమకూరుస్తూ
పాడిపంటలకు నీటి లక్ష్మి ఆకారం శ్రీకారం చుట్టింది..

**- కొప్పుల ప్రసాద్, నంద్యాల**
**9885066235**

# పేదల పెన్నిధి, ఆత్మ బంధువు చంద్రబాబు

- ఎన్ని కష్టాలున్నా పేదలకు ఒకటో తేదీనే పెన్షన్
- ఒకే ఇంట్లో ఇద్దరు దివ్యాగులకు కలిపి రూ.21 వేలు
- గతంలో పెన్షన్ కోసం మండుటెండలో తిప్పారని ఆగ్రహం
- సచివాలయ సిబ్బందితో గంటల వ్యవధిలోనే పూర్తి చేశాం
- మచిలీపట్నంలో పెన్షన్ పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మహానాడు :**
పేదల పెన్నిధి, ఆత్మ బంధువు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం, 49వ డివిజన్ పరిధి లోని నారాయణపురంలో పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...

### టీడీపీతోనే పెన్షన్ ప్రారంభం

తెలుగుదేశం ప్రభుత్వంతోనే పెన్షన్లు ప్రారంభమయ్యా యని మంత్రి తెలిపారు. తొలుత అన్న ఎన్టీఆర్ రూ.30తో పెన్షన్ ప్రారంభించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రూ.75 చేశారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పదేళ్లలో రూ.200 చేస్తే.. చంద్రబాబు ఐదేళ్లలో ఏకంగా రూ.2000కు పెంచారు. రూ.3000 ఇస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి విడతల వారీ పెంపు అంటూ దగా చేసి పెన్షన్ దారులకు పంగనామం పెట్టాడని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఒకేసారి రూ.4000 పెన్షన్ చేశారని, గత నెలలో బకాయి సొమ్ముతో కలిపి రూ.7000 ఇచ్చారన్నారు. పేదల కష్టాలు, వారి ఇబ్బందులు తెలిసిన వారు కాబట్టే వారికి మేలు చేయడం గురించి ఆలోచిస్తున్నారని తెలి పారు. జగన్ రెడ్డి భజన చేసుకోవడం తప్ప రాష్ట్ర అబి వృద్ధికి గానీ, పేదల జీవితాల్లో మార్పుల కోసం గానీ కనీసం ఆలోచన చేసిన పాపాన కూడా పోలేదన్నారు.

మరోవైపు ఎన్నికల సమయంలో పెన్షన్ల పేరుతో రాజకీయం చేసి దాదాపు 30 మంది ప్రాణాలు తీశారు.



సచివాలయ ఉద్యోగులతో పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదని రాద్ధాంతం చేశారు. కానీ, ఇప్పుడు అదే సచివాలయ సిబ్బందితో తొలి రోజునే 90శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేశాం. ఇది పాలకుడికి నేరస్తుడికి ఉన్న తేడా అన్నారు. ప్రజల కోసం ఆలోచించేవారికి, రాజకీయాలు చేయాలనుకునే వారికి తేడా ప్రజలు గమనించాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

చిన్నాపురంలో 100% అంగవైకల్యంతో బాధపడు తున్న బోదాల సునీతకు రూ.15వేలు, మరో కుటుంబ సభ్యుడికి రూ.6వేలు కలిపి రూ.21 వేలు అందిం చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తి వైకల్యంతో మంచానికే పరిమితమైన లబ్ధిదారుడిని అక్కున చేర్చుకుని రూ.15 వేల పెన్షన్ అందించారు. కష్టబడి చదువుకున్నప్పటికీ రోడ్డు ప్రమాదం మంచాన పడేసిందని ఆవేదన వ్యక్తం చేయగా ఓదార్చి దైర్యం చెప్పారు. చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.

చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ప్రారంభించిందే తెలుగుదేశం అని వివరించి.. వారికి రూ.3వేల పెన్షన్ అందించారు. సొసైటీలు మూతబడ డంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని తెలుపగా,



సమస్యల పరిష్కరించేలా అధికారులతో మాట్లాడు తానని హామీ ఇచ్చారు. ప్రజల గురించి, వారి జీవి తాల్లో వెలుగులు నింపడం గురించి ఆలోచించే వాడే అసలైన నాయకుడవుతాడన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా.. పెన్షన్ల విషయంలో మరో ఆలోచనకు తావివ్వకుండా ముందుకు వెళ్తున్నామన్నారు.

కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటే శ్వరరావు, సర్పంచ్ కాగిత గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇనాం భూముల సమస్యలను పరిష్కరించండి!

- సీఎంకు విన్నవించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

**జగ్గయ్యపేట , మహానాడు :**
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారు 1100 ఎకరాల ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విన్నవించారు. బుధవారం సచివాలయంలో సీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. జగ్గయ్యపేట నియో జకవర్గం పరిధిలోని పలువురి భూములు స్థలాలు



ఇనాం భూము లుగా గుర్తించి నిషేధిత జాబితాలో చేర్చి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. దీనివల్ల క్రయవిక్రయాలు జరగకపోవడంతో పాటు నివాసాలు నిర్మించుకోవడానికి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందు లకు గురవు తున్నారని వినతిపత్రం ద్వారా తెలిపారు.

ఈ భూములు సుమారు 70 సంవత్సరాల నుంచి వారు అనుభవిస్తున్నారు. కావున నిషేధిత భూముల జాబితా నుండి తొలగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ పేర్కొన్నారు.

# నీటి వనరులను కాపాడుకోవడం కీలకం!

- గనుల ప్రాంతాల్లో జల సంరక్షణపై ప్రత్యేక దృష్టి
- పీఎస్‌యులకు కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డి
- కిషన్ రెడ్డిని కలిసిన ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్

**న్యూఢిల్లీ, మహానాడు :**
జలవనరులను కాపాడుకున్నప్పుడే భవిష్యత్తులో నీటి కొరత నుంచి బయటపడేందుకు వీలుంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బొగ్గు, లిగ్నైట్ గనుల వద్ద జలవనరులను గుర్తించడం, వాటిని పర్యావరణ అనుకూలంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ.. గనుల పీఎస్ యులకోసం విధివిధానాలను (గ్రిడ్ లైన్స్ ఫర్ రిజువెనేషన్ ఆఫ్ ట్రెడిషనల్ వాటర్ బాడీస్ ఇన్ కోల్ అండ్ లిగ్నయింట్ మైనింగ్ రీజియన్స్) కేంద్రమంత్రి ఆవిష్కరించారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జిల్లా పరిపాలనాధి కారులు, గ్రామపంచాయతీల సమన్వయంతో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి సూచించారు. 2022లో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన.. 'మిషన్ అమృత్ సరోవర్' పథకానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సిఐఎల్, ఎన్ఎల్సీ వంటి పీఎస్ యుల సీఎస్సార్ యాక్టివిటీలో భాగంగా ఈ కార్యక్రమం జరగనుంది.

### జలమే జీవనం

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాటా డుతూ..'జలమే జీవనం. విలువైన ప్రకృతి వనరైన నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. గనుల నుంచి వచ్చేనీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా.. సవాళ్లను అవకాశాలుగా మార్చుకునేందుకు వీలుంది' అని అన్నారు. స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పించి.. వారి ద్వారా ఫ్లోటింగ్ రెస్టారెంట్ల నిర్వహణకు ప్రోత్సహించడం ద్వారా వారికి ఆర్థికంగా అవకాశం కల్పించినట్లు అవడంతోపాటుగా.. జల వనరుల సంరక్షణ జరుగుతుందన్నారు. ఫ్లోటింగ్ రెస్టారెంట్ల వల్ల స్థానికంగా పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతున్నారు.




గనుల నీటిని వివిధ రకాలుగా వినియోగించు కోవచ్చని, పారిశ్రామిక అవసరాలకు, భూగర్భజలాల వృద్ధికి, హైటెక్ పంటల ఉత్పత్తికి, చేపల ఉత్పత్తికి ఇలా.. చాలా రకాలుగా గనుల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. గనుల తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరమని, ఇందుకోసం బొగ్గు, లిగ్నైట్ గనుల ప్రభుత్వ రంగ సంస్థలు చొరవ తీసుకోవడాన్ని కిషన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే, బొగ్గు శాఖ కార్యదర్శి, అమృత్ లాల్ మీనా, శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



అనంతరం, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో.. పది వ్యూహాత్మకంగా కీలకమైన గనులకు వెస్టింగ్ ఆర్డర్స్‌ను కేంద్రమంత్రి అందజేశారు. ఈ పది గనుల ద్వారా దేశ విద్యుత్ భద్రత, పారిశ్రామికాభి వృద్ధికి బాటలు పడనున్నాయి. ఈ పది గనుల్లో దాదా పుగా 2395 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్నాయి. వీటి ద్వారా.. ఏడాదికి రూ.166.36 కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉండగా.. రూ.150 కోట్ల మూలధన పెట్టుబడులను ఈ గనులు ఆకర్శించనున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి లభించనుంది.

### పర్యావరణ పరిరక్షణకు కృషి

బొగ్గు ఉత్పత్తిని పెంచి.. దిగుమతులు తగ్గించే దిశగా కృషి చేయాలని బిడ్డర్లకు సూచించారు. బొగ్గు గనుల కోసం ఇచ్చిన భూమిని సమర్థవంతంగా నిర్వ హిస్తూనే..పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఇదే సమయంలో.. గనుల్లో భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కిషన్ రెడ్డి సూచించారు. అంతకుముందు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.. భారత్–ఆస్ట్రేలియాల మధ్య బొగ్గు, ఖనిజాలకు సంబంధించిన అంశాల మధ్య జరిగిన ఒప్పందాలు, రానున్న రోజుల్లో ఈ భాగస్వామ్యాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు పరస్పర సహకారం తదితర అంశాలపై చర్చించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024

## మధ్యాహ్న భోజన పథకానికి స్ఫూర్తి ప్రదాత నిత్యాన్నదాత డొక్కా సీతమ్మ పేరు

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు,మహానాడు:

గత ఐదేళ్లలో భ్రష్టుపట్టించిన విద్యావ్యవస్థను కూటమి ప్రభుత్వం సమూలంగా ప్రక్షాళన చేస్తుందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం నాడు మండలంలోని పొన్నవరం మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దుతామన్నారు. విద్యారంగంలో విశేష సేవలు అందించిన భరత మాత ముద్దుబిడ్డల పేర్లు పెట్టామన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఆయన స్ఫూర్తితో పథకాలకు కొత్త పేర్లు పెట్టినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు





## యూఏఈ నుండి భారీగా పెట్టుబడులు తీసుకొస్తాం!

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి
- రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి టిజి భరత్, యూఏఈ అంబాసడర్

విజయవాడ, మహానాడు :

యూఏఈ నుండి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. గురువారం విజయవాడలోని ఓ హోటల్‌లో ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో యూఏఈ – ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో యూఏఈ అంబాసడర్ అబ్దుల్ నాసిర్ జమాల్ అల్‌షాలీ, ఏపీతో పాటు దుబాయ్ వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులుపెట్టేందుకు ఉన్న అవకాశాలను మంత్రి టి.జి భరత్ వారితో చర్చించారు. యూఏఈ అంబాసడర్ అబ్దుల్ నాసిర్ జమాల్ అల్‌షాలీ మాట్లాడుతూ ఏపీలో పెట్టాలనుకున్న ప్రాజెక్టులు గత ఐదేళ్లలో పక్కకు వెళ్లాయన్నారు. మొదటగా ఈ ప్రాజెక్టుల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు.

అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో లులూతో పాటు పలు కంపెనీలు ఏపీ నుండి వెళ్లిపోయాయని చెప్పారు. తమ ప్రభుత్వంలో యూఏఈ నుండి భారీగా పెట్టుబడులు తీసుకొస్తామన్నారు. గతంలో యూఏఈ పెట్టుబడిదారులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించే దిశలో ముందుకు వెళతామన్నారు. అప్పుడే మరికొందరు ముందుకొచ్చి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తారని పేర్కొన్నారు.

నూతన పారిశ్రామిక విధానం తీసుకొచ్చి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తల్లో నమ్మకం కలిగిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. యూఏఈ వ్యాపార ప్రతినిధులు పలు ప్రజెంటేషన్లు ఇచ్చారని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

## రేవంత్ తాలిబన్ సంస్కృతికి వారసుడు

- మహిళా ఎమ్మెల్యే ఉసురు రేవంత్ రెడ్డికి తగులుతుంది
- రేవంత్ రెడ్డి పూటకో పార్టీ మారారు
- రేవంత్ రెడ్డి అపరిచితుడు
- ధరణిపై చర్చ పెట్టే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా?
- మాజీ మంత్రులు జి.జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద, డాక్టర్ కె.సంజయ్, మర్రి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ కృషి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అహంకారి,ఫ్యాక్షనిస్ట్,ఫ్యూడల్‌గా వ్యవహరిస్తున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి తాలిబన్ సంస్కృతికి వారసుడిగా ఉంది. మహిళలు అంటే రేవంత్రెడ్డికి గౌరవం లేదు. గతంలో రేవంత్ రెడ్డి డి.కె.అరుణపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి,మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి, మంత్రిగా పని చేసిన సునీతా లక్ష్మారెడ్డి పట్ల రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు జుగుప్సాకరం. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ మహిళా సమాజం అసహ్యించుకుంటోంది.



స్పీకర్ మాకు అవకాశం ఇవ్వాలని భావించినా సీఎం మాకు అవకాశం ఇవ్వవద్దని చెప్పారు. అసెంబ్లీలో నాలుగున్నర గంటలు మహిళా శాసనసభ్యులు నిలబడి ఉన్న స్పీకర్ అవకాశం ఇవ్వలేదు

మహిళా ఎమ్మెల్యే ఉసురు రేవంత్ రెడ్డికి తగులుతుంది. రేవంత్ రెడ్డికి తగిన శాస్తి జరుగుతుంది. రాజకీయాల్లో,పోరాట పతిమలో కేసీఆర్ కాలి గోటికి రేవంత్ రెడ్డి సరిపోడు. 2009 లో టిఆర్ఎస్ పార్టీతో పొత్తు వలనే రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయారు. రేవంత్ రెడ్డి పూటకో పార్టీ మారారు. రేవంత్ రెడ్డి అపరిచితుడు లాగా వ్యవహరిస్తున్నారు.

కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం అమరులు అయిన కుటుంబాలను కేసీఆర్ ఆదుకున్నారు. అసెంబ్లీలో దుశ్శాసనపర్వం నడుస్తోంది. భట్టి తనకు రేవంత్ రెడ్డిపై ఉన్న కోపాన్ని సబితా ఇంద్రారెడ్డిపై చూపించారు. సీఎం రేవంత్ రెడ్డి పోలీసులను సరిగా పని చేయనివ్వడం లేదు.

రాష్ట్రంలో జరుగుతున్న ఆకృత్యాల్లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రుల బంధువుల పాత్ర ఉంది. సబితా ఇంద్రారెడ్డిని చూసి వణుకుతున్న వీళ్లకు కేసీఆర్ అసెంబ్లీకి రావాలి అంట.సబితకు అసెంబ్లీలో రెండు నిమిషాలు అవకాశం ఇవ్వని వీళ్లకు కేసీఆర్ ఎందుకు? రేవంత్ రెడ్డి సీఎం అనే సోయి లేకుండా వ్యవహరిస్తున్నారు.

### రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నది

ప్రభుత్వం లక్షన్నర రుణమాఫీ చేస్తే 11 వేల కోట్లు కాలేదు. అదో రుణమాఫీనా? రైతులను దొంగలుగా రేవంత్ రెడ్డి చిత్రీకరిస్తున్నారు. లక్షల కోట్లు రుణాలు తీసుకున్న బ్యాంకు దొంగలు బీజేపీ,కాంగ్రెస్ పార్టీల్లో ఉన్నారు. ఎప్పుడు అసెంబ్లీకి రావాలో కేసీఆర్‌కు బాగా తెలుసు.

## ఎమ్మెల్యే రఘురామరాజుకు అపూర్వ అనుభూతి

- కోదాడ నుంచి అస్థికలతో వచ్చిన లాయర్
- నా తండ్రి మీ అభిమాని అంటూ అస్థికలు చూపిన కొడుకు
- చలించి అస్థికలకు నమస్కరించిన రాజు
- ఆ తర్వాతనే గోదావరిలో నిమజ్జనం చేసిన లాయర్
- ఈ రోజుల్లో... ఇలాంటి వారు కూడా ఉండడం అరుదే

ఉండి,మహానాడు:

పిలిచి భోజనం పెడితే మన నాశనాన్ని కోరుకుంటున్న వ్యక్తులు మన చుట్టూ తిరుగుతున్న ఈ రోజుల్లో, ముక్కు మొఖం తెలియని వ్యక్తి, ప్రత్యక్షంగా పరిచయం లేకుండానే మన బాధని తన బాధగా భావించడం అనేది అరుదైన విషయమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉండి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఒక సంఘటన గురించి ఆయన ప్రజలతో పంచుకున్నారు.

గత రెండు రోజులుగా కోదాడ పట్టణానికి చెందిన న్యాయవాది గోపికృష్ణ నాకు పలుమార్లు ఫోన్ చేశారు. నేను బిజీగా ఉన్న కారణంగా ఫోన్ ఎత్తలేదు. ఆయన మెసేజ్ చేసి అర్జెంటుగా మీతో మాట్లాడాలని కోరడంతో, నేను గోపికృష్ణ కు ఫోన్ చేశాను. మా తండ్రి మీకు పెద్ద అభిమాని సార్.. నా రచ్చబండ ప్రతిరోజు చూస్తారు. శనివారం చనిపోయారు. కార్యక్రమాలన్నీ పూర్తి చేశాను. ఎప్పుడు మిమ్మల్ని కలవాలని కోరుకునేవారు. ఇప్పుడు ఆయన చనిపోయినప్పటికీ, ఆయన అస్థికలను మీకు చూపిస్తే... మిమ్మల్ని కలిశారన్న మానసిక సంతృప్తి నాకు కలుగుతుందని విజ్ఞప్తి చేయగా, వెంటనే నేను





అంగీకరించాను.

గోపికృష్ణ చెప్పిన మాటలు విని నా కళ్ళు చెమ్మగిల్లాయి. గోపికృష్ణ తన తండ్రి అస్థికలను గోదావరిలో కలిపే ముందు నాకు చూపించగా, వారి తండ్రికి నమస్కారం చేస్తున్నానని భావనతో అస్తికలకు నమస్కారం చేశాను. ప్రపంచం ఇంకా ఉందంటే ఇటువంటి హృదయం ఉన్న మనుషులే కారణం. ఇది ఆనందించాల్సిన సమయం కాదు కానీ నాకు చిన్నగా ఆత్మ సంతృప్తి అనిపించింది. ఇంకా మనుషుల్లో మంచితనం మిగిలే ఉందన్న సంతృప్తి. నాకు ప్రత్యక్షంగా పరిచయం లేని వ్యక్తి, నా బాధను తన బాధగా భావించారనే తృప్తి కలిగింది.

తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను చీకొడుతున్న ఈ వ్యవస్థలో, ఒకరిని మరొకరు చంపుకొని మానవ సంబంధాలు మంటగలుపుతున్న ఈ సమాజంలో, ఈ సంఘటన నాకు అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించింది. నా జన్మ ధన్యమైంది అనే భావన కలిగింది. ఇటువంటి వారి ప్రేమానురాగాల కంటే మించిన గొప్ప పదవి ఏముంది? ఆనందించాల్సిన సమయం కాదు కానీ వెలకట్టలేని ఆప్యాయత దక్కినందుకు కొంత ఆశ్చర్యం. కొంత తృప్తి కలిగింది.

నా శ్రమ వృధా కాలేదు. పదవులను ఆశించి నేను పోరాడలేరు. ఉన్న పదవినే లెక్క చేయకుండా పోరాడాను. ఎంతోమంది రకరకాలుగా కామెంట్లు చేస్తూ నేనెటువంటి స్వార్థం లేకుండా చేసిన పోరాటాన్ని చులకనగా చేసే ప్రయత్నాన్ని చేశారు. నన్ను అర్థం చేసుకుని నా బాధను వారి బాధగా అనుభవించిన ఇంతగా అభిమానిస్తున్న జనం ఉన్నందుకు నాకు ఎంతో తృప్తిగా అనిపించిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## అభివృద్ధి లేనిదే సంక్షేమం లేదు

- ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు
- ఇచ్చిన మాట తప్పకుండా త్వరలోనే ప్రతి ఒక్క ఎన్నికల హామీ అమలుకు కృషి
- ఓటాన్ అకౌంటు బడ్జెట్‌లో వ్యవసాయ, జల వనరుల రంగానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం హర్షణీయం
- ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన 99 శాతం మందికి పెన్షన్ల పంపిణీ
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

ఉండి, మహానాడు:


అభివృద్ధి లేనిదే సంక్షేమం లేదని, త్వరితగతిన రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానిస్తున్నారు. మంచి ప్రణాళికలతో వస్తే సత్వరమే క్లియరెన్స్‌లు ఇస్తామని భరోసాను కల్పిస్తున్నారని ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చే విధంగా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి తగ్గ ఫలితం తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకాస్తా రుణం తీసుకోవాలంటే, ఉన్న రుణం ఎంతో తెలియాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన రుణం ఎంతో తెలియడం లేదన్నారు. బడ్జెట్లో అభివృద్ధిలో భాగంగా కొంతమేర పన్నులు పెరిగే అవకాశం ఉందన్న ఆయన, చెత్త మీద పన్ను వంటి చెత్త పన్నులను తీసివేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్నింటినీ సమన్వయంచేసుకుంటూ, అభివృద్ధితోపాటు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా సంక్షేమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టడం జరుగుతుందన్నారు. అంతలోనే ప్రతిపక్షాలు అనవసరమైన వ్యాఖ్యానాలు చేసి ప్రజల్లో చులకన కావద్దని రఘురామ కృష్ణంరాజు హితవు పలికారు.

గురువారం ఉండి నియోజకవర్గ కేంద్రంలో రఘురామకృష్ణంరాజు వివిధ అంశాలపై మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేరకు అన్ని హామీలను అమలు చేస్తారని, అందులో ఎటువంటి సందేహం అవసరం లేదన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో వ్యవసాయం, జల వనరులకు 13,308 కోట్ల రూపాయలను కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. జల వనరుల రంగంలో గతంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గత ఐదేళ్లలో సాగునీటి పారుదల రంగాన్ని వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఇటీవల వచ్చిన వరదలకు కొన్ని గేట్లను ఎత్తాల్సి ఉండగా, కొన్ని గేట్లను మూయాల్సి ఉండిందని, అయినా గేట్లు తెరుచుకోని దుస్థితి నెలకొందన్నారు. గత ఐదేళ్లలో గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గ పరిధిలో ముందుచూపుతో డ్రైన్లు, నీటి కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తో పాటు, పూడికతీత పనులు చేపట్టడం వల్ల వరద నీరు సజావుగా ముందుకు సాగి భారీగా నష్టం జరగలేదన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వ్యవసాయ, జలవనరుల రంగానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ అభినందించాలని కోరారు.

గత ప్రభుత్వ హయాంలో నాలుగు, నాలుగున్నర వరకు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని, చివరి సంవత్సరం అమ్మఒడిని కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. కానీ ఎన్టీఆర్ భరోసా కింద గత నెల 7,000 అందజేయడం జరిగిందని, ఈనెల 1వ తేదీనే అర్హులైన వారికి నాలుగు వేల రూపాయలు, పూర్తి అంగవైకల్యంతో బాధపడే వారికి 15 వేల రూపాయలు, పాక్షిక అంగవైకల్యం కలిగిన వారికి 7000 రూపాయలు గ్రామ సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.



ఉదయం నాలుగున్నర వరకే 96 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేయగా, సాయంత్రం వరకు 99% పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఆ ఒక్క శాతం కూడా అందుబాటులో లేని వారై ఉంటారన్నారు.

నారా చంద్రబాబు నాయుడు తనకున్న విశేష అనుభవంతో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులని వినియోగించుకుంటూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా గత నెల పింఛన్లను పంపిణీ చేసి చూపించారని, ఈ నెల కూడా అలాగే పింఛన్లను సజావుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉండి నియోజకవర్గ పరిధిలోని నాలుగు గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నేను కూడా పాల్గొన్నాను. ప్రజలు ప్రజా ప్రభుత్వ పాలనలో చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలకు ఎంత కేటాయించాలో తెలియాలంటే, మనకున్న అప్పులు ఎన్నో తెలియాల్సి ఉంది. ముందు అతి పెద్ద పథకాన్ని నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అలాగే మిగిలిన అన్ని పథకాలను కూడా గత ప్రభుత్వంలో మాదిరిగా నాలుగు, నాలుగున్నర సంవత్సరాల సమయం తీసుకోకుండా కొద్దికాలంలోనే ప్రారంభిస్తారన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మాటను తప్పే ప్రసక్తే లేదని, ప్రతి పథకాన్ని గడువు పెట్టుకుని గడువులోగా ప్రజలకు అందజేస్తారన్నారు. ఇంతలోనే ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇస్తానన్న పదిహేను వేల రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

### ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యక్తిగతంగా నేను స్వాగతిస్తున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థించారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరుకున్నట్లుగా ఎస్సీ వర్గీకరణకు ప్రధాని, మద్దతు ఇచ్చారని తెలిపారు.

సమాన అవకాశాల కోసం కల్పించిన రిజర్వేషన్లను దళితులలోని ఒక సామాజిక వర్గమే ఉపయోగించుకుని ముందుకు వెళ్ళింది. కృష్ణ మాదిగ సామాజిక వర్గం రిజర్వేషన్ ఫలాలను అందుకోలేకపోయింది. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు సమానంగా దక్కాలని దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడమే కాకుండా, రిజర్వేషన్లను అమలు చేసే బాధ్యత రాష్ట్రాలకు కట్టబెట్టింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్రాలకే కట్టబెట్టడం వెనుక కారణముంది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ల అమలు కోసమే సుప్రీం కోర్ట్ ఈ నిర్ణయం తీసుకుందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### ఉండిని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి

ఉండిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి నియోజకవర్గ పరిధిలో ప్రజల సహకారంతో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను కూడా మీరు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి విన్నాను. ఉండి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

### ఆక్రమించిన డ్రైన్లను పునరుద్ధరించాలి

ఆకివీడు గ్రామంలో కొన్ని డ్రైన్లను ఆక్రమించి వాటి నుంచి మురుగునీరు ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, మురుగునీరు సజావుగా వెళ్లేందుకు పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. డ్రైన్లలోనే మురుగునీరు ఒకే చోట నిలిచి ఉంటే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన ప్రజలు పడే ప్రమాదం లేకపోలేదని ఆయన హెచ్చరించారు. ఉండి నియోజకవర్గ పరిధిలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చాలాచోట్ల అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను చేపట్టడం జరుగుతుందని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు.

### డ్రైన్ల అభివృద్ధికి ప్రభుత్వం 200 కోట్ల నిధులు కేటాయింపు

ఉండి నియోజకవర్గ పరిధిలో తొలుత 10 డ్రైన్ల అభివృద్ధి పనులను ప్రారంభించి,వాటిని సమర్థవంతంగా పూర్తి చేశాం. దీనితో డ్రైన్ల ఆవశ్యకతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. ఉండి నియోజకవర్గంలో మిగిలిన పనులను ప్రభుత్వం చేపట్టనుంది. కాంట్రాక్టర్ ఇంకా పనులను ప్రారంభించలేదు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని మేజర్ డ్రైన్ల పనులను మనమే స్వచ్ఛందంగా పూర్తి చేశాం.

### ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు

ఎన్నికలకు ముందు ఉండి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలుకు చర్యలు తీసుకుంటానని రఘురామకృష్ణం రాజు తెలిపారు. డ్రైన్లలో మూడు నుంచి నాలుగు అడుగుల మేర పూడిక పేరుకుపోయిందని, త్వరలోనే డ్రైన్ల లో యంత్రాల సహకారంతో పూడిక తీయడం జరుగుతుందన్నారు. డ్రైన్ల గట్ల ఆక్రమించుకోవడం వల్ల యంత్రాలతో కూడిన వాహనాలు వచ్చి పోవడానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. డ్రైన్ల గట్లపై ఆక్రమణలన్నీ తొలగించి త్వరలోనే యంత్రాల సహకారంతో ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రజల సహకారంతో పూడిక తీయనున్నట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. గతంలో చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డ్రైన్ల పూడిక తీశారని, ఇప్పుడు మరొకసారి పూడిక తీస్తే చాలా కాలం పాటు ఇబ్బంది లేకుండా సజావుగా నీరు వెళ్తాయన్నారు. డ్రైన్లలో గుర్రపు డెక్క ఆకు తొలగింపుతో ప్రస్తుతానికి 25 శాతం నుంచి 30 శాతం మేర కు మీరు వేగంగా వెళ్తోందని, అడుగున పేరుకుపోయిన మట్టిని కూడా తొలగిస్తే నీరు సజావుగా వెళ్తుంది. జువ్వలపాలెం నుంచి కలవపూడి వరకు ఆరు నుంచి ఏడు కిలోమీటర్ల మేర ఈనెల తొమ్మిది, పదవ తేదీలలో డ్రైన్లలో పూడికతీత పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024

# హైదరాబాద్ 4.0 అభివృద్ధికి ప్రణాళికలు

- మరో నాలుగైదేళ్ళల్లో బ్యాగరి కంచె గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి అభివృద్ధి
- మరో ఏడాదిలోగా మాస్టర్ ప్లాన్ 2050 అందుబాటులోకి
- బిల్డర్స్ రాజకీయ నాయకులుగా మారితే, మేం వారిని ప్రత్యర్థులుగానే చూడాల్సి వస్తుంది
- వ్యాపారాలు మాత్రమే చేస్తే ప్రభుత్వం వారికి సహకరిస్తుంది
- రీ ఇమాజినింగ్ హైదరాబాద్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**బ్యాగరి కంచె,మహానాడు:**
పాలకులు, ప్రభుత్వాలు మారినా.. చారిత్రక హైదరాబాద్ నగర అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను కొనసాగించారు. అందుకే ప్రపంచంలోనే హైదరాబాద్ నగరానికి ఒక గుర్తింపు వచ్చింది. ఫార్మా రంగంలో హైదరాబాద్ దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది.

1965లో పాలకులు తీసుకున్న నిర్ణయాల ఫలితాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం. ఇప్పుడు మనం ఉన్న ప్రాంతం 25 ఏళ్ల క్రితం అటవీ ప్రాంతం. కానీ ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్నామా.. ఇంకెక్కడైనా ఉన్నామా అని అనిపిస్తుంది. హైదరాబాద్ 4.0 అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నాం. ఇవాళ స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసిన ప్రాంతం బ్యాగరి కంచె. ఆ పేరు పలకడానికి కొందరు ఇబ్బంది పడొచ్చు.

కానీ ఒకప్పుడు బంజారాహిల్స్‌ను కూడా అలాగే అనుకునేవారు. మరో నాలుగైదేళ్ళల్లో బ్యాగరి కంచె గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి అభివృద్ధి చేస్తాం. మూసీ రివర్ డెవలప్మెంట్ తో ఇక పెట్టుబడులంటే హైదరాబాద్ గుర్తొచ్చేలా




చేస్తాం. సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్ లతో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. మూసీలో కలుషితం లేని నీటి ప్రవాహం ఉండేలా అభివృద్ధి చేస్తాం. మరో ఏడాదిలోగా మాస్టర్ ప్లాన్ 2050 అందుబాటులోకి రాబోతుంది.

ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ఉంది. కొందరితో సిద్ధాంత పరంగా విభేదాలున్నా.. తెలంగాణ అభివృద్ధి విషయంలో మాకు ఎలాంటి విభేదాలు లేవు. బిల్డర్స్ రాజకీయ నాయకులుగా మారితే, మేం వారిని ప్రత్యర్థులుగానే చూడాల్సి వస్తుంది.వ్యాపారాలు మాత్రమే చేస్తే ప్రభుత్వం వారికి సహకరిస్తుంది.

# పార్కు అక్రమాల గుట్టు తేలుస్తాం..

- ప్రజల సొమ్ముతో వ్యక్తిగత లక్ష్యాలు దుర్మార్గం
- ప్రేమముంటే స్థలం కొని పార్కు ఏర్పాటుచేసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని వెనకుండి అంతా నడిపించారు
- పార్కు పేరు మార్పు, విగ్రహం ఏర్పాటులో అక్రమాలు బయటపెడతాం
- గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,మహానాడు:**
పార్కు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టే ప్రశక్తే లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో యర్రా నాగేశ్వరరావు పేరుతో పార్కు ఏర్పాటుపై వచ్చిన కథనాలపై మీడియాతో మాట్లాడారు. అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ పేరుతో పార్కు ఉండగా.. బలవంతంగా నాటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మి తన తండ్రి పేరు పెట్టుకోవడాన్ని ఆక్షేపించారు. నియోజకవర్గానికి అతను చేసిన సేవలేమీ లేకపోయినా, నాటి ఎమ్మెల్యే పేర్ని నాని, శ్రీ లక్ష్మి కలిసి పేరు మార్చేశారన్నారు. పైగా గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ నిధుల నుండి రూ.2 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన రూ.18 లక్షలు ఖర్చు చేయడం దుర్మార్గం అన్నారు. తండ్రి విగ్రహం పెట్టాలనే ఆలోచన ఉంటే సొంత ఖర్చుతో పెట్టుకోవాలని గతంలోనే చెప్పామని, కానీ ఏకపక్షంగా వ్యవహరించారన్నారు.

గతంలో మచిలీపట్నం పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వం పలు పార్కుల్ని అభివృద్ధి చేసింది. వాటిని తర్వాత వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం నీరుగార్చిందని మండిపడ్డారు. ఎంత నిర్లక్ష్యం చూపారంటే.. కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ బంగ్లాకు మధ్యన




ఉండే పార్కును పట్టించుకోకపోవడంతో గేటు కూలి ఒక పిల్లాడు చనిపోయే పరిస్థితికి కారణమయ్యారన్నారు.

అదే సమయంలో పంచాయతీరాజ్ పరిధిలో ఉండే పార్కుకు కొనకళ్ల గణపతిరావుపేరు పెట్టాలని భావించి, మున్సిపాలిటీలో తీర్మానం కూడా చేశాం.

కానీ తర్వాతి ప్రభుత్వం పట్టించుకోలేదు.పార్కు విషయంలో జరిగిన అక్రమాలన్నింటిపైనా విచారణ జరిపిస్తాం. ఎంత ఖర్చు చేశారో, ఎంత తిన్నారో మొత్తం బయటకు లాగుతాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అక్రమాల గుట్టు బయటపెడతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# సీఎంతో శభాష్ అనిపించుకున్న మల్బరీ రైతు

- మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతు
- ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సహం

**పుట్టపర్తి, మహానాడు :**
మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం మడకశిర మండలం గుండుమలలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన మల్బరీ సాగు చేస్తున్న షెడ్‌ను సందర్శించి రైతుతో మాట్లాడుతూ... మల్బరీ సాగులో మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.

## మల్బరీ సాగుతో లబ్ది

మల్బరీ రైతు జి.ఆర్.రంగనాథన్ సాగు చేస్తున్న పట్టు పురుగుల షెడ్‌ను సీఎం సందర్శించడం చెప్పలేనంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గత 15 సంవత్సరాల నుంచి మా కుటుంబం తన తండ్రి సాయంతో మల్బరీ సాగును జీవనోపాధిగా ఎంచుకొని



రెండున్నర ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నామని అన్నారు. 2022లో పట్టు పరిశ్రమ శాఖ ద్వారా 58X24 విస్తీర్ణంతో పట్టుపురుగుల పెంపకపు షెడ్డును నిర్మించుకొని పట్టుపురుగుల గుడ్ల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

మల్బరీ తోటను రెండు భాగాలుగా చేసుకొని 300 చొప్పున పట్టు గుడ్లు పెట్టుకొని 260 కేజీల వరకు పట్టు గుడ్లను పొదిగించి కేజీకి సుమారుగా 400 నుంచి 450 వరకు ధర పొంది ప్రతి పంటకు సుమారుగా 90 వేల వరకు ఆదాయం పొందుతున్నానని అన్నారు. ఈ మల్బరీ సాగుకు 30 వేల వరకు ఖర్చు పోను ప్రతి పంటకు 60 వేలు లాభం వస్తుందన్నారు. పట్టుపురుగుల గుడ్లను పెంచుతూ సంవత్సరానికి ఎనిమిది పంటలు పొందుతూ నాలుగు లక్షల ఎనభై వేల వరకు ఆదాయం లభిస్తుందన్నారు.

## ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సహం

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ద్వారా పట్టుపురుగుల షెడ్డు వరండా నిర్మాణం చేపట్టానని తెలిపారు. ఎంజీఎన్ఆర్ జీఎస్ పథకం ద్వారా షెడ్డుకు రాయితీ లభించిందన్నారు. అదేవిధంగా మల్బరీ తోట సాగు కోసం డ్రిప్ పైప్ లైన్స్ కూడా





రాయితీగా పొందానన్నారు. మల్బరీ సాగుకు అవసరమైన పట్టు గుడ్లు కేజీకి 50 రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ అందించిందని తెలిపారు. పట్టుపురుగులు పెంచే గది శుభ్రం చేయుటకు క్రిమిసంహారక మందులకు సైతం ప్రభుత్వం రాయితీ ఇచ్చి సహకరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. పట్టురీలర్స్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి గత మూడు సంవత్సరాలగా నిలిచిపోయిన పట్టు దారంపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రి సవితమ్మ,హిందూపూర్ ఎంపీ బి.కే పార్థసారథి,మడకశిర ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, గుండుమల మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి,జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డిఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- పెన్షన్లు స్వయంగా పంపిణీ చేసిన సీఎం
- గుండుమలలో పెన్షన్ దారుల పరవశం
- సీఎంతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడిన ప్రజలు

**మడకశిర (గుండుమల), మహానాడు :**
సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మడకశిర మండలంలోని గుండుమలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథక నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల కుటుంబ ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు.

ముఖ్యమంత్రిగా తొలిసారి శ్రీ సత్యసాయి జిల్లాకు వచ్చిన నారా చంద్రబాబు నాయుడుకు గుండుమలలో కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ముందుగా గుండుమలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా ఓబులమ్మకు వితంతు పెన్షన్, పులమాసి రామన్నకు వృద్ధాప్య పెన్షన్ ను స్వయంగా సీఎం వారికి అందజేశారు.

## పెన్షన్ సాయంతో.. సంతోషంగా ఉన్నాం: ఓబులమ్మ

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుకతో.. మా కుటుంబం సంతోషంగా ఉంది. అవ్వ తాతలపై ఉన్న ప్రేమతో 4వేలు పింఛన్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉంది.పెన్షన్‌తో పాటు.. మా కుటుంబం ఇతర పథకాల ద్వారా కూడా లబ్ది పొందుతున్నాము. ఏ చీకు చింత లేకుండా జీవిస్తున్నాం. టీడీపీ ప్రభుత్వంలో.. సుభిక్షంగా ఉంటామన్న నమ్మకం ఏర్పడింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వమే కొనసాగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాం.

## ఇల్లు మంజూరు చేయండయ్యా..!

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓబులమ్మ భర్త పది సంవత్సరాల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించారు. ఓబులమ్మకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరంతా వివాహమై విడివిడిగా నివసిస్తున్నారు. .ఆమె ఇద్దరు కుమారులు కోడలు బెంగళూరులోని ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో సహాయకులుగా పనిచేస్తున్నారు. ఆమె వ్యవసాయ కూలీగా పనిచేస్తూ, చుట్టుపక్కల ఇళ్లలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఉంది. ఆమె ప్రధానంగా ప్రభుత్వ మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ 4000 రూపాయలు అందుకోవడం ద్వారా జీవనం సాగిస్తోంది. 25 ఏళ్ల క్రితం సొంతంగా నిర్మించిన పాత ఇల్లు కూడా రూఫ్ దెబ్బతింది. పుట్టిన ఈ గ్రామంలో తన పిల్లలకు వ్యక్తిగత ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

## 4 వేలు పెన్షన్ చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: పులమాసి రామన్న

జులై నుంచి రూ.4,000 పెన్షన్ మొత్తాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పెన్షన్ మూడు వేల నుంచి నాలుగు వేలకు పెంచిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం. ఎవరూ పట్టించుకోని మాలాంటి వృద్ధులకు ఈ పింఛన్ ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో నెలనెలా పింఛన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూ. పడిగాపులు కాసే వాళ్ళం. ఇప్పుడు సాక్షాత్తు ముఖ్యమంత్రి మా ఇంటికే వచ్చి పెన్షన్ డబ్బులిస్తుంటే చంద్రన్న పండుగులా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## మా పిల్లలకు ఉపాధి కల్పించండయ్యా..!

వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన 70 సంవత్సరాలు వయసు కలిగిన పులమాసి రామన్న వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఒక కూతురు ఉన్నారు. ముగ్గురికి వివాహమై విడివిడిగా నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు మారుతి ఎంఏ, బీఈడీ పూర్తి చేసి వాటర్ వర్క్స్ విభాగంలో దినసరి కూలిగా పనిచేస్తున్నాడు. అలాగే ఆయన భార్య కామాక్షి బీఎస్సీ బీఈడీ చదివి ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. రెండో కుమారుడు ఏడవ తరగతి వరకు చదివి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయన భార్య పూల వ్యాపారం చేస్తూ రోజుకి 30 రూపాయలు సంపాదిస్తోంది. వీరి కుటుంబం క్రమం





తప్పకుండా సత్సంగ్ భజన కార్యక్రమాలు చేస్తున్నారు. రామున్నకు జీవనోపాధికి ప్రధాన వనరు ప్రభుత్వం నుంచి ప్రతి నెలా అందుకుంటున్న వృద్ధాప్య ఫించన్ మాత్రమే. రామన్న స్వగ్రామంలో తన పిల్లలకు వ్యక్తిగత ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించడంతోపాటు బీఎస్సీ బీఈడీ చేసిన తన



పెద్ద కుమారుడు, భార్యకు ఉపాధి కల్పించాలని కోరారు.

## సీఎం స్పందన

పెన్షన్‌దారుల కష్టాలు విన్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రామన్నకు భూమితో పాట, వారి బిడ్డలకు ఉపాధి కూడా కల్పిస్తామని, ఓబులమ్మకు ఇల్లు కూడా కట్టించి ఇస్తామన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## సీఎంతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడిన ప్రజలు

అంతకుముందు గురువారం నంద్యాల జిల్లా పర్యటన ముగించుకొని శ్రీశైలం సున్నిపెంట నుంచి హెలికాప్టర్ లో బయలు దేరి మధ్యాహ్నం 3.45 గం..గుండుమల ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల హెలిపాడ్ చేరుకున్నారు.అక్కడ నుంచి రోడ్డు మార్గాన గుండుమల గ్రామానికి చేరుకున్నారు. 4.05 గంటలకు గుండుమలలోని ఓబులమ్మ ఇంటి వద్ద కు చేరుకొని వితంతు పింఛను పంపిణి చేశారు. తదనంతరం పులమాసి రామన్న ఇంటికి వద్దకు చేరుకొని వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం మల్బరి ప్లాంటేషన్ షెడ్ ను సందర్శించి పట్టు రైతుతో మాట్లాడారు.

అనంతరం గుండుమలలో వడి సలమ్మ, కరియమ్మ దేవి దేవాలయాలను సందర్శించారు. గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండుమల గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. అనంతరం గుండుమల నుంచి బయలు దేరి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,హిందూపూర్ ఎంపీ బి.కే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,గుండుమల మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి,జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డిఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024

# రాహుల్ బతుకు సికింద్రాబాద్ స్టేషన్ చేస్తారా?

- సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని పార్టీలు మారారు?
- సీఎం అక్కలు అక్కలు అంటూనే పంగ నామాలు పెడుతున్నారు
- మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సునీత లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి

హైదరాబాద్,మహానాడు:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుంచి ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అని ఊదర గొడుతున్నారు. మహిళలకు ఇచ్చిన హామీలే కాంగ్రెస్ ను అధికారం లోకి తెచ్చాయి. మహిళలు రాష్ట్రంలో భయం తో బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళల పై అత్యాచారాలు పెరిగి పోతున్నాయి. ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నేను ప్రస్తావించా.

అసెంబ్లీ లో మహిళలకు మైక్ ఇవ్వడానికి ఈ సీఎం రేవంత్ రెడ్డి భయపడు తున్నారు. మేము నాలుగున్నర గంటలు అసెంబ్లీ లో నిలబడితే సీఎం అధికార పక్షం వాళ్ళు రాక్షసానందం పొందు తున్నారు. ఆడబిడ్డలు నిలబడితే వాళ్ళు ఆనంది స్తున్నారు. వై ఎస్ ,చంద్ర బాబు, కేసీఆర్‌లను సీఎంలుగా చూశాము. వాళ్ళ మహిళలు ఇన్ని గంటలు నిలబడితే స్పందించేవారు.

ఎస్సీ వర్గీకరణ పై కోవా లక్ష్మి మాట్లాడాలి అనుకుంటే ఆమె కు కూడా మైక్ ఇవ్వలేదు. మహిళల పై అత్యాచారాలు జరుగుతుంటే కనీస స్పందన లేదు. గతం లో ఇలా ఎపుడూ లేదు. స్పీకర్ కూడా మా వినతిని పట్టించుకోలేదు. అంబేద్కర్ దళితుల గురించే కాదు మహిళలకు ఇవ్వాల్సిన గౌరవం గురించీ కూడా చెప్పారు. దాన్ని కనీసం పాటించలేదు.

మా పేరు తీసుకున్నపుడు మేము వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు. భట్టి సీఎం పదవి కోసం కొట్లాడాల్సింది పోయి సీ ఎల్పి పదవి మా వల్ల పోయింది అంటున్నారు. అసెంబ్లీలొ ఇపుడున్న వాళ్లలో ఎంతమంది పార్టీలు మారలేదు.

సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని పార్టీలు మారారు? ఈ రోజు కూడా సీఎం రేవంత్ మమ్మల్ని మళ్ళీ నిందించారు. సభలో లేని ఎమ్మెల్సీ కవిత పేరు ను సీఎం తీసుకోవడం ఎంత వరకు కరెక్టు?

ఆడబిడ్డలను అవమానించడమే ఈ సీఎం కు నిత్యకృత్యంగా మారింది. సీఎం పదవి కున్న గౌరవాన్ని రేవంత్ కాపాడుకుంటే మంచిది. రాహుల్ గాంధీ రేవంత్ ను నమ్ముకున్నారు . ఆయన బతుకు సికింద్రాబాద్ స్టేషన్ చేస్తారా ? సభలో పురుష ఎమ్మెల్యేలు నిలబడితే అధికార పక్షం తీరు ఇలానే ఉంటుందా ?

మహిళల పై అత్యాచారాల గురించి రేపు సభ లో లేవనెత్తుతాం .మాకు రేపు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలి.



మా గురించి మేము మాట్లాడుకోము .మహిళల పై జరుగుతున్న ఆఘాయిత్యాల పై ప్రభుత్వం సమాధానం గురించి పట్టు బడుతాం. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలి.

నేను రేవంత్ ను నడిబజార్ లో నిలబెట్టలేదు ,రాజ్ భవన్ లో కూర్చో బెట్టాను. ఆనవసర విషయాలు మాట్లాడితే రేవంత్ కు మంచిది కాదు. చేవెళ్ల చెల్లెమ్మా అని నన్ను వై ఎస్ పిలిచారు. కాంగ్రెస్ కాదు. పీసీసీ అధ్యక్షులు కూడా పార్టీ మారారు. మమ్మల్నే భట్టి టార్గెట్ చేయడం ఎందుకు ? సీఎం అక్కలు అక్కలు అంటూనే పంగ నామాలు పెడుతున్నారు. మాకు సీఎం క్షమాపణ ముఖ్యం కాదు . మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పై ప్రభుత్వ స్పందనే ముఖ్యం.


## పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజీకి
# 7,434 క్యూసెక్కుల నీరు

- పుష్కలంగా సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారుల కృషి
- మునేరు, కట్టలేరు, వైరా వాగుల ద్వారా మరో 9,500 క్యూసెక్కులు
- బ్యారేజ్ నుంచి కాలువలకు 14,963 క్యూసెక్కులు
- కేఈబీ కెనాల్ ప్రధాన పంట కాలువకు 1,600 క్యూసెక్కుల నీరు విడుదల
- సామర్థ్యం మేరకు నీరు అందుబాటులోకి రావటంతో కేఈబీలో అడ్డంకులు తొలగిస్తున్న అధికారులు
- సాగునీటి సక్రమ వినియోగం ధ్యేయంగా కేఈబీ పనులు వేగవంతం

విజయవాడ,మహానాడు:

రైతులకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా వినియోగంలోకి తెచ్చిన పట్టిసీమలో 21 పంపుల ద్వారా 7,434 క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజ్ వద్దకు చేరుతోంది. దీనికి మునేరు, కట్టలేరు, వైరా వాగులు పొంగి పొర్లటంతో మొత్తం బ్యారేజ్ ఇన్ ఫ్లో 16వేల క్యూసెక్కులుగా నమోదువుతోంది.

తద్వారా అధికారులు బ్యారేజ్ వద్ద నుంచి కాలువలకు 14,963 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో కేఈబీ కెనాల్ ప్రధాన పంట కాలువకు 1,600 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. ఈ నేపథ్యంలో కేఈబీ కెనాల్ ప్రధాన పంట కాలువ సామర్థ్యమునకు తగిన స్థాయిలో నీరు అందుబాటులో ఉండటంతో ఇరిగేషన్ శాఖ అధికారులు





కేఈబీ కెనాల్ ప్రధాన పంట కాలువలో అడ్డంకులు, తూటి కాడ, గుర్రపుడెక్క తొలగించే పనులు చేపట్టారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవనిగడ్డ సబ్ డివిజన్ డీఈఈ రావెళ్ల రవికిరణ్ పర్యవేక్షణలో పనులు వేగవంతం చేశారు. వల్లూరుపాలెం, గుర్విందపల్లి, నిమ్మగడ్డ లాకుల వద్ద లాక్ ఛాంబర్లకు మరమ్మత్తులు చేయించటంతో పాటు, పంట కాలువ గట్ల గండ్లు పూడ్చివేయించారు. కాలువలో పూడిక తీయించి నీటి ప్రవాహం సక్రమంగా సాగేందుకు అనువుగా పనులు ముమ్మరం చేశారు.

# పేదల దీవెనలు అందుకుంటున్న చంద్రబాబు

- లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కలెక్టర్ సృజన

విజయవాడ,మహానాడు:

ఫించన్ల సొమ్మును లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి అందచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల దీవెనలను అందుకుంటున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ కృష్ణా నగర్ 57వ సచివాలయం పరిధిలో ఫించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ జి. సృజనతో కలిసి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గురువారం ఉదయం ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పింఛన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో నెలలో ఫించను దారుల ఇళ్ళకు వెళ్ళి ఫించను అందచేస్తున్నామన్నారు. మూడున్నర గంటల వ్యవధిలోనే 85 శాతం ఫించన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేశామన్నారు.

జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సచివాలయం ఉ ద్యోగులతో ఫించన్ల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే 85 శాంతం ఫించన్ల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. మధ్యాహ్నం నాటిని ఫించన్ల పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు.



ప్రతి ఒక్క లబ్ధిదారుడి ఇంటికి వెళ్ళి తలుపుకొట్టి ఫించన్లు అందచేస్తున్నామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు కలిసి ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి మాటగా చెప్పి పింఛను నగదును అందచేస్తున్నారని అన్నారు. జిల్లాలో 2,34,143 మంది పెన్షన్ దారులకు దాదాపు రూ.99 కోట్ల మేర పంపిణీచేయడం జరిగిందన్నారు

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, డి.ఆర్.డి.ఏ పీడీ కె.శ్రీనివాసరావు, గద్దె ప్రసాద్, రామాయనపు కోటి, అడపా నాగేంద్ర, వీరంకి డాంగే కుమారి, పేరేపి ఈశ్వర్, కుమ్మరి సాంబశివరావు, చిట్టా నిర్మల, మానస, బోస్, ఋషి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని నెం.1 స్టేట్‌గా తీర్చిదిద్దుతాం...

- నీళ్లతో సంపద సృష్టి తద్వారా పేదరిక నిర్మూలన
- పేదరిక నిర్మూలన నా జీవితాశయం
- అభివృద్ధి.. సంక్షేమం.. ఆదాయం పెంచుతాం
- శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా తయారుచేస్తా
- సామాజిక న్యాయం కూటమి ప్రభుత్వ సిద్ధాంతం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

శ్రీశైలం, మహానాడు :


రాబోయే రోజుల్లో ఏపీని నెం.1 స్టేట్‌గా తీర్చిదిద్దుతాం... నీళ్లుంటే సంపద సృష్టించవచ్చు. సంపద వల్ల ప్రభుత్వానికి ఆదాయం.. తద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాల జిల్లా సున్నిపెంటలో నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...

నేను ఇక్కడికి మీలో ఒక బాధ్యత చెప్పడానికి వచ్చాను. ఆ బాధ్యత కూడా నీరు, సంపద. నీళ్లుంటే సంపద సృష్టిస్తాం, నీళు లేకపోతే ఎడారిగా ఉంటుంది. తిండి లేకపోయినా ఉంటాం కానీ నీరు లేకుండా ఉండలేం. నీరు సంపద సృష్టిస్తుంది. సంపద వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. తద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుంది. జీరో పావర్టీ అన్నాను. పేదరికంలేని సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఒకపక్క సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వాలి, ఇంకోపక్క అభివృద్ధి చేయాలి, మా తమ్ముళ్లకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఆ ఉద్యోగాలు కూడా మామూలు కాకుండా నైపుణ్యాన్ని కూడా నేర్పించాలని స్కిల్ డెవలప్‌మెంట్ కోసం స్కిల్ సెన్సస్ పెట్టాం.

## న్యూయార్క్‌లో పనిచేసే శక్తిని ఇవ్వాలనేది నా అభిమతం

శ్రీశైలంలో ఉండే పిల్లలు అమెరికాలో ఉండే న్యూయార్క్ లో పనిచేసే శక్తిని మీకు ఇవ్వాలనేది నా అభిమతం. ఇప్పటికే 25 ఏళ్ల క్రిందట చేసిన పనులు మీరు చూశారు. హైదరాబాద్ నగరాన్ని మీరు చూశారు. ప్రపంచమంతా ఐటీ ప్రొఫెషన్స్ ను మీరు చూశారు. కానీ అప్పుడప్పుడు మీరు ఏం ఆలోచిస్తారంటే అన్ని పనులు అవుతా ఉంటే ఈసారి ఇంకొకడు వస్తున్నాడు కొత్త బిచ్చగాడు ఏదో చేస్తారని ఓట్లు వేసేస్తున్నారు. వాళ్లు వచ్చి అడవి పందుల మాదిరి మొత్తం చెడగొట్టి పోయారు. సర్వనాశనం చేసి వెళ్లారు.. భ్రష్టుపట్టించి వెళ్లారు.. విధ్వంసం చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు అవన్నీ చేయాలంటే నాకొక ఐదు



పదేళ్లు పట్టేలా ఉంది. కానీ నాకొక సంకల్పం ఉంది. మా కూటమిని మీరు చూస్తే.. నేను గానీ, పవన్ కళ్యాణ్ గానీ, నరేంద్ర మోదీ గానీ అందరం కూడా ఒక ధృడ సంకల్పంతో ఉన్నాం. మీకు ఏమాత్రం అనుమానం వద్దు. పరిగెత్తిస్తాం.. మళ్లీ రాబోయే రోజుల్లో నెం.1 స్టేట్‌గా తయారుచేసే బాధ్యత మాది అని మీకు హామీ ఇస్తున్నా.

## సామాజిక న్యాయం మా పార్టీ సిద్ధాంతం

ఇక్కడికి వచ్చినప్పుడు.. ఈరోజే ఒక వార్త వచ్చిందని మీరు గుర్తుపెట్టుకోవాలి. సుప్రీంకోర్టు ఏదైతే ఉందో.. షెడ్యూల్ కులాల కోసం ఎ,బి,సి,డి కేటగిరైజేషన్ సబబు అని ఒక నిర్ణయం చేశారు. నేను ఈరోజు చెప్పడం కాదు. సామాజిక న్యాయం మా పార్టీ సిద్ధాంతం. ఒకరికి కాదు అందరికీ న్యాయం జరగాలి. అందుకే 1996-97లో రామచంద్రరావు కమిషన్ వేసి ఆర్థిక పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన తర్వాత ఎ,బి,సి,డి కేటగిరైజేషన్ నేనే తీసుకొచ్చా. తర్వాత అది డిఫరెంట్ కోర్టుల్లో ఛాలెంజ్ కావడంతో ఇప్పటివరకు అనేక విధాలుగా ముందుకుపోయి ఈరోజు దాన్ని ఏడుగురు జడ్జిల బెంచ్ ధృవీకరించారు. దాన్ని కూడా ఆమోదించారు.

## నేను మీ అందరివాడిని..

జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి, ప్రతి మతానికి, ప్రతి వర్గానికీ న్యాయం చేయడం మా పార్టీ సిద్ధాంతం. జరిగిన ఎన్నికల్లో సీట్లు కూడా.. శబరిని ఇక్కడ ఎంపీగా ఇస్తే పక్కన ఎంపీగా నాగరాజు ఒక కురుబ కమ్యూనిటీకి సంబంధించిన వ్యక్తికి ఇచ్చాం. అనంతపురంలో ఒక బోయ వాల్మీకి కమ్యూనిటీకి ఎంపీ ఇచ్చాం. నంద్యాలలో ఫరూక్ కు ఆరోజు ఎమ్మెల్యేగా ఇచ్చాం, ఈరోజు మంత్రిగా చేశాం. కర్నూలులో టీజీ భరత్ ను ఒక వైశ్య కులం నుంచి ఎమ్మెల్యేగా ఇచ్చి మంత్రిని చేశాం. సామాజిక న్యాయం జరగాలి. అన్ని వర్గాలకు న్యాయం జరగాలి. ఈ ప్రభుత్వం అందరిది. నేను మీ అందరివాడిగా ఉంటాను శాశ్వతంగా అదే చేస్తాను. ఎక్కడ పేదవాడు ఉంటే అక్కడ ఉంటాను, అందుకే జీరో పావర్టీ అన్నాను.

## పేదరిక నిర్మూలన నా జీవితాశయం

మీ గ్రామంలో పేదవాళ్లు ఉంటే వాళ్లను పైకి తీసుకొచ్చే బాధ్యత పైకొచ్చినవాళ్లు తీసుకోవాలి. నేను ఒక ఫార్ములా మాట్లాడాను. పీ-3 (పబ్లిక్, ప్రైవేట్ పార్ట్ నర్ షిప్) మోడల్లో హైదరాబాద్ బాగుపడింది. హైదరాబాద్ లో రోడ్లు కానీ, టెలికమ్యూనికేషన్ కానీ, కరెంట్ కానీ ఇవన్నీ కూడా వచ్చాయంటే ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో వచ్చాయి. ఇప్పుడు నేను మాట్లాడేది ఎవరైతే బాగుపడ్డారో సమాజంలో వాళ్ల బాధ్యత పేదవాళ్లను పైకి తీసుకురావడం. పైనుండే పదిమంది కింద ఉండే 25 మందికి చేయూత ఇవ్వగలిగితే పేదరిక నిర్మూలన అసాధ్యం కాదు. అదే నా జీవితాశయం, నా సంకల్పం. తప్పకుండా ఈరోజు మల్లన్న సాక్షిగా చెబుతున్నా ఇది సాధించి తీరుతామని మీ అందరికీ హామీ ఇస్తున్నా.

ఈ రోజు రూ.33 వేల కోట్లు ఖర్చు పెట్టి పింఛన్లు ఇస్తున్నాం. నేను ఒకటే హామీ ఇస్తున్నా. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ మనది. ఆ సంపద పేదవాళ్లకు పంచడం తెలిసిన పార్టీ మనది.. మొన్నటివరకు పరిపాలించిన పార్టీ దోచుకోవడం తెలిసిన పార్టీ. దాచుకోవడం, దోచుకోవడం, వ్యవస్థలను విధ్వంసం చేయడం, నిద్రలేస్తే అబద్ధాలు చెప్పడం. రెండు నెలలు కాలేదు నేను వచ్చి.. ఇప్పటికే నేను ఏమీ చేయలేదని మాట్లాడుతున్నారు. నేను ఏం చేశానో, చేయలేదో ఈ ప్రజలే సాక్ష్యమని విజ్ఞప్తి చేస్తున్నా. ఒక పక్క అభివృద్ధి చేస్తా, ఒక పక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తా, ఇంకోపక్క ఆదాయం పెంచుతా. పెంచిన ఆదాయం ఈ పేదవాళ్లకు పంచే బాధ్యత నాది అని హామీ ఇస్తున్నా.

## నీటితో సంపద సృష్టించే మార్గాలు

నా జీవితంలో ఏదైతే ఒక ఆశయం.. ఒక్కసారి రిజర్వాయర్‌లోకి మంచి వర్షాలు పడితే ఐదేళ్లు కరువు లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఆరోజు ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టాం. మైక్రో ఇరిగేషన్ తీసుకొచ్చాను, డ్రిప్ ఇరిగేషన్ తీసుకొచ్చాను అనేక విధాలుగా ముందుకుపోయాం. కానీ వీళ్లు వచ్చిన తర్వాత అన్నీ ఆపేశారు. ఈరోజు వర్షాలు బ్రహ్మాండంగా పడ్డాయ్, దేవుడు కరుణించాడు. చాలా సంతోషం అదే సమయంలో నేను ఆలోచించేది అన్ని రిజర్వాయర్లలో నీళ్లు పెట్టి ఆ నీళ్లు కూడా పొదుపుగా వాడుకుని అక్కడ నుంచి మీకు సంపద సృష్టించే మార్గాలు, ఆదాయం పెంచే మార్గాలు ఎన్ని ఉన్నాయో అన్ని కూడా నేర్పించే బాధ్యత నాది, మాది.

మీరు కూడా పూర్తిగా అనుసంధానమైతే మనకు మంచి జరుగుతుంది. రాష్ట్రానికి మంచి జరుగుతుంది. దీనికి పూర్తిగా ముందుకు రావాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటు న్నాను.

## శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా చేస్తా!

మళ్లీ మళ్లీ వస్తా, ఈ శ్రీశైలాన్ని ఒక దివ్యక్షేత్రంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటాం. ఇదొక పవిత్రమైన పుణ్యభూమి, ఇక్కడికి దేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాంటప్పుడు దీన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలో చేయడం ఇప్పుడే మన రాజశేఖర్ రెడ్డి చెప్పినట్టు ఇక్కడ సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం, శబరి చెప్పినట్టు నేషనల్ హైవే సిద్ధేశ్వరం దగ్గర ఐకానిక్ బ్రిడ్జ్ కాకుండా దానికి నీళ్లన్నీ పెట్టడానికి ఏం చేయాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో చర్చించి ఐకానిక్ బ్రిడ్జ్ కాకుండా రిజర్వాయర్‌గా తయారు చేయడానికి ఏం చేయాలో చేస్తాం.

దానికి కూడా శ్రీకారం చుడతాం" అంటూ సీఎం చంద్రబాబు తన ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024



తాడేపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను క్యాంప్ ఆఫీస్‌లో కలిసిన గ్రేటర్ విశాఖ వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు. ఈ భేటీలో పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, విశాఖ మేయర్ గొలగాని వెంకట హరికుమారి, పార్టీ నాయకులు తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, కోలా గురువులు, కేకే రాజు, పలువురు ఇతర నేతలు.



# సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు

- రూ. 150లకి కందిపప్పు స్టీమ్ బియ్యం 48లుకి, పచ్చి బియ్యం 47
- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు కార్పొరేషన్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి, కమిషనర్

నెల్లూరు,మహానాడు:

రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాలలో... సరసమైన ధరల్లోనే నాణ్యమైన సరుకులను ప్రభుత్వం విక్రయిస్తుందని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో...పౌర సరఫరా శాఖాధికారి వెంకట రమణ ఆధ్వర్యంలో కమిషనర్ సూర్యతేజతో కలిసి...ఆయన సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు...అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రూ. 150లకి కందిపప్పు, స్టీమ్ బియ్యం 48లకి, పచ్చి బియ్యం 47 చొప్పున ప్రజలకి విక్రయిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం

జగ్గంపేట,మహానాడు:

గోకవరం మండలం గోకవరం నుండి తంటికొండ దేవస్థానం కొండపైకి3 కోట్ల 75 లక్షల రూపాయలతో రోడ్డు శంకుస్థాపన చేసేందుకు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌తో కలిసి జగ్గంపేట విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మహిళా కమిటీ





కండువాలతో సత్కరించి స్వాగతం పలికారు. జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ ఇంటి వద్ద భోజనం చేసి టిడిపి శ్రేణులతో కలిసి గోకవరం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, మారిశెట్టి భద్రం, తోట గాంధీ, చదరం చంటిబాబు, అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను, అల్లు విజయకుమార్, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచె తాతాజీ, దాపర్తి సీతారామయ్య, సూరిశెట్టి వెంకట శివ, భూసాల బాబురావు, యల్లమిల్లి సీఎం మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, మహిళా శక్తి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో పింఛన్లు పంపిణీ చేశాం...

- దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మహానాడు:

గత ప్రభుత్వ హయంలో పెంచిన 1000 రూపాయలు మొత్తాన్ని 5 సంవత్సరాలు విడతల వారీగా అందిస్తే, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తొలి నెలలోనే 1000 రూపాయలు పెంచి ఇవ్వడమే కాకుండా, గడచిన 3 నెలలకు కూడా కలిపి 7000 రూపాయలు ఇచ్చిన ఘనత చంద్రబాబు కు దక్కుతుందని తెలుగుదేశంపార్టీ దర్శి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు గురువారం అన్నారు. వాలంటీర్లు లేకుంటే పింఛన్లు పంపిణీ చేయలేక జగన్ చేతులెత్తేశాడని మండిపడ్డారు. వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించుకుని నా భూతో నా భవిషత్ అనేలా ఉదయం 10 గంటలకే 95% పింఛన్ల పంపిణీ చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఇచ్చిన 2000 పెన్షన్ దగ్గర నుంచి పెంచుకుంటూ పోతానని 250 చొప్పున 5 సంవత్సరాలుకి వెయ్యి రూపాయలు పెంచాడని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే పెరిగిన 4000 పెన్షన్‌ను అమలు చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి వాళ్ల నాయకులు రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాల్సిన అవ



సరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత మాత్రమూ అనుకూలంగా లేకపోయినప్పటికీ, చిత్తశుద్ధితో సంక్షేమాన్ని అమలు పరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకమైన ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.

చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రజలు బ్రహ్మాండమైన మాండేటరీ ఇచ్చారన్నారు. దేశంలోనే ఎప్పుడు లేనటువంటి విధంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక ఛాన్స్ అంటే అధికారం ఇచ్చారు ఆ అరాచకాన్ని చూసిన తర్వాత చంద్రబాబు నాయుడు కావాలని రాష్ట్ర ప్రజలు ఏమీ ఆశించకుండా ఓట్లు వేసి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చారనరు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ఓమ్ము కానీ ఇవ్వకుండా రాష్ట్రంలో ఉన్న రాక్షసులను బంగాళాఖాతంలో తొక్కేసి మీకు మంచి పాలనా అందించేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా నాయకులు ఎవరో, ప్రగల్భాలు పలికే నాయకులు ఎవరో ప్రజలే గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తోందని, అరాచక నాయకులను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. దర్శి నియోజకవర్గంలో దాదాపు 98%కు పైగా సాయంత్రం ఐదు గంటలకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తయిందని ఇందుకు సహకరించిన అధికార యంత్రాంగానికి సిబ్బందికి డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ పెన్షన్ల పంపిణీ పండుగలో పాల్గొన్న తెలుగుదేశం – జనసేన – బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఆమె అభినందనలు తెలిపారు.

# మాదిగల పోరాట విజయానికి బ్రాహ్మణ అభినందనలు

మంగళగిరి,మహానాడు

గుంటూరు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు ఆ రుగురు ధర్మాసనం ఇచ్చిన తీర్పును బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ స్వాగతించారు.

ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాదిగలు గత 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ప్రజా పోరాటాలు, ఉద్యమాలు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టారని, దానికోసం ఆయన ఎన్నో కష్టనష్టాలు భరించారని, ఎంతోమంది ఉద్యమకారులు ఉద్యమాల్లో చనిపోయారని, వీరందరి త్యాగాల ఫలితమే నేడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజల పక్షాన న్యాయం చేయటంలో న్యాయస్థానాలు, న్యాయవ్యవస్థకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడే దళిత జాతులలో చైతన్యం తీసుకొచ్చి పేరు పక్కన కులం పేరు పెట్టుకునే ఆత్మస్థైర్యాన్ని తెచ్చిన ఘనత మంద కృష్ణ కే దక్కుతుందని, ఆయన అలుపెరగని పోరాటం శ్లాఘనీయమని, గతంలో బ్రాహ్మణులను కించపరుస్తూ సినీ నటుడు మోహన్ బాబు "దేనికైనా రెడీ" అనే సినిమా రిలీజ్ చేసి బ్రాహ్మణ సమాజాన్ని తీవ్రంగా అవమానించాడని,

ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమాలు చేసిందని, ఆ ఉద్యమాలకు మందా కృష్ణ బహిరంగబద్ధతును తన ఎమ్మార్పీఎస్ సంస్థ ద్వారా అందజేసి అనాడు బ్రాహ్మణుల పక్షాన అండగా



పోరాటంలో నిలిచాడని, దేశంలో బ్రాహ్మణ కుల వర్గం అల్ప జాతిగా వున్నారని, వీరికి అండగా ఎవరు లేరని, అంబేద్కర్ రాజ్యాంగ ప్రకారం ప్రస్తుత సమాజంలో బ్రాహ్మణులు బలహీన వర్గాలుగా ఉన్నారని వారికి బలమైన వర్గాలమైన దళిత వర్గాలు ఎల్లపుడూ అండగా ఉండాలని ఆ రోజు ఆయన పిలుపునిచ్చారని శ్రీధర్ గుర్తుచేసుకున్నారు, ఇలాంటి పోరాట స్ఫూర్తి ఉద్యమ నాయకుడు మందకృష్ణ న్యాయవ్యవస్థ ద్వారా నేడు విజయం సాధించడాన్ని బ్రాహ్మణ సమాజం మనః స్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తుందని శ్రీధర్ తెలియజేశారు.

దేశ వ్యాప్తంగా మందకృష్ణ చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి దేశంలోనే తొలిసారిగా నైతిక మద్దతు ఇచ్చి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసి వర్గీకరణ ఫలాలను నారా చంద్రబాబు నాయుడు అప్పట్లోనే అందజేశాడని,ఈ తీర్మానాన్ని అప్పట్లో కేంద్రానికి పంపిస్తే నిర్ణయం తీసుకోకుండా గతంలో కేంద్ర ప్రభుత్వాలు తాత్సారం చేశాయని, గత ఎన్నికల్లో కూడా చంద్రబాబు నాయుడు వర్గీకరణకు తమ పార్టీ అనుకూలమేనని, వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రచారంలో తెలియజేసారని, ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో కూడా వర్గీకరణకు కట్టుబడి ఉంటారని తాము ఆశిస్తున్నట్లు శ్రీధర్ తెలియజేశారు. దేశంలోనే తొలిసారిగా వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి దాన్ని ఆమోదించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుందని శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డమాను ప్రసాదు, ఎండపల్లి శబరి, వంగవీటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర గవర్నర్‌గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా న్యూఢిల్లీకి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో మర్యాదపూర్వకంగా సమావేశమై గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంధర్బంగా శుభాకాంక్షలు తెలిపిన ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి. చిత్రంలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ డా.గౌరవ్ ఉప్పల్, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ హర్షవర్ధన్ రెడ్డి కూడా ఉన్నారు.



# అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆగస్ట్ 15 నుంచి అన్నా క్యాంటీన్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సందర్శించి, అన్నా క్యాంటీన్ ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో సోదరుడు మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు 500 రోజులకు పైగా అన్నా క్యాంటీన్ నిర్వహించి పేదలకు అండగా నిలిచారు అని పేర్కొన్నారు.








ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వీట్స్ తినిపించి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు. డప్పు దరువులతో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024



# రాయలసీమను రతనాల సీమగా చేస్తా!

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం దర్శించుకున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి నంద్యాల జిల్లాలో పర్యటించిన ఆయన.. అచ్చతెలుగు పంచెకట్టులో మల్లన్న, అమ్మవార్ల సేవలో పాల్గొని తరించారు.

అంతకుముందు.. ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికి, వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ముందుగా.. రత్నగర్భ గణపతిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాదాపు రూ.12 కోట్ల ఖర్చుతో స్వామి అమ్మవార్లకు బహుకరించిన బంగారు రథాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు.

అనంతరం.. నీలం సంజీవరెడ్డి సాగర్ (శ్రీశైలం) ప్రాజెక్టు వద్దకు చేరుకుని రాయలసీమ నీటిపారుదలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల ముఖచిత్ర మ్యాప్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం డ్యాం ఎస్ఈ శ్రీరామచంద్ర మూర్తి సాగునీటి ప్రాజెక్టుల వివరాలను సీఎంకు నివేదించారు. కృష్ణా నదికి జల హారతి ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణమ్మకు చీర సారె నీటిలో వదిలి వాయనం సమర్పించారు. అనంతరం.. శ్రీశైలం కుడిగట్టు పవర్ ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం.. సున్నిపెంట నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...

## మంచి రోజులు వచ్చాయి

అందరికీ నమస్కారం.. తమ్ముళ్లూ హుషారుగా ఉన్నారా.. ఆడబిడ్డలు మీరు బాగున్నారా. మంచి రోజులు వచ్చాయి. రాబోయేరోజుల్లో అన్ని మంచి రోజులే ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఇప్పుడే భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దర్శనం చేసుకున్నాను. అక్కడి నుంచి నేరుగా మీ దర్శనం చేసుకున్నాను. అంతకుమందు శ్రీశైలంలో జలహారతి ఇచ్చాం. ఇప్పుడు మడకశిరకు వెళ్లాలి. అక్కడ పేదవాళ్ల పింఛన్ పంపిణీ కార్యక్రమాలు ఏవిధంగా జరిగాయో సమీక్ష చేయాలి.

శ్రీశైలం కృష్ణమ్మ ఏవిధంగా పరవళ్లు తొక్కుతుందో అంతకుమించిన ఉత్సాహం మీలో కనిపిస్తోంది. 20 సంవత్సరాల కంటే ముందే జూలై నెలలోనే శ్రీశైలం నిండింది. మీరు మొన్న ఆశీర్వదించారు. మల్లన్న ఆశీర్వదించాడు. కృష్ణమ్మ గలగలా పారుతోంది. ఇంక రాయలసీమలో కరువు అనేమాట లేకుండా చేయడం మనందరి సంకల్పం కావాలి. దేనికైనా ఒక దూరదృష్టి ఉండాలి. రాయలసీమలో ఉండే అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది ఎన్టీ రామారావు గారి కల. మొట్టమొదటిసారిగా కృష్ణా జలాలను మిగులు జలాలను మనం వాడుకోవచ్చని చెప్పింది, తెలుగుజాతి అవసరాలకు వాడుకోవచ్చని చెప్పిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు. ఆరోజు ఆయన ఒకటే ఆలోచించారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకి నీళ్లు ఇవ్వాలంటే పైపులు భూమిలో వేసి తీసుకు వెళ్లాలంటే నా రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే చెన్నైకి నీళ్లు వెళ్తాయని చెప్పి సాధించిన వ్యక్తి నందమూరి తారక రామారావు.

## రూ.69 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు

హంద్రీ-నీవా, ఎస్సార్‌బీసీ, నగరి-గాలేరు అన్ని కాలువలు, రిజర్వాయర్లు ప్రారంభించింది ఆయన.. అవి పూర్తి చేసింది నేను. నేను కూడా రాయలసీమలోనే పుట్టాను. కానీ మీరు ఇంకా వెనుకబడి ఉన్నారు. రాజకీయాలకు అర్హతలేని వ్యక్తికి పట్టం కట్టారంటే ఎక్కడో మనలో ఇంకా చిన్న లోపం ఉంది. నేను అడుగుతున్నా ఒక్కసారి మీరందరూ ఆలోచించండి. ఐదేళ్లలో ప్రారంభించింది మనమే, పూర్తి చేసింది మనమే. ఐదేళ్లలో మొత్తం రాష్ట్రంలో రూ.69 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు పెట్టాం.

మీరు చూస్తే.. ఈయన ఐదేళ్లు ఉన్నాడు. నేను ఆ పేరు కూడా చెప్పను, మీకు నచ్చిన పేరు పెట్టుకోవచ్చు. ఖర్చు పెట్టిన డబ్బులు చూస్తే.. రూ.19 వేల కోట్లు. రూ.69 వేల కోట్లు ఎక్కడ? రూ.19 వేల కోట్లు ఎక్కడ?. అప్పుడు బడ్జెట్ రూ.7 లక్షల కోట్లు ఐదేళ్లలో. ఇప్పుడు రూ.12 లక్షల కోట్లు. రూ.12 లక్షల కోట్లలో ఆయన పెట్టింది రూ.4,400 కోట్లు పెడితే మన హయాంలో రూ.13,600 కోట్లు సంవత్సరానికి ఖర్చు పెట్టాం. అదీ రైతాంగం మీద మన ప్రభుత్వం చిత్తశుద్ధి.

హంద్రీ-నీవా.. ఐదేళ్లలో రూ.5,520 కోట్లు మనం ఖర్చు పెడితే ముష్టి రూ.515 కోట్లు ఖర్చు పెట్టారు. గాలేరు-నగరి సుజల స్రవంతికి మనం రూ.2,056 కోట్లు పెడితే రూ.448 కోట్లు ఖర్చు పెట్టాడు. రాయలసీమలోనే మనం రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే ఇతను ఖర్చు పెట్టింది రూ.2,011 కోట్లు. మీరు ఆమోదిస్తారా?. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ వచ్చినప్పుడు రాయలసీమకు మిగులు జలాలు అవసరం లేదని ఆనాటి పాలకులు ఇస్తే దానికోసం పోరాడాం.

## సునామీలో కొట్టుకుపోయారు

మిమ్మల్ని అందరినీ ఒకటే కోరుతున్నా. ఏ వ్యక్తి వల్ల, ఏ పార్టీ వల్ల మనకు న్యాయం జరిగింది, జరుగుతుంది అనే ఆలోచన మీలో ఉండాలి. మొన్న ఈ ఆలోచన మీకు వచ్చింది, అది ఎప్పుడూ ఇలాగే ఉండాలి. మొన్నటివరకు మీ ముఖాల్లో నవ్వు కూడా లేదు. దానికి కారణం నవ్వితే కొట్టించే నాయకుడు. ఎవరైనా చనిపోతే ఏడిస్తే కొట్టే నాయకుడు. అంటే మన మనోభావాలు లెక్క లేకుండా ప్రవర్తించే నాయకుడు అవునా? కాదా?. భయంతో బ్రతికాం, స్వేచ్ఛ లేదు మనకు. అలాంటిది ఈరోజు మీరంతా ఏం చేయాలన్నా చేసే శక్తి వచ్చింది అంటే అది ప్రజాస్వామ్యం ఇచ్చింది. దాన్ని కాపాడింది తెలుగుదేశం, జనసేన, బీజేపీ. మొన్న ఎన్నికలు ఒక సునామీ. ఒక్కొక్క సీటులో 90 వేల మెజారిటీ. నేను ఆరోజే చెప్పాను. రాబోయేది సునామీ. ఈ సునామీలో చిత్తుచిత్తుగా ఊడ్చుకుపోతారు అని చెప్పాం అదే జరిగింది.

## అందరినీ గెలిపించిన ఘనత తెలుగుజాతిది

మీరందరూ ఓట్లేశారు గానీ.. మీకు ఎన్నో హామీలు ఇచ్చాను చేయాలి. కానీ ఖజానా ఖాళీగా కనబడుతోంది ఏమీ లేదక్కడ. ఈరోజు కేంద్రంలో ఉండే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకొచ్చి కలిసి పోటీ చేశాం కాబట్టి నన్ను అర్థం చేసుకున్నారు. అందుకే అందరినీ గెలిపించిన ఘనత ఈ తెలుగుజాతిది, ఈ రాష్ట్ర ప్రజానీకానిది. దానివల్ల నిలదొక్కుకునే శక్తి వచ్చింది.కానీ నేను ఒకటే ఆలోచిస్తున్నా. మీ అందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. నేను నేరుగా మల్లిఖార్జునస్వామి దర్శనం చేసుకుని నేను సంకల్పం చేసి అదేమాదిరి కృష్ణమ్మ తల్లికి జలహారతి ఇచ్చి నా బాధ్యత నేను చేశా. కానీ ఈ సంవత్సరం చూస్తుంటే శ్రీశైలం ఇప్పటికే నిండిపోయింది, ఇంకొక రెండు మూడు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతోంది, పులిచింతల నిండుతోంది. సముద్రంలోకి పోయే నీళ్లన్నీ రాయలసీమకు పంపిస్తే, అన్ని రిజర్వాయర్లు పూర్తైతే రాబోయే 5 సంవత్సరాలు కూడా కరువు అనేమాట లేకుండా ప్రణాళికలు తయారు చేసే బాధ్యత మాది అని మీ అందరికీ హామీ ఇస్తున్నా.

మనం పంటలు ప్రపంచం మొత్తం విక్రయించాలి

ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వగలిగితే మీరు పండ్ల తోటలు వేస్తే ఇండస్ట్రీస్ తీసుకొస్తే ఇప్పటికే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చూస్తున్నారు. రాయలసీమలో 4 ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. అన్ని ప్రాంతాలకు అనుసంధానంగా నేషనల్ హైవేస్ వచ్చేశాయి. కరెంట్ కూడా ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. ఒకప్పుడు హైడల్ అంటే నీటితో కరెంట్ ఉత్పత్తి చేసేది. ఇప్పుడు ఎండ, గాలితో కూడా కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఇవన్నీ మనం చేసుకోగలిగితే రాయలసీమలో పెద్దఎత్తున ఇండస్ట్రీస్ వస్తే వేరే ప్రాంతాలవాళ్లు ఈ ప్రాంతానికి వచ్చే పరిస్థితి వస్తుంది. వ్యవసాయ ఆధార పరిశ్రమలు రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్‌కి ఎక్కువ రావాలి. మనం పండించే పంటలు ప్రపంచం మొత్తం విక్రయించాలి. ఇది జరగాలంటే లాజిస్టిక్స్ పర్మిట్ చేయాలి. అలాంటివన్నీ చేయడానికి ముందుకుపోతాం. ఎందుకంటే నీళ్లున్నాయ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది, బ్రహ్మాండంగా పనిచేసే రాయలసీమ ప్రజానీకం ఉన్నారు. మిమ్మల్ని ఉపయోగించుకుంటే ఇవన్నీ సాధ్యం అని సీఎం పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదల ప్రభుత్వం...ప్రజలకు అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి..)

రూ.15 వేలు అందిస్తున్నాం. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి రూ.10 వేలు అందిస్తున్నాం.

బాధ్యత గల ప్రభుత్వం అందరినీ ఆదుకుంటోంది. గత నెల రూ.4,408 కోట్లు ఈనెల రూ.2,730 కోట్లు పింఛను రూపంలో లబ్ధిదారులకు అందించాం. యేడాదికి రూ.33,500 కోట్లు పింఛన్లకు ఖర్చు చేయబోతున్నాం. ఈ గుండుమల గ్రామంలోనే 398 మందికి రూ.16.82 లక్షలు ఇస్తున్నామంటే అదీ పేదలపై మా ప్రభుత్వానికి ఉన్న ప్రేమ. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..మీకు అండగా ఉంటుంది." అని అన్నారు.

## గత పాలకులు విలాసాలకు అలవాటు పడ్డారు

"చరిత్రలో ఎప్పుడూ లేనంతటి విజయాన్ని అందించిన ఘనత మీకే దక్కుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14కు 14 ఎమ్మెల్యే సీట్లు, 2 ఎంపీ సీట్లు గెలిపించారు. కూటమికి 164 సీట్లు ఇచ్చి వైసీపీకి 11 మాత్రమే ఇచ్చారు. ఆ 11లో 7 సీట్లు కూడా సీమ నుండే వారికి వచ్చాయి. రాయలసీమకు



ద్రోహం చేసిన వ్యక్తికి 7 సీట్లు ఇచ్చారు. పాలన ఎలా ఉండకూడదో గత ఐదు సంవత్సరాలు మీరు చూశారు. పాలన ఎలా ఉండాలో కూటమి ప్రభుత్వం చూపిస్తుంది. గడిచిన ఐదేళ్లలో చరిత్రలో చూడని నష్టాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి.

అవినీతి, విధ్వంసం, అసమర్థ పాలనతో బంగారం లాంటి రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారు. ఐదేళ్లలో విధ్వంసం పరాకాష్టకు చేరింది. ఎక్కడబట్టినా దోపిడీ చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన వ్యక్తులు దోచుకుని ఇబ్బంది పెట్టారు. ప్రభుత్వంలో ఉండే వ్యక్తులు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలి... సంపద సృష్టించి మళ్లీ పేదలకు ఇవ్వాలి. కానీ గత ప్రభుత్వంలో ఆదాయం నిల్...అప్పులు మాత్రం ఫుల్ గా ఉన్నాయి.

విలాసవంతమైన జీవితానికి గత పాలకులు అలవాటు పడ్డారు. పేదలు ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వలేదు కానీ రూ.500 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ కట్టుకన్నారు. మనం ఏమన్నా రాజులమా, నియంతలమా.? నా పర్యటనలో హంగామాలు ఉన్నాయా.? పరదాలు కట్టామా..చెట్లు నరికేశామా.? ఎవర్నైనా అరెస్టు చేశామా.? అందుకే చెప్తున్నా మేము పాలకులం కాదు..సేవకులం. నియంతలు కూడా చేయనన్ని దుర్మార్గ పనులు గత పాలకులు చేశారు. దొరికింది దోచుకున్నారు. ఇప్పటికే ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసి గత ప్రభుత్వ అక్రమాలు, తప్పిదాలు మీ కళ్ల ముందు పెట్టాను." అని వివరించారు.

## రతనాల సీమ చేసే బాధ్యత మాది

"ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లా కరవు జిల్లా. నీళ్లు లేక కరవుతో అల్లాడుతుంటే పశువుల కోసం ప్రత్యేకంగా క్యాంప్ లు ఏర్పాటు చేశాం. నీళ్లిస్తే బంగారం పండించే రైతాంగం ఉమ్మడి అనంత జిల్లాలో ఉంది. నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమ చేశారు.. ఆ రాళ్ల సీమను మళ్లీ రతనాల సీమ చేసే బాధ్యత మాది.

భగవంతుడు ఇక్కడ మంచి వాతావరణం ఇచ్చారు. పట్టు పరిశ్రమ బాగా ఉంది. నలుగురికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. మనం మంచి పని చేస్తున్నాం కాబట్టి వరుణ దేవుడు కూడా కరుణిస్తున్నారు. మేము చెప్పేవి విన్నాక మీ ఇంట్లో చర్చించండి...వాటిని అనుసరిస్తే మీ జీవితాలు మారడానికి అవకాశం ఉంటుంది." అని సీఎం పేర్కొన్నారు.

## అబద్ధాలతో బతికిపోవాలనుకుంటున్నారు

"కొంతమందికి అబద్ధాలు చెప్పడం పుట్టుకతో వచ్చిన విద్య. వాటితోనే బతికిపోవాలనుకుంటున్నారు. వారి మాటలు నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లే ఉంటుంది. గత ఐదేళ్లలో మీ మొహంలో నవ్వుందా.? పర్యటనకు వస్తే స్కూళ్లన్నీ మూయించారు...ఇప్పుడు మేం మూయించామా.? బలవంతంగా జనాన్ని తరలించారు...ఇప్పుడు మేము తరలించామా.? పింఛన్ల కార్యక్రమాల కోసం వేల మందిని మీటింగులకు బలవంతంగా తీసుకొచ్చారు..కానీ నేను మీ దగ్గరకే వస్తా...నా దగ్గరకు రావాల్సిన అవసరం లేదు." అని సీఎం స్పష్టం చేశారు.

## సీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

"2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులపై రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. కానీ గత ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది.? మడకశిరకు హంద్రీనీవా కాలువ నేనే తీసుకొచ్చి నీళ్లు ఇచ్చాను. రైతులకు గిట్టుబాటు లేకపోతుండటంతో ఇన్‌పుట్ సబ్సీడీ విధానాన్ని నేనే ప్రారంభించా. ఇతర జిల్లాల్లో పింఛను తీసుకునే వారికి కనీస భూమి ఐదు ఎకరాల లోపు ఉండాలి...కానీ ఈ జిల్లాలో పింఛన్ తీసుకునేవారికి 10 ఎకరాలు ఉండొచ్చనే నిబంధనను తీసుకొచ్చాం. నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాం.

జిల్లాలో 47 లక్షల ఎకరాల భూమి ఉంటే సాగు అవుతున్నది కేవలం 11 లక్షల ఎకరాలు మాత్రమే. నేరుగా సాగునీరు అందుతున్నది కూడా కేవలం 2 లక్షల ఎకరాలకు మాత్రమే. టీడీపీ హయాంలో సీమలో రూ.12,500 కోట్లు సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేశాం. జీడిపల్లి, బైరివానితిప్ప, పేరూరు, గొల్లపల్ల రిజర్వాయర్, మారాల, చెర్లోపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంభించాం. గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి కియా పరిశ్రమను కూడా తీసుకొచ్చాం. ఎడారిగా మారుతుందనుకున్న జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తెచ్చాం.

ఈ జిల్లాకు నీరిస్తే అన్ని ప్రాంతాలకంటే అగ్రస్థానంలో ఉంటుంది. ఉదయమే శ్రీశైలం వెళ్లి మల్లన్ను దర్శించుకుని కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. మనమంతా ప్రకృతిని ఆరాదించాలి. నదుల్ని ప్రేమించాలి. నదులకు హారతి ఇవ్వడం ఆనవాయితీగా రావాలి. గోదావరి, కృష్ణా పుష్కరాల సమయంలో ఆ నదులకు హారతి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం. పుష్కరాలు జరిగిన చోటుకు దేవతలు వస్తారని మన పెద్దలు చెప్పారు.

20 ఏళ్లలో ఎప్పుడూ జూలైలో శ్రీశైలం నిండలేదు...కానీ ఈ యేడాది నిండింది. రెండేళ్లుగా సరైన వర్షాలు లేవు...ప్రాజెక్టుల నిర్మాణం పట్టించుకోలేదు. అనంత జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. పండ్లు, మల్బరీ, వక్క తోటలను ప్రోత్సహిస్తాం. గిట్టుబాటు ధర అందిస్తాం. మళ్లీ బిందు సేద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి, నందుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరవు రాదు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. హంద్రీనీవా పూర్తి చేసి రైతులకు నీళు అందిస్తాం." అని హామీ ఇచ్చారు.

## సంపద సృష్టించి పేదలకే పంచుతాం

"మన భవిష్యత్ మార్చుకోవడం మనం చేతుల్లోనే ఉంది. నీరు సంపద సృష్టిస్తుంది...ఆ సందప ఆదాయాన్ని పెంచుతుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తే పేదలకు పింఛన్లు, పిల్లలను బాగా చదివించవచ్చు. అప్పులు తెస్తే అప్పుల్లోనే కూరుకుపోతాం. దుర్మార్గుల వల్ల జీవితాలు నష్టపోతాయి. పేదరిక నిర్మూలన జరగాలి. ఈ గ్రామంలో పేదరికం లేని కుటుంబం రావాలి. పేదలందరికీ పింఛన్లు, సంక్షేమాలు అందిస్తేనో సమస్య పరిష్కారం కాదు...శాశ్వతంగా పేదరికం పోతే న్యాయం జరుగుతుంది." అని అన్నారు.

## రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్ల నిర్మాణం

"హంద్రీనీవాలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్లు నిర్మిస్తాం. ఈ రెండు రిజర్వాయర్లు నిర్మిస్తే ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు సమస్య పరిష్కారం అవుతుంది. ఆర్.అనంతపురం వద్ద 1600 ఎకరాల భూమి ఉంది...అందులో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. ఇక్కడి వాళ్లు ఉపాధి కోసం బెంగళూరు వెళ్తున్నారు...కానీ ఇక్కడి వారికి ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. త్వరలోనే నైపుణ్య గణన ప్రారంభిస్తాం... యువతలో నైపుణ్యం పెంచి పని చేసే విధానానికి శ్రీకారం చుడతాం.

పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. వక్క రైతుల కోసం వక్క మార్కెట్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తాం. మడకశిర పట్టణానికి రింగు రోడ్డును రూ.60 కోట్లతో నిర్మిస్తాం. అన్ని గ్రామాలకు కుళాయి ద్వారా నీళ్లిస్తాం. అగలి మండలంలో గాయత్రి కాలనీలో ప్రభుత్వ భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. సప్తదేవత ఆలయాన్ని అభివృద్ధి



చేస్తాం. మడకశిరను రెవెన్యూ డివిజన్ చేసే అంశంపై నిర్ణయం తీసుకుంటాం. పుట్టపర్తి నుండి వచ్చే జాతీయ రహదారి 7ను 44వ జాతీయ రహదారికి అనుసంధానం చేసి పెనుకొండ, గుడిబండ, మడకశిర, అమరావపురంను హైవేతో అనుసంధాన చేస్తాం. హిరియోరికి జాతీయ రహదారిని అనుసంధానం చేస్తాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పేదలందరికీ ఇళ్లు కట్టించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంద. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం ఇస్తాం. కొత్తగా కట్టే ఇళ్లకు రూ.4 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అందిస్తాం." అని స్పష్టం చేశారు.

## అన్ని కులాలకు న్యాయం జరగాలి

"ఈ రోజే సుప్రీం కోర్టు వర్గీకరణపై తీర్పు ఇచ్చింది. 1996లోనే నేను సామాజిక న్యాయం కోసం ఏబీసీడీ వర్గీకరణ విధానం తీసుకొచ్చా. నాడు తీసుకున్న నిర్ణయం సబబేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. మేము సామాజిక న్యాయం కోసం ముందుకు వెళ్లాం. అన్ని కులాలు, అన్ని మతాలకు న్యాయం జరగాలి. ప్రధాని మోదీ కూడా ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపారు..ఇది శుభపరిణామం.

ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరిగేలా ఏబీసీడీ వర్గీకరణతో సామాజిక న్యాయం చేస్తాం. ఎంత చేసినా మీ రుణం తీర్చుకోలేను. పేదరికం లేని సమాజం నిర్మిస్తాం. నేను ఏ పని చేసినా మీ కోసమే ఆలోచిస్తా. పేదవాడికోసమే ఆలోచిస్తా. నేను ఏ ఒక్కరి వాడిని కాదు...మీ అందరి వాడిని. మీరు బాగుంటే చూసి ఆనందించాలనే ఆలోచనలో నాలో ఉంది. సంపద సృష్టించి ప్రపంచంలో అగ్రభాగాన ఉంచుతాం. రైతులను ఆదుకుంటాం. సోలార్ ప్రాజెక్టుకు కూడా ముందుకు వస్తే ఏర్పాటు చేస్తాం. మన ఊరిలోనే కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. మీ ఇల్లు, పొలాలకు ఇక్కడి నుండే విద్యుత్తు ఇవ్వొచ్చు. దొంగలను నమ్మి మోసపోవద్దు. మోసపోతే మళ్లీ నష్టపోతాం. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తాం. పేదవాడికి రూ.5లకే అన్నం పెడతాం. కష్టపడతాం... సంపాదిస్తాం...ఆదాయం పెంచుతాం...పేదలకు ఆదాయాన్ని పంచడం నిరంతరం కొనసాగుతుంది.

నా సంకల్పం...పేదరికం లేని దేశం..పేదరికం లేని రాష్ట్రం...పేదరికం లేని గ్రామం. నా సంకల్పానికి మీరంతా అండగా ఉండాలి. ఈ గ్రామంలో ఎన్నికల్లో టీడీపీకి మెజారిటీ వచ్చింది. ఎంఎస్ రాజు పోరాట యోధుడు...ఇప్పుడు అభివృద్ధి కోసం పోరాడతారు. మడకశిరకు ఏం కావాలో అది చేస్తాం. అనంతపురం జిల్లాను అగ్రభాగాన పెట్టే బాధ్యత మేము తీసుకుంటాం." అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 02, ఆగస్టు 2024

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ లెక్కల మాస్టారు ఎమ్. చాణక్య వర్మ గా యాక్టర్ ప్రియదర్శిని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్ ని రిలీజ్ చేశారు. లెక్కలు మాస్టారు గా ప్రియదర్శి క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగా వుంది. లుక్, పెర్ఫార్మన్స్ చాలా నేచురల్‌గా వున్నాయి. ఈ గ్లింప్స్ ప్రియదర్శి క్యారెక్టర్, సినిమా క్యూరియాసిటీని పెంచింది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్ టైన్ మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్ష కులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. పెళ్లి చూపులు, సమ్మోహనం, అంటే సుందరానికి తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం నీ హద్దు రా, అంటే సుందరానికి, సర్ఫిరా, కుబేర తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. విజువల్ అప్పీల్ ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టి సి ప్రసన్న ఎడిటర్. "35-చిన్న కథ కాదు" ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.








## కేరళ కొండచరియల సహాయ కార్యక్రమాలకు ఫండ్స్ డొనేట్

కేరళలోని వాయనాడ్ జిల్లా భారీ వర్షాలతో తీవ్రంగా దెబ్బతింది. ఆ ప్రాంతంలోని అనేక గ్రామాలలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటి వరకు దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి విలయం యావత్ దేశాన్ని కలిచి వేసింది. ప్రస్తుతం ఎన్‌డిఆర్‌ఎఫ్, ఆర్మీ, స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేరళ సహాయ కార్యక్రమాల్లో సహాయం చేయడానికి, యాక్టర్స్ సూర్య, జ్యోతిక & కార్తీ రూ. 50 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. కేరళల ప్రజలకు తమ సానుభూతిని తెలియజేశారు.

## "బడ్డీ" క్లాస్, మాస్ అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది - అల్లు శిరీష్

అల్లు శిరీష్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మించారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో చిత్ర విశేషాలను తెలిపారు హీరో అల్లు శిరీష్. "బడ్డీ" మూవీని లాస్ట్ ఇయర్ మార్చి లో మొదలుపెట్టి జూలైలో సినిమా కంప్లీట్ చేశాం. డిసెంబర్ లోనే రిలీజ్ కు తీసుకురావాలని అనుకున్నాం. నా మూవీస్‌కు గ్యాప్ వస్తోంది. ఫాస్ట్‌గా చేసి డిసెంబర్ 31 సక్సెస్ పార్టీ చేసుకోవాలని నేనూ నిర్మాత జ్ఞానవేల్ గారూ అనుకున్నాం. అయితే ఈ సినిమాలో 3 వేలకు పైగా సీజీ షాట్స్ ఉన్నాయి. బడ్డీ ఫేస్‌ను యానిమేట్ చేయాలి. వాటిని పర్ఫెక్ట్‌గా చేయాలంటే డబ్బుతో పాటు ఆర్టిస్టులకు టైమ్ ఇవ్వాలి. దాంతో లేట్ అయ్యింది. సమ్మర్ అనుకున్నది ఆగస్టుకు పోస్ట్ పోన్ అయ్యింది. బొమ్మకు ప్రాణం వస్తే ఎలా ఉంటుందనే కీ పాయింట్ మీదే సినిమా ఉంటుంది కాబట్టి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ కు తగ్గకుండా సీజీ వచ్చింది. డైరెక్టర్ శామ్ ఆంటోనీ ఈ కథతో నా దగ్గరకు వచ్చి టెడ్డీ బేర్ పాయింట్‌తో ఉంటుందని చెప్పారు. టెడ్డీ మూవీ తమిళంలో



వచ్చింది, అలాగే ఇంగ్లీష్ లోనూ ఇలాంటి సినిమా ఉందని చెప్పాను. మీరు కథ వినండి మీకు కొత్తగా అనిపిస్తుంది, స్టోరీ విన్నాక మళ్లీ ఓటీటీలో టెడ్డీ మూవీ చూడండి అన్నారు శామ్ ఆంటోనీ. అలా కథ విన్నాను. టెడ్డీ బేర్ కు ప్రాణం రావడం అనే ఒక్క పాయింట్ ను మాత్రమే దర్శకుడు టెడ్డీ సినిమా నుంచి తీసుకున్నాడు. మిగతాదంతా కొత్త కథ. హీరోయిన్ కు విలన్‌కు ఉండే కాన్ ఫ్లిక్ట్, హీరో క్యారెక్టరైజేషన్, కథకు ఇచ్చిన జస్టిఫికేషన్స్ అన్నీ బాగా స్క్రిప్టింగ్ చేశాడు. "బడ్డీ" కథ వింటునప్పుడు కొత్తగా అనిపించింది.

## పొట్టేల్ నుంచి అనన్య నాగళ్ల బర్త్ డే పోస్టర్



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోతూ?రి డైరెక్ట్ చేస్తున్న'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ సినిమాలోని ఇప్పటిదాకా విడుదలైన 4 పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి.

అనన్య నాగళ్ల బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో అనన్య రూరల్ ట్రెడిషనల్ లుక్ లో చాలా నేచురల్‌గా కనిపించారు. ఇందులో పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వున్న క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. బుజ్జమ్మగా అనన్య క్యారెక్టర్ ఎక్స్ ట్రార్డినరీగా వుండబోతోంది. ఈ మూవీలో అజయ్ ఒక పవర్ ఫుల్ రోల్ లో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్ టెర్రిఫిక్ గా ఉండబోతోంది. ఈ చిత్రాన్ని నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్నారు. శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ మోనిష్ భూపతి రాజు, ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్షన్ నార్ని శ్రీనివాస్.

## ఆండీ క్యారెక్టర్ మనమంతా గర్వపడేలా ఉంటుంది - వరుణ్ సందేశ్

మహా మూవీస్ మరియు ఎమ్ 3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం "విరాజి". ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు హీరో వరుణ్ సందేశ్. "విరాజి" మూవీలో నా లుక్ కొత్తగా ఉండేలా మా డైరెక్టర్ ఆద్యంత్ హర్ష డిజైన్ చేశారు. రెండు డిఫరెంట్ కలర్స్ లో వెరైటీగా హెయిర్ స్టైల్, ముక్కు పుడక, టాటూస్ తో ఒక కొత్త మేకోవర్ చేయించారు. నాకు కథ కంటే ముందు నేను ఈ సినిమాలో చేసిన ఆండీ క్యారెక్టర్ లుక్ ఎలా ఉంటుందో డైరెక్టర్ వివరించారు. సినిమా కంప్లీట్ అయ్యాక ఇప్పుడు ప్రమోషన్ కోసం మళ్లీ ఆ లుక్ లోనే కనిపిస్తున్నా. మీకు త్వరగా రిజిస్టర్ అయ్యి రీచ్ అవ్వాలంటే కొత్తగా కనిపించాలి. "విరాజి" ఒక మంచి సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ. మెంటల్ ఆస్పత్రి దగ్గర కొద్దిమంది ఉంటారు. వారి దగ్గరకు ఆండీ వస్తాడు. అతను వచ్చాక గందరగోళం మొదలవుతుంది. అదేంటి అనేది తెరపై చూడాలి. ఈ కథలో అంతర్లీనంగా సోషల్ మెసేజ్ ఉంటుంది. ఈ సినిమాలో నా లుక్ చూసి రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా వస్తున్నాయి. కానీ వాటికి ఈ సినిమానే సమాధానం చెబుతుంది. "విరాజి" సినిమా చూశాక నేను ఎందుకు ఈ మేకోవర్ లో ఉన్నాను అని తెలుసుకుంటారు. ఈ సినిమా చూశాక ఆండీ క్యారెక్టర్ పట్ల గర్వపడతారు. "విరాజి" కథలో చాలా టిస్టులు టర్న్లు ఉంటాయి. ఒక మంచి మూవీ చేశామని మేమంతా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఈ సినిమాలో వర్క్ చేస్తున్నప్పుడు మేకోవర్ కోసమే ఎక్కువ కష్టపడ్డాను. హెయిర్ కలరింగ్ కోసం 7 అవర్స్, అలాగే టాటూస్ కోసం దాదాపు గంట సమయం పట్టేది. ప్రతి రోజూ ఒక స్నేక్ టాటూ వేసేవాళ్లం. "విరాజి" సినిమా చూశాక ఎమోషనల్ అయ్యాను. చివరలో హార్ట్ టచింగ్ గా అనిపించింది. నా వైఫ్ వితిక కూడా సినిమా చూసి అలాగే ఫీలయ్యింది. ఈ సినిమాలో



సగం తెలుగు సగం ఇంగ్లీష్ మాట్లాడుతుంటా. ఇది నా బాడీ లాంగ్వేజ్‌కు కంఫర్ట్‌గా అనిపించింది. ప్రతి సినిమాకు, క్యారెక్టర్‌కు నేనెంతవరకు అడాప్ట్ అవగలనో అంతవరకు ప్రయత్నిస్తుంటాను.

నా గురించి, నా సినిమాల గురించి, నా కెరీర్ గురించి ఎవరైనా ఏదైనా అంటే నేను భరిస్తాను. నటుడిగా నా కెరీర్ లో విమర్శలు కూడా ఒక భాగం. కానీ నా వైఫ్ వితిక ఫైర్ బ్రాండ్. అందుకే తను నా కెరీర్ గురించి స్పందిస్తూ మాట్లాడింది. వితిక లాంటి భార్య ఉండటం నా అదృష్టం.

## "గద్దర్ అవార్డ్స్"కు 'తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్' తరుపున పూర్తి సహకారాన్ని అందిస్తాం...

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తలపెట్టిన గద్దర్ అవార్డ్స్ చేయాలని సినీ ప్రముఖులు అందరితో కలిసి గద్దర్ అవార్డ్సని చేయడానికి తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాను. చాలా రోజుల తర్వాత చాలా రోజుల నుండి ప్రభుత్వం అవార్డ్స్ చేయలేదు కాబట్టి దీన్ని గమనించి సినీ పరిశ్రమలో ఉన్న ప్రొడ్యూసర్స్‌కి క్యారెక్టర్స్‌కి అలాగే 24 గ్రాఫ్స్‌లో ఉన్న నిపుణులైన టెక్నీషియన్స్ అందరికీ ఈ గద్దర్ అవార్డు ఇయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం చాలా గొప్ప విషయం గద్దర్ లాంటి ఒక ప్రజానాయకుడు, ప్రజా గాయకుడు వారి పేరు పైన అవార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం దీన్ని తప్పకుండా మా తెలంగాణ ఫిలిం ఛాంబర్ తరఫున కూడా మేము సపోర్ట్ చేస్తూ అందర్నీ కలుపుకొని ఈ అవార్డు ఫంక్షన్ చేయడానికి మేము ముందుంటాం.. దీనికి శ్రీపద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి,తమ్మారెడ్డి భరద్వాజ కూడా సంతోషాన్ని వ్యక్తపరిచారు ఇంత మంచి కార్యక్రమాన్ని రూపొందించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా ధన్యవాదాలు చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్,వైస్ చైర్మన్స్ జేవియర్, గురురాజ్,సెక్రటరీ సాగర్ అడ్వైజర్ ఏ ఎం రత్నం.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144